
ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 21.09.2025 | సంపుటి : 12 సంచిక : 63 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్




## భారతీయులే లక్ష్యంగా ఆటంబాంబు పేల్చిన ట్రంప్

# హెచ్-1బీ వీసాల రుసుం రూ.లక్ష పెంచుతూ నిర్ణయం



- అమెరికా అధ్యక్షుడి మరో సంచలన నిర్ణయం
- వీసా కావాలన్నా..రెన్యువల్ చేసుకోవాలన్నా చెల్లించాల్సిందే
- నేటినుంచే వీసా పెంపు నిబంధనలు అమల్లోకి..

వాషింగ్టన్(జనంసాక్షి):అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సిఉంటుంది. అమెరికాలో హెచ్1బీ వీసాపై పని చేస్తున్న విదేశీ ఉద్యోగుల్లో దాదాపు 71 శాతం మంది భా౦తీయులే ఉంటారు. చైనీయులు 11.7 శాతం మంది ఉంటారు.

మిగతా 9లో..

### మాకు కావలసింది నిపుణులైన ఉద్యోగులే..

అందుకే ఈ నిర్ణయం తీసుకున్నా..

హెచ్-1బీ వీసా చార్జీల పెంపును సమర్థించుకున్న ట్రంప్

2లో..

*హెచ్-1బీ వీసా వ్యవస్థ అత్యధికంగా దుర్వినియోగం అవుతున్న వలస విధానాల్లో ఒకటి. ఈ ప్రోగ్రామ్ అసలు ఉద్దేశం అమెరికన్లు పని చేయలేని రంగాల్లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే తీసుకురావడం. ఇప్పుడు కంపెనీలు ఒకరిని స్పాన్సర్ చేయాలంటే 100,000 డాలర్లు చెల్లించాలి. దీంతో వారు తీసుకురాబోయే వ్యక్తులు నిజంగానే అత్యున్నత ప్రతిభావంతులు అయి ఉండాలి. వారిని అమెరికన్ ఉద్యోగులతో భర్తీ చేయలేనివారిగా నిరూపించాలి.*

*- వైట్ హౌస్ స్టాఫ్ సెక్రటరీ విల్ షార్ఫ్*

## విదేశాలపై ఆధారపడొద్దు

మనకు అతిపెద్ద శత్రువు అదే.. • ట్రంప్ వీసా ఛార్జీలపై పెదవి విరిచిన మోదీ

విదేశాలపై ఎంతగా ఆధారపడితే అంతగా విఫలం అవుతామని వెల్లడి



గాంధీనగర్(జనంసాక్షి):హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు.

మిగతా 9లో..

### వీసా ధరల పెంపు పాపం మోడీదే

మండిపడ్డ రాహుల్ గాంధీ

మోడీకి ట్రంప్ రిటర్న్ గిఫ్ట్: ఖర్గే ఎద్దేవా

9లో..

### ఎక్కడున్నా 24 గంటల్లో అమెరికా వచ్చేయండి

విదేశాల్లో ఉంటున్న హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులకు టెక్ కంపెనీల ఆదేశం

## అమెరికా దౌత్యచర్చల్లో కేంద్రం విఫలం

**హెచ్1బి వీసా రుసుం పెంపుతో తీవ్ర నష్టం**

- అనేక టెక్ కంపెనీలు మూతపడే ప్రమాదం
- సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై తీవ్ర ప్రభావం
- ఇప్పటికే 50% టారిఫ్‌లతో తీవ్ర నష్టం
- వాణిజ్య చర్చల్లోనూ కేంద్రం విఫలం
- ఈ విషయంలో మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు? : మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్(జనంసాక్షి):హెచ్-1బీ వీసా రుసుం పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల వల్ల భారతీయ టెక్ కంపెనీలకు తీవ్రనష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలంగాణ ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ముఖ్యంగా భారతీయ నిపుణలకు ఇదో ప్రమాదకరంగా పరిణమించనుందన్నారు. సచివాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఏపీలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై పెద్దఎత్తున ప్రభావం ఉంటుందని అన్నారు.

మిగతా 9లో..



## స్థానికంకు సై..

- స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయం
- ప్రభుత్వ పరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు
- మంత్రులతో సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం

హైదరాబాద్(జనంసాక్షి):స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఇవాళ అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. దాదాపు గంటపాటు కొనసాగిన సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు సమాచారం. ప్రభుత్వ పరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. సెప్టెంబరు నెలాఖరులోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. సీఎంతో జరిగిన సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

### నూతన కోర్టు భవనాలు నిర్మించండి


- మౌలిక వసతులు కల్పించండి
- అవసరమైన చోట సిబ్బంది నియామకం చేపట్టండి
- సీఎంతో చీఫ్ జస్టిస్ భేటీ

వార్త 2 లో

### నేటినుంచి బతుకమ్మ సంబరాలు

శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

## మహిళా 'శక్తి' కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తాం




- మహిళలు వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళ్లాల్సిన అవసరం లేదు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- గత పది సంవత్సరాలు మహిళా సంఘాలను పట్టించుకున్న నాథుడే లేడు
- స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ

హైదరాబాద్(జనంసాక్షి):మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని అత్యంత శక్తివంతులుగా ఇదిగేందుకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. హైదరాబాదు నగరానికి సంబంధించి 63 లక్షల మంది సభ్యులు ఉంటే జిహెచ్‌ఎంసి పరిధిలో 30 సర్కిల్లో 50,764 సంఘాల్లో 5,09,957 మంది సభ్యులు ఉన్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సంఖ్యను రాబోయే రోజుల్లో గణనీయంగా పెంచుతాం అన్నారు. మెప్మా ద్వారా ఈరోజు 41.51 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు మొత్తం చెక్కు రూపంలో అందజేస్తున్నాం, జూబ్లీహిల్స్

మిగతా 2లో..

## మోహన్‌లాల్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

- ప్రకటించిన కేంద్ర సమాచార శాఖ
- బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రశంసలు
- 23నజరిగే కార్యక్రమంలో అందజేత
- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ(జనంసాక్షి): మలయాళ అగ్ర కథానాయ కుడు మోహన్‌లాల్‌ను అత్యంత ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. శనివారం కేంద్ర సమాచార, ప్రసార శాఖ ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. 2023 సంవత్సరానికి గానూ మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోనున్నారు. నటుడు, దర్శకుడు, నిర్మాతగా భారతీయ చలన చిత్రరంగానికి ఆదర్శవంతమైన సేవలను అందించారని పేర్కొంది. మోహన్‌లాల్ అద్భుత ప్రతిభ, వైవిధ్యం, కృషి, పట్టుదల భారతీయ సినీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని కొనిడియాడింది. ఈనెల 23న జరిగే 71వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో మోహన్‌లాల్ ఈ అవార్డును అందుకోనున్నారు. సినిమా నరంగంలో దాదాసాహెబ్ అవార్డు అత్యుత్తమైనదిగా గుర్తిస్తారు. మోహన్ లాల్ ఇప్పటివరకూ మొత్తం 6 జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. ఉత్తమ నటు-డిగా రెండు,

మిగతా 2లో..

## భారత్‌తో ఉద్రిక్తతల సమయంలో సౌదీ అండగా ఉంటుంది

పాక్ రక్షణ మంత్రి ఖవాజ్ ఆసిఫ్ వివాదాస్పద వ్యాఖ్యలు

ఇస్లామాబాద్(జనంసాక్షి): పాకిస్థాన్- సౌదీ అరేబియాల మధ్య ఇటీవలే ఓ రక్షణ ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంపై పాక్ రక్షణ మంత్రి ఖవాజ్ ఆసిఫ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో ఉద్రిక్తతల సమయంలో సౌదీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసిఫ్ మాట్లాడారు. పాక్- భారత్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు సౌదీ దళాలు మీకు తోడుగా నిలబడతాయా అన్న ప్రశ్నకు 'కచ్చితంగా.. అందులో ఎలాంటి సందేహం లేదు' అని ఆయన బదులిచ్చారు. 'పాక్, సౌదీ ఏ దేశాన్ని దురాక్రమణదారుగా పేర్కొనలేదు. ఈ ఒప్పందం కేవలం ఇరువైపుల ఒక రక్షణగోడ లాంటిది. ఇరుదేశాల్లో దేని మీదైనా.. మరో దేశం

మిగతా 2లో..

## యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలం

- యువత ఆకాంక్షలను పట్టించుకోవాలి
- పాక్‌తో కాదు.. పశ్చిమ దేశాలతో పోటీపడాలి
- చైనా, జపాన్‌లను చూసి నేర్చుకోవాలి
- మోదీది పర్సెప్షన్, మీడియా మేనేజ్‌మెంటే...
- మందిర్ మస్జిద్ కాదు.. మౌలిక వసతులే ముఖ్యం
- తెలంగాణలో రీకాల్, రీగ్రెట్, రివోల్ట్ నడుస్తోంది
- ఎన్డీటీవీ యువ సదస్సులో కేటీఆర్




హైదరాబాద్(జనంసాక్షి):యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె. తారక రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్-మస్జిద్, ఎవరు ఏం తింటున్నారు? ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయం సాధించారని ఆరోపించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోడీ గాలికొదిలేశారన్నారు. చైనా, జపాన్, అమెరికా వంటి పశ్చిమ దేశాలతో పోటీపడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదన్నారు. శనివారం ముంబైలో జరిగిన సదస్సులో కేటీఆర్

మిగతా 2లో..

## కాంగ్రెస్‌లోకి వెళ్లను

- కొత్త పార్టీపైనా ఇప్పుడే నిర్ణయం తీసుకోలేదు
- రాజకీయాల్లో తొక్కుకుంటూ ముందుకు పోవాల్సిందే..
- ఆల్మట్టిపై సీఎం రేవంత్ స్పందించాలి:జాగృతి అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్(జనంసాక్షి):సుప్రీం కోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ. .ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరపున సుప్రీం కోర్టును ఆశ్రయిస్తానని, మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిందని

మిగతా 2లో..

### పైకి హెూటల్..లోపల బాంబుల తయారీ



రాంచీ(జనంసాక్షి):హెూటల్ పేరుతో ఐసిస్ ఉగ్రవాదుల కోసం బాంబులు ఇతర పేలుడు పదార్థాలు తయారు చేస్తున్న విద్యార్థిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రాంచీ లోని ఓ

మిగతా 2లో..

## ఓటు చోరీ కాదు.. బోగస్ ఓట్ల ఏరివేత

- శ్యామ్ పిట్రోడా డైరెక్షన్ వల్లే ఈ సమస్య
- సీఎంకు కిషన్‌రెడ్డి రెడ్డి ఫోబియా పట్టుకుంది
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు

హైదరాబాద్(జనంసాక్షి):రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా ప్రతి విషయంలో కేంద్రపై నెపం వేస్తోందన్నారు. అధికారుల కొరతతో పాలనలో శూన్యత నెలకొంది. గ్రూప్ వన్ సమస్యతో సెలెక్ట్ అయినవారూ, కాలేని వారూ బాధపడుతున్నారని అన్నారు.

మిగతా 2లో..



## ఒక్కసారిగా యూఎస్‌కు విమాన ఛార్జీలు పెంపు

**న్యూఢిల్లీ:**భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా యూఎస్‌కు రాకపోకలు సాగించే విమాన సర్వీసుల టికెట్ ధరలను ఆయా విమానయాన కంపెనీలు ఉన్నట్టుండి పెంచినట్లు తెలుస్తుంది.ప్రపంచ ప్రఖ్యాత ఐటీ సర్వీసులు అందిస్తున్న మైక్రోసాఫ్ట్, మెటా, అమెజాన్.. వంటి కంపెనీలు యూఎస్ నుంచి హెచ్‌-1బీ, హెచ్‌-4 వీసాలు కలిగి విదేశాల్లో సర్వీసులు అందిస్తున్న తమ ఉద్యోగులను వెంటనే అమెరికా రావాలని అడ్వైజరీలు జారీ చేశాయి. ఈ నేపథ్యంలో విదేశాల నుంచి యూఎస్‌కు సర్వీసులు నడుపుతున్న విమానయాన కంపెనీలు టికెట? ధరలను పెంచినట్లు కొన్ని సంస్థలు తెలిపాయి.యూఎస్ వెలుపల ఉ?న్న హెచ్‌-1బీ, హెచ్‌-4 వీసాలు కలిగిన కంపెనీ ఉద్యోగులను ఆయా సంస్థలు సెప్టెంబర్ 21, 2025లోపు అమెరికాకు తిరిగి రావాలని కోరాయి. దాంతో భారత్ వంటి దేశాల్లో అమెరికా వెళ్లేవారి సంఖ్య పెరుగుతోంది. రేపటిలోపు ట్రంప్ విధించిన గడువు ముగుస్తుండడంతో ఉద్యోగులు అత్యవసరంగా యూఎస్‌కు పయణమవుతున్నారు. ఇదే అదనుగా విమానయాన కంపెనీలు టికెట్ ఫేర్‌ను పెంచుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం హెచ్‌-1బీ వీసాలపై 1,00,000 అమెరికా డాలర్ల రుసుము విధిస్తూ ఇటీవల కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో అమెరికాలోనే ఉద్యోగులు తమ పనిని కొనసాగించాలని కోరుతూ, వెంటనే యూఎస్‌కు రావాలని మైక్రోసాఫ్ట్‌తోపాటు ఇతర టెక్ కంపెనీలు తమ సూచిస్తున్నాయి. ఈమేరకు ఉద్యోగులకు అంతర్గత ఈమెయిళ్లు పంపిస్తున్నాయి. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం ఐటీ కంపెనీలపై తీవ్ర ప్రభావం చూపుతుందని కొందరు చెబుతున్నారు. సాధారణంగా హెచ్1-బీ వీసాలు లాటరీపై ఆధారపడతుంది. అందుకు నామినల్ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ వీసా జారీ అయితే మాత్రం వార్షిక రుసుము పే చేయాలి. ఈ ఫీజునే ట్రంప్ ప్రభుత్వం 1 లక్ష డాలర్లకు పెంచింది. ఇప్పటివరకు ఇది 4,000 డాలర్ల వరకు ఉండేది. ఈ రుసుమును సాధారణంగా కంపెనీలే భరిస్తాయి. దీని పెంపు కంపెనీలకు భారం కానుంది.

## పైకి హొటల్.. లోపల బాంబుల తయారీ

మారుమూల ప్రాంతంలో శిథిలావస్థలో ఉన్న భవనాన్ని హొటల్‌గా నడుపుతున్నారు. పైకి హొటల్‌గా చెప్పుకుంటున్నప్పటికీ అందులోని భూగర్భ గదుల్లో ఉగ్రవాదుల కోసం బాంబులు తయారు చేస్తున్నట్లు సమాచారం అందింది. హొటల్‌లో పని చేస్తూ..ప్రభుత్వ ఉద్యోగం కోసం సిద్ధమవుతున్న అషర్ డానిష్ అనే విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొన్నేళ్లుగా రహస్యంగా బాంబులు తయారు చేస్తూ.. ఉగ్ర ముఠాలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.దేశంలోని పలువురు రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడానికి ఈ ఉగ్రముఠా ప్రణాళికలు రచించినట్లు పోలీసులు వెల్లడించారు. డానిష్ గది నుంచి గన్‌పౌడర్, బాంబులు,పెద్ద మొత్తంలో పొటాషియం నైట్రేట్, ఇతర ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎవరికీ అనుమానం రాకుండా ఈ పేలుడు పదార్థాలను స్థానికంగా ఉన్న సుబర్ణరేఖ నదిలో పేల్చి.. పరీక్షించేవారని అధికారులు వెల్లడించారు. కేవలం బాంబులు తయారు చేయడమే కాకుండా డానిష్, మరికొంతమంది ఉగ్ర మద్దతుదారులు స్థానికంగా ఉన్న యువతను ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించామని అధికారులు పేర్కొన్నారు. సిగ్నల్ యాప్ ద్వారా ఐసిస్ ఉగ్రవాదులతో వీరు నిరంతరం టచ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. రాంచీలోని ఇస్లామ్‌నగర్‌లో ఇటీవల పోలీసులు అరెస్టు చేసిన ఐసిస్ అనుమానిత ఉగ్రవాది అజార్ తో డానిష్‌కు సంబధాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఇప్పటివరకు 8 మంది అనుమానిత ఉగ్రవాదులను పట్టుకున్నామని, వారిని విచారిస్తున్నామని తెలిపారు.

# ట్రంప్ నిర్ణయంతో అమెరికాకే కష్టాలు

**నిపుణులు ఇక యూఎస్ గడప తొక్కరు**

**వికసిత్ భారత్‌కు ఇది టర్బో ఛార్జర్**

**వీసా ధరలపై నీతి ఆయోగ్ మాజీ సిఇవో అమితాబ్‌కాంత్**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20(జనంసాక్షి):**
హెచ్‌-1బీ వీసాల దరఖాస్తు రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం తీసుకున్న నిర్ణయంపై నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ స్పందించారు. ఆ చర్య అమెరికానే ఉక్కిరిబిక్కిరి చేస్తుందని వ్యాఖ్యానించారు. ట్రంప్ విధించిన లక్ష డాలర్ల హెచ్‌-1బీ వీసా ఫీజు యూఎస్ ఆవిష్కరణలకు ఊపిరాడకుండా చేస్తుంది. భారతదేశాన్ని టర్బోఛార్జ్ చేస్తుంది. ప్రపంచస్థాయి ప్రతిభకు తలుపులు మూసేయడం వల్ల అమెరికాలో ఏర్పడాల్సిన ల్యాబ్స్, పేటెంట్లు-, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు బెంగళూరు, హైదరాబాద్, పుణె, గుర్గావ్‌లకు వచ్చేస్తాయి. దాంతో



భారతదేశంలో అత్యుత్తమ వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు వికసిత్ భారత్ దిశగా దేశ పురోగతికి దోహదం చేసే అవకాశం ఉంది. అమెరికాకు నష్టం కలిగించే ఈ నిర్ణయం భారత్‌కు లాభం చేకూర్చనుందని అమితాబ్‌కాంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మన దేశానికి మేలు చేకూర్చుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇదొక నిర్లక్ష్యపూరిత ప్రయత్నం. మన శ్రామికశక్తిని ఎంతోకాలంగా బలోపేతం చేసిన, ఆవిష్కరణలకు దోహదం చేసిన, లక్షలాది మంది అమెరికన్లకు ఉపాధి కల్పించే పరిశ్రమలను ఏర్పాటు-చేయడంలో సహాయపడిన అధిక నైపుణ్యం కలిగిన కార్మికులను అమెరికా నుంచి దూరం చేయడమే అవుతోందపి యూఎస్ కాంగ్రెస్ సభ్యుడు రాజా కృష్ణమూర్తి అన్నారు. హెచ్‌-1బీ ప్రోగ్రామ్ అనేది ఆవిష్కరణలకు ప్రాణాధారం. దానిద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాలెంట్‌ను అమెరికా ఆకర్షిస్తోంది. ఈ ఫీజు వల్ల ఇకపై అడ్డంకులు ఎదురుకానున్నాయి. భిన్నమైన టాలెంట్ ఆధారంగా నడిచే చిన్న వ్యాపారాలు, స్టార్టప్‌లను అణచివేస్తుంది. ఆర్థికవ్యవస్థ దూసుకెళ్లేందుకు ఉపకరించే నిపుణులను దూరం చేస్తుందని జోబైడెన్ మాజీ సలహాదారు అజయ్ భుటోరియా అన్నారు. ఈ నిర్ణయం దురదృష్టకరమని పలువురు నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సాఫ్ట్‌వేర్, టెక్ పరిశ్రమకు నష్టం చేకూర్చనుందని అంచనా వేస్తున్నారు. స్టెమ్ కోర్సు ద్వారా యూఎస్ విద్యాభ్యాసం చేసినవారిపై ఇప్పటికే ఏఐ, టారిఫ్‌లు ప్రభావం చూపుతుండగా, ఈ ఫీజు పెనుభారం కానుందని చెప్తున్నారు. ఇకపై అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుంది.

# మహిళా ‘ శక్తి’ కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తాం



నియోజకవర్గం లో 8,130 మంది మహిళలు ఈ కార్యక్రమం ద్వారా లబ్ది పొందుతున్నారని డిప్యూటీ సీఎం వివరించారు. హైదరాబాద్ పట్టణంలో పేద మధ్యతరగతి వర్గానికి చెందిన అనేక కుటుంబాలు భర్తతోపాటు భార్య ఏదో ఒక చిరు వ్యాపారం చేస్తూ కుటుంబానికి అండగా నిలబడుతున్నారని తెలిపారు. మీరు పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారుల దగ్గర పది రూపాయల వడ్డీకి పెట్టుబడులు తెచ్చుకుంటున్నారు వీరు చేసిన వ్యాపారం వడ్డీలు కట్టడానికే సరిపోతుంది అన్నారు. ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ లక్ష్యంగా పెట్టుకొని ముందుకు పోతుందని తెలిపారు. అందులో భాగంగా ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించాలని నిర్ణయిస్తే ప్రతిపక్షాలు, కొద్దిమంది వ్యక్తులు ఇది సాధ్యమేనా అంటూ అవహేళన చేశారని గుర్తు చేశారు. వారందరి అంచనాలు తలకిందులు చేస్తూ మొదటి సంవత్సరమే 21,632 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించాం రికార్డు సృష్టించాం, ఇది మా సంకల్పబలం అన్నారు. రాబోయే రోజుల్లో మహిళా సంఘాల సభ్యులు పెట్టుబడుల కోసం ఏ వడ్డీ వ్యాపారి దగ్గరకు వెళ్లాల్సిన పనిలేదు మీ శ్రమ వృధా కాదు, డ్వాక్రా సంఘాల్లో ఎంతమంది సభ్యులుగా చేరాలనుకుంటే వారందరినీ చేర్చుకుంటాం అన్నారు. హైదరాబాద్ మహానగరం తోపాటు రాష్ట్రవ్యాప్తంగా గత పది సంవత్సరాలు వడ్డీ లేని రుణాల అంశాన్ని, మహిళా సాధికారతను గాలికి వదిలేశారు అని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి ప్రారంభించిందని వివరించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో హైదరాబాదులో ఖరీదైన శిల్పారామం మహిళలు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా వద్ద వంద దుకాణాలను ప్రజా ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి లీజుకు ఇప్పిస్తుంది, ఇప్పటికే 150 బస్సులు లీజుకు ఇప్పించాం మరో 450 బస్సులు త్వరలోనే లీజుకు కు ఇప్పించే కార్యక్రమం జరుగుతుందన్నారు.మహిళలను మహాలక్ష్మిలుగా చూడాలన్నదే ప్రభుత్వం ఆలోచన అందుకే వారు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించేందుకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించామని డిప్యూటీ సీఎం తెలిపారు. పిల్లలను బడికి పంపడం వైద్యం కోసం ఆసుపత్రికి, గుడికి ఇలా ఏ అవసరం కోసం అయినా మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చు అన్నారు. ఇది ఉచితంగా జరిగే కార్యక్రమం కాదు ఇప్పటివరకు 222.50 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారు వారి పక్షాన అందుకు సంబంధించిన 7,422 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణాలతో మహిళలకు ఈ రాష్ట్రంలో 7,000 కోట్ల రూపాయలు ఇప్పటివరకు ఆదా అయ్యాయి అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఏ కార్పొరేట్ ఆసుపత్రిలోనైనా పది లక్షల వరకు ఉచిత వైద్యం చేయించుకునే సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది అన్నారు. బహిరంగ మార్కెట్లో కిలో 50 రూపాయలు పలుకుతున్న సన్నబియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా అందజేస్తుందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 96 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం, రేషన్ కార్డుల్లో పేర్ల మార్పు కోసం పది సంవత్సరాలుగా తిరిగి తిరిగి అలసిపోయారు ప్రజా ప్రభుత్వం రాగానే కొత్త కార్డులు మంజూరు చేయడంతో పాటు పేర్ల మార్పులు చేర్పులు చేపట్టింది అన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం. పేదల పక్షాన రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు నెల నెలా కరెంటు



## నూతన కోర్టు భవనాలు నిర్మించండి

- మౌలిక వసతులు కల్పించండి
- అవసరమైన చోట సిబ్బంది నియామకం చేపట్టండి
- సీఎం రేవంత్ రెడ్డితో చీఫ్ జస్టిస్ భేటీ

**హైదరాబాద్,సెప్టెంబర్20(జనంసాక్షి):**
తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ- అయ్యా రు. ఎసిఆర్ హెచ్‌ఆర్‌డిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి. సామ్ కోశీ, జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చించారు. వివిధ జిల్లాల్లో కోర్టు భవనాల నిర్మాణం తదితర అంశాలు చర్చకు వచ్చాయి. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు- సిబ్బంది నియామకం చేపట్టాలని హైకోర్టు సీజే ప్రభుత్వానికి సూచించారు.

## నేటినుంచి బతుకమ్మ సంబరాలు

**శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్**

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి బతుకమ్మ పం దుగ శుభాకాంక్షలు తెలిపారు. పూల ను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మ హిళలు అత్యంత వైభవంగా నిర్వహిం చుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని ఉద్ఘాటించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశా రు. తెలంగాణ సంస్కృతి సాంప్రదా యలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి

## మోహన్‌లాల్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

స్పెషల్ జ్యూరీ అవార్డులు విభాగాల్లో నాలుగు విభాగాల్లో అవార్డు కైవసం కాగా, నిర్మాతగా 'వానప్రస్థానం' చిత్రానికి మరో అవార్డు వచ్చింది. కేరళ రాష్ట్ర అవార్డులు, ఫిలిం ఫేర్ అవార్డులు ఆయన కొత్తేమీ కాదు. సినిమాకు చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డులతో సత్కరించింది. ఇప్పుడు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుతో ఆయన గౌరవాన్ని మరింత పెంచింది.మలయాళం సహా 5 భాషల సినిమాల్లో మోహన్‌లాల్ నటించి మెప్పించారు. భారతీయ సినీ పరిశ్రమకు మోహన్ లాల్ చేసిన సేవలు, ఆయన సినీ ప్రస్థానం ఆదర్శనీయం అని.. నటు-డిగా, దర్శకుడిగా, నిర్మాతగా భారతీయ సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలకు గానూ 'దాదా సాహెబ్ ఫాల్కే' అవార్డు ప్రకటించినట్లు- భారత సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలిపింది.

## పట్టాలపై నడుచుకుంటూ వెళ్తుండగా రైలు ఢీ..

**ఇద్దరి మృతి, మరోకరికి తీవ్రగాయాలు**

**సికింద్రాబాద్‌లోని బొల్లారం రైల్వేస్టేషన్ సమీపంలో ఘటన**

**సికింద్రాబాద్(జనంసాక్షి):**నగరంలోని బొల్లారం రైల్వేస్టేషన్ సమీపంలో రైలు ప్రమాదం చోటు చేసుకుంది. పట్టాలపై నడుచుకుంటూ వెళ్తున్న ముగ్గురిని అదే సమయంలో వచ్చిన రైలు ఢీకొంది.ఈ ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతులను మచ్చబొల్లారం వాసులుగా భావిస్తున్నారు.

## దేశం విడిచి వెళ్లండి

**సిరియన్లకు అమెరికా హెచ్చరిక**

**న్యూయార్క్:**అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా.. సిరియన్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. సిరియా వలసదారులకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదాను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది. దీనికింద రక్షణ పొందుతున్న వారంతా 60 రోజుల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరించింది. తాత్కాలిక రక్షణ హోదా కింద వేలాదిమంది సిరియన్లు అమెరికాలో నివసిస్తున్నారు. 2012 నుంచి దాదాపు 6వేలకు పైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు- అంచనా. ఈ క్రమంలో వారి బహిష్కరణపై అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ నెలకొన్న పరిస్థితులు వారిని తిరిగి స్వదేశానికి వెళ్లకుండా నిరోధించలేవని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ- అధికార ప్రతినిధి ట్రిసియా మెక్లాఫ్లిన్ స్పష్టం చేశారు.దాదాపు రెండు దశాబ్దాలుగా ఉగ్రవాదం, ఉగ్రకార్యకలాపాలకు సిరియా కేంద్రంగా మారిందని, తమ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అక్కడి వారిని తమ దేశంలో ఉండేందుకు అనుమతించడం కుదరదని ట్రిసియా పేర్కొన్నారు. 60 రోజుల గడువులోగా స్వచ్ఛందంగా దేశం వీడాలని, లేదంటే సంబంధిత చట్టాల కింద అరెస్టు, డిపోర్టేషన్ చేస్తామన్నారు.



**యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో**

# పాలకులు విఫలం

ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జెన్‌-జీ ఆలోచనలు, దేశ యువత ఆకాంక్షలు, ప్రభుత్వాల పాత్ర వంటి అంశాలపై తనదైన శైలిలో అద్భుతంగా ప్రసంగించి సభికులను ఆకట్టుకున్నారు.ప్రస్తుత తరం యువత (జెన్‌-జీ) కేవలం డిజిటల్ మీడియాకే పరిమితం కావద్దన్న కేటీఆర్, సమాజం పట్ల అపారమైన బాధ్యతతో పనిచేయాలన్నారు. జెన్‌-జీ శక్తిని తక్కువ అంచనా వేయద్దని పాలకులను హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 400 ఎకరాల అటవీ భూమిని అమ్మాలని ప్రయత్నిస్తే, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అద్భుతంగా పోరాడి ప్రభుత్వ మెడలు వంచిన విషయాన్ని గుర్తుచేశారు. చివరికి సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని ఆ భూముల విక్రయాన్ని నిలిపివేసిందన్నారు. ఇదే జెన్‌-జీ పవర్ అన్నారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలన్నారు. “రాజకీయాలు మీ భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, మీరే ఎందుకు రాజకీయాలను నిర్ణయించలేరు?” అని కేటీఆర్ యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారతదేశం మాత్రం యవరక్తంతో ఉరకలెత్తుతోందన్నారు కేటీఆర్. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు సమానంగా ఉండేవన్నారు. అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మనది 500 డాలర్లు. కానీ 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లకే పరిమితం అయితే, చైనా 20 ట్రిలియన్ డాలర్లకు ఎదిగింది. ఇవాళ చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లు అయితే మనది కేవలం 2,700 డాలర్లే అన్నారు. చైనా మనల్ని ఎలా దాటిపోయిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. అమెరికా, యూరప్‌లతో చైనా పోటీపడితే, మనం మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతున్నాం” అన్నారు.అణుబాంబు దాడితో సర్వనాశనమైన జపాన్, కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించిందని కేటీఆర్ గుర్తుచేశారు. 1945లో హిరోషిమా, నాగసాకిలపై అణుదాడి జరిగి లక్షలాది మంది చనిపోయినా జపాన్ కుంగిపోలేదన్నారు. ఎన్నో భౌగోళిక అననుకూలతలు ఉన్నా, ప్రకృతి వైపరీత్యాలు ముంచెత్తినా వాటన్నింటిని తట్టుకుని అద్భుత ఆవిష్కరణలు, పారిశ్రామికీకరణతో నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్ ఎదిగిందన్నారు. జపాన్ సాధించినప్పుడు భారతదేశం ఎందుకు సాధించలేకపోయిందో ప్రతీ ఒక్కరు ఆలోచించాలన్నారు. గత పదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతిని కేటీఆర్ సోదాహరణలతో వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. ప్రపంచంలోనే అమెజాన్‌కు అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లో ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ (టీ-హబ్) హైదరాబాద్‌లో ఉంది. కేవలం 10 సంవత్సరాల్లోనే తెలంగాణ ఇన్ని చేయగలిగినప్పుడు, మిగతా భారతదేశం ఎందుకు చేయలేకపోయిందని కేటీఆర్ నిలదీశారు.సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల వంటి వారు అమెరికన్ కంపెనీలకు సీఈవోలు అయితే మనం సంతోషిస్తాం కానీ, మన దేశం నుంచి ఒక్క ప్రపంచ స్థాయి ఆవిష్కరణ కూడా రాలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు కేటీఆర్. మనకు వెంచర్ క్యాపిటల్ కాదు, అడ్వెంచర్ క్యాపిటల్ కావాలన్నారు. మనదేశంలోని 38 కోట్ల జెన్‌-జీ యువత సరికొత్త ఆలోచనలతో ప్రపంచ గతిని మార్చేందుకు ప్రభుత్వాలతో కలిసి పనిచేయాలన్నారు. “పెట్టుబడి లేకపోవడం కాదు.. మీ ఊహాశక్తి, ఆశయాలే మిమ్మల్ని ఆపుతున్నాయంటూ” యువతలో కేటీఆర్ స్ఫూర్తి నింపారు.ప్రస్తుతం తెలంగాణలో రీకాల్, రిగ్రెట్, రివోల్ట్ నడుస్తోందన్నారు కేటీఆర్. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుతో ప్రజలు పోల్చి చూసుకుంటున్నారని (రీకాల్) చెప్పారు. బీఆర్ఎస్‌ను గెలిపించుకోనందుకు బాధపడుతున్నారన్నారు.

## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

తెలియజేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణాలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదని రేవంత్ ప్రభుత్వానికి చురకలంటించారు. పదేళ్లలో ఆర్డిఎస్ తుమ్మిళ్ల, పాలమూరు- రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కూడా కృష్ణా -ట్రైబ్యునల్ విచారణకు వెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, సంతోష్ సోషల్ మీడియా తన పైనే దాడి చేస్తున్నాయని, సోషల్ మీడియాలో తనపై దాడిని ప్రజలు గమనిస్తున్నారని కవిత పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని..ఆమోదించాలని ఛైర్మన్ ను కోరానని చెప్పారు. ఫోన్ ద్వారా కూడా తన రాజీనామాను తెలియచేశానని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలు ఉంటే అంత మంచిదని, ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీలు వస్తే స్వాగతిస్తామని చెప్పారు. తనతండ్రి పార్టీ పెట్టేప్పుడు కూడా అనేకందిని సంప్రదించారని, తానూ అదే చేస్తున్నానని అన్నారు. తండ్రి పార్టీ నుంచి బహిష్కరణకు గురైన కూతురిని తానేనని అన్నారు. ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని, కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను తనను సంప్రదించలేదని అన్నారు. సిఎంరేవంత్ రెడ్డి ఎందుకలా అంటున్నారో తెలియదని.. భయపడుతున్నా రేమో? నని ఎద్దేవా చేశారు. నిజానికి వెళితేగిలితే రేవంత్ బయటకు వెళతారేమోనని అన్నారు. కాళేశ్వరం అంశంలో తప్ప మాజీ మంత్రి హరీష్ రావుపై తనకు వేరే కోపం లేదని, ఇరిగేషన్ పై 2016 లోనే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు సూచించానని అన్నారు. నేరుగా సిఎంకే ఫైళ్లు వెళ్తున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు చెప్పానని తెలిపారు. కిందిస్థాయి కమిటి పరిశీలన, ఆమోదం లేకుండానే సిఎంకు ఫైళ్లు వెళ్లాయని, జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదిక చూస్తే అవన్నీ అర్థమవుతాయని అన్నారు. రాజకీయాల్లోఎవరూ స్పేస్ ఇవ్వరు.. తొక్కుకుంటూ

## భారత్‌తో ఉద్రిక్తతల సమయంలో సౌదీ అండగా ఉంటుంది



దురాక్రమణకు పాల్పడితే సంయుక్తంగా కలిసి పరిష్కరించుకుంటాం. ఈ ఒప్పందం దురుద్దేశంతో చేసుకున్నది కాదు. కానీ, ఎవరైనా తమను బెదిరించాలని చూసినప్పుడు కూడా ఇది అమల్లోకి వస్తుంది’ అని ఆసిఫ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా పాక్ అణ్వాయుధాలను సౌదీ కూడా ఉపయోగించుకోవచ్చని తెలిపారు.పాకిస్థాన్-సౌదీ అరేబియా మధ్య ఇటీవలే ఓ రక్షణ ఒప్పందంజరిగింది. దీని ప్రకారం ఇరువురిలో ఏ దేశంపై దాడి జరిగినా రెండింటిపై దాడిగా భావించి ఎదుర్కొంటారు. ఈ ఒప్పందంపై భారత విదేశాంగశాఖ కూడా స్పందించింది. జాతీయ భద్రతతో పాటు ప్రాంతీయ, ప్రపంచ స్థిరత్వంపై ఈ ఒప్పందం పరిణామాలు ఎలా ఉంటాయనే దానిపై అధ్యయనం చేస్తున్నామని తెలిపింది. జాతీయ ప్రయోజనాలను పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది. ఇక, కొన్ని నెలల క్రితం భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పాక్, సౌదీల మధ్య రక్షణ ఒప్పందం జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఓటు చోరీ కాదు.. బోగస్ ఓట్ల ఏరివేత

రాష్ట్ర రాజకీయాలు, పాలన, జాతీయ పరిణామాలపై రామ చందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు చేస్తూనే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కూడా తీవ్రంగా విరుచుకుపడ్డారు. రామ చందర్ రావు మాట్లాడుతూ.. శ్యామ్ పిట్రోడా ఇచ్చిన ట్రైనింగ్ కారణంగా రాహుల్ గాంధీ ఈ స్థితికి వచ్చారు. ఇప్పుడు 'ఓట్ల చోరీ' అనే కొత్త నాటకాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వాస్తవానికి ఓట్ల చోరీ ఏదీ లేదు. బోగస్ ఓట్లు- మాత్రం ఉన్నాయి. బోగస్ ఓట్లు- వేరు, ఓట్ల చోరీ వేరు. ఈ తేడా కూడా తెలియని రాహుల్ గాంధీ ఒకసారి ఓట్ల చోరీ అంటారు, ఇంకోసారి హైడ్రోజన్ బాంబ్ అంటారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా.. ‘సిబిఐ మీద మాకు నమ్మకం ఉంది. ప్రభుత్వం రాసిన లెటర్ ఇప్పటికే సిబిఐ ముందుంది. కఉ-ూఆ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగానే పీసీ ఘోష్ విచారణ చేపట్టారు. అయితే ఆ విచారణలో నిందితులు ఎవరు అన్నది తేల్చారా? విచారణ తర్వాత రాజకీయ నాయకులను ఎవరినైనా అరెస్ట్ చేశారా?‘ అని ప్రశ్నించారు. ‘టె-రరిజం, లెఫ్ట్ -టె-రరిజం రెండూ ఒక్కటే. మావోయిస్ట్‌లతో చర్చలు అనేక సార్లు జరిగాయి. కానీ ఆ చర్చల వల్ల హింస తగ్గలేదు, పెరిగింది. హింస పెరగడం వల్లే ఆపరేషన్ కగార్ ముందుకు వచ్చింది. మావోయిస్ట్‌లతో చర్చలు జరపాలా వద్దా అన్నది కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది‘ అని స్పష్టం చేశారు.

# తెలంగాణ ఎమ్మెల్సీ నామినేషన్ విషయంలో రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలి

**శియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ విజ్ఞప్తి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** తెలంగాణ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ నియామకంపై కోర్టుల స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడం 'తీవ్ర రాజ్యాంగపరమైన అవకతవక' అని ఆరోపిస్తూ, శియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ భారత రాష్ట్రపతికి విజ్ఞప్తి చేసింది. తమ ప్రాతినిధ్యంలో కౌన్సిల్ పేర్కొన్నది ఏమనగా, భారత సుప్రీం కోర్టు మరియు తెలంగాణ హైకోర్టు ఇచ్చిన స్పష్టమైన, బైండింగ్ ఆదేశాలున్నప్పటికీ ఇప్పటివరకు నియామక ప్రక్రియపై ఎటువంటి చర్యలు చేపట్టలేదని, సుప్రీం కోర్టు డబ్ల్యూపీ నెం. 451 ఆఫ్ 2025 (ఆదేశం తేదీ 26 మే 2025)లో, అలాగే తెలంగాణ హైకోర్టు డబ్ల్యూపీ నెం. 4610 ఆఫ్ 2024, డబ్ల్యూపీ నెం.30028 ఆఫ్ 2024 కేసుల్లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5) ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించిందని కౌన్సిల్ తెలిపింది. అయినప్పటికీ నెలల తరబడి అమలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేసింది. డబ్ల్యూపీ నెం. 26129 ఆఫ్ 2025 కేసు సెప్టెంబర్ 24, 2025న తుది తీర్పు కోసం జాబితాలో ఉందని పేర్కొంది. కోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడం "న్యాయవ్యవస్థ అధికారం మరియు న్యాయపాలనపై దెబ్బ" అని కౌన్సిల్ వ్యాఖ్యానించింది. ఇలాంటి ప్రవర్తన ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని, ఫెడరలిజం, ప్రజాస్వామ్య ఆత్మను దెబ్బతీస్తుందని పేర్కొంది. శియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ డైరెక్టర్, జాతీయ అధ్యక్షుడు హిదాయత్ అలీ మిర్జా, డైరెక్టర్, చైర్మన్ షబ్బీర్ అలీ మీర్జా, డైరెక్టర్, వైస్ ప్రెసిడెంట్ అభిద్ హుస్సేన్ సయ్యద్,డైరెక్టర్, సీఈఓ షకీల్ హైదర్ సయ్యద్, డైరెక్టర్, జెనరల్ సెక్రటరీ మొహమ్మద్ అలీ హైదర్, కన్వీనర్ సయ్యద్ హైదర్ రజా నాక్వి కోరారు. గవర్నర్, తెలంగాణ ప్రభుత్వంపై సుప్రీం కోర్టు, హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని ఆరోపించి తక్షణ చర్య కోరారు. రాష్ట్రపతి దేశ రాజ్యాంగాధ్యక్షుడిగా జోక్యం చేసుకుని, కోర్టు ఆదేశాల తక్షణ అమలు జరిగేలా చూడాలని కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది. ఆలస్యానికి బాధ్యులపై రాజ్యాంగపరమైన చర్యలు పరిగణనలోకి తీసుకోవాలని కూడా కోరింది. న్యాయ ఆదేశాల పవిత్రతను కాపాడడం అవసరమని దృష్టి సారించింది. దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలపై తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ, "న్యాయం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగపాలన" ప్రయోజనాల కోసం త్వరిత పరిష్కారం ఇవ్వాలని కౌన్సిల్ రాష్ట్రపతిని అభ్యర్థించింది.

# దేవుడి భూములపై దాపరికాలెందుకు?

- న్యాయ పోరాటం సరైన రీతిలో ఎందుకు జరగడం లేదు
- ఎండోమెంట్ ప్లీడర్ల పనితీరుపై మంత్రి కొండా సురేఖ అసంతృప్తి
- కోర్టులో సరిగ్గా వాదించడం లేదని అధికారులకు ప్రశ్నలు
- ప్రతి ఆరు నెలలకొక సారి సమావేశం పెట్టి స్టేటస్ చెప్పాలని ఆదేశాలు
- దేవాదాయ భూములు కబ్జాచేస్తే పీడీ యాక్ట్‌కు వెనుకాడొద్దని సూచన



**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** దేవుడి భూములపై లీగల్ ఫైట్ గట్టిగా చేయాలని అసలు న్యాయ పోరాటం సరైన రీతిలో ఎందుకు జరగడం లేదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి పేషీలో ఎండోమెంటు గవర్నమెంటు ప్లీడర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి సురేఖ మాట్లాడుతూ.. ఎండోమెంటు కేసుల విషయంలో న్యాయవాదులతో ఆర్నెల్లకోసారి సమావేశం పెట్టి స్టేటస్ చెప్పాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేవుడి భూములు కబ్జా చేస్తే పీడీ యాక్టు పెట్టాల్సిన అవసరం ఉందని మంత్రి నొక్కి చెప్పారు. ఎండోమెంటు భూముల అన్యాక్రాంతానికి సంబంధించి కేసుల పురోగతిని మంత్రి సమీక్షించారు. ఎండోమెంటు ప్లీడర్ల పనితీరుపై మంత్రి సురేఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దేవుడి భూములు కాపాడటంలో ఎందుకు జాప్యం జరుగుతుందని నిలదీశారు. తన ముందు వాదించినట్టు ఇక్కడ కోర్టులో వాదించలేకపోతున్నారని మంత్రి అడిగారు. ఈ సమావేశంలో ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, యాదగిరిగుట్ట ఈవో వెంకటరావు, కమిషనర్లు క్రిష్ణ ప్రసాద్, క్రిష్ణవేణి, ఎండోమెంటు శాఖ గవర్నమెంటు ప్లీడర్(జీపీ) బీఎం నాయక్, ఏజీపీ శైలజ, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. దేవుడి భూములు కాపాడటంలో లీగల్ టీం పాత్ర చాలా కీలకమైందని మంత్రి సురేఖ పేర్కొన్నారు. తాను దేవాదాయ శాఖ మంత్రి అయి రెండు సంవత్సరాలు అయిందని, ఇప్పటికీ కేసులు ఏం గెలిచామో తెలియడం లేదని మంత్రి స్పష్టం చేశారు. న్యాయవాదులను మంత్రి అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. 2002 నుంచి 2025 వరకు 1,500 కేసులు పెండింగులో ఉన్నాయని తెలిపారు. ఈ కాల వ్యవధిలో 543 కోర్టు కేసులను డిస్పోజ్ చేసినట్టు ప్రభుత్వ ప్లీడర్లు వివరించారు. కేసుల్లో పురోగతికి సంబంధించిన అంశాలు, జడ్జిమెంట్ కాపీ ఎండోమెంటు శాఖ సెక్రటరీకి అందజేయాలని సూచించారు. ఎండోమెంటు డిపార్టుమెంటుకు సంబంధించిన కేసుల్లో రీట్ పడిన దగ్గరి నుంచి కేసు పూర్తయ్యేవరకు ఎలా ముందుకు వెళుతున్నది వివరించాలని చెప్పారు. ఎండోమెంటు ట్రిబ్యూనల్ అపాయింట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇట్రిమ్ ఆర్డర్స్ విషయంలో తమ డిపార్టుమెంటును అలర్ట్ చేయకపోతే ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఎండోమెంటు ఉన్నతాధికారులు లేవనెత్తడంతో.. వాటిని ఎప్పటికప్పుడు ఎదుర్కొవడానికి ఒక మెకానిజం ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. వచ్చిన ఆర్డర్స్‌ను అమలు పరిచేందుకు కూడా ఒక వ్యవస్థ ఉండాలని మంత్రి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని మంత్రికి చెప్పగా.. అందుకు కావాల్సిన పనులు చేయాలన్నారు. దేవుడి భూముల జోలికిస్తే పీడీ యాక్టులు పెట్టేందుకు వెనకాడొద్దని అధికారులకు చెప్పారు.

# గ్రామపంచాయతీ కార్యాలయాల ఎదుట పెన్షన్ దారుల ఆందోళన



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని పెన్షన్ దారు లు ఆందోళన కు దిగారు. శనివారం జిల్లాలో పలు గ్రామపంచాయతీ కార్యాలయాలను ముట్టడించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయం ముందు బైఠాయించి ప్రభుత్వం వృద్ధాప్య, బీడీ, ఒంటరి మహిళలకు ఇచ్చే రు.2016.పెన్షన్ ను రు.4016 చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వికలాంగులకు ఇచ్చే రు.3016 లను రు.6016 పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలు అందజేశారు.

### తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కర్రే సత్యనారాయణ నియామకం



**హైదరాబాద్ (జనం సాక్షి) :** తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా రంగారెడ్డి జిల్లా ఈసీఐఎల్ ప్రాంతానికి చెందిన కర్రే సత్యనారాయణను నియమిస్తూ తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు నియామక ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా కర్రే సత్యనారాయణ మాట్లాడుతూ తనని రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా నియమించిన తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధుకు ధన్యవాదములు తెలియజేసారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ యువజన సంఘము బలోపేతం కోసం కృషి చేస్తానని, విద్యార్థి, యువత, ప్రజలు ఎదురకొంటున్న సమస్యల పరిష్కారంకై భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తానని, జిల్లా కమిటీల సమన్వయం లో కీలక పాత్ర పోషిస్తానని కర్రే సత్యనారాయణ తెలియజేసారు.

# కాంగ్రెస్ పాలనలో న్యాయవాదులకు రక్షణ లేదు

- రాష్ట్రంలో వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను అమలులోకి తీసుకురావాలి
- మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర




**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రోజురోజుకు న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని ఉపేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు, న్యాయవ్యవస్థ ద్వారా త్వరగా న్యాయం అందేలా ఎలాంటి జీతభత్యాలు లేకుండానే కక్షిదారులకు న్యాయం కోసం పాటుపడతారని ఆయన అన్నారు వృత్తిలో కుటుంబాన్ని, ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా సమాజం కోసం పనిచేస్తున్న న్యాయవాదులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో ఇలాంటి దాడులు ,సంఘటనలు, పునరావృతం కాకుండా ఉండాలంటే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని అన్నారు. సంఘటన జరిగిన వెంటనే న్యాయవాదులు ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసు వారు కూడా స్పందించి తగు విచారణ జరిపి నిందితులను అరెస్టు చేయాలన్నారు ఈ మధ్యకాలంలో నాంపల్లి, కూకట్పల్లి, మంచాలలో అడ్వకేట్ మోహన్ నాయక్, అనిల్ కుమార్ లపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని ఆయన అన్నారు ప్రొడక్షన్ యాక్ట్ తెచ్చే వరకు రాష్ట్రంలో న్యాయవాదులు అందరు కూడా సమిష్టిగా ఉద్యమం చేసి మన హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు ఇదే క్రమంలో ప్రొడక్షన్ యాక్ట్ కొరకు నిరాహార దీక్ష చేస్తున్న న్యాయవాదులను అరెస్టు చేయడం అన్ డెమోక్రసీ అని ఆయన అన్నారు రాబోయే కాలంలో న్యాయవాదుల హక్కుల కోసం ఒక ప్రణాళిక బద్దంగా ఉద్యమాన్ని నిర్మిస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచేవరకు ఉద్యమిస్తామని ఆయన అన్నారు.

# విద్యావిధానాన్ని బలీష్టం చేయండి

**తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ కమిటీ చైర్మెన్ కె.కేశవరావుతో తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి**



**కల్వకుర్తి (జనంసాక్షి) :** విద్యావిధానాన్ని బలీష్టం చేయాలని తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ కమిటీ చైర్మెన్ కె.కేశవరావుతో తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ కమిటీ చైర్మెన్ కే.కేశవరావుతో కల్వకుర్తి అక్షరవనంలో కలిసి తెలంగాణ విద్యా విధానంలో తీసుకురావాల్సిన మార్పుల గురించి.. కులంకషంగా చర్చించడం జరిగింది. విద్యా విధానాన్ని బలిష్టం చేయడానికి క్షేత్రస్థాయిలో చేపట్టవలసినటువంటి మౌలిక అంశాల మీద మాట్లాడారు. విద్యాహక్కు చట్టం అమలులో భాగంగా టెట్ తప్పనిసరి చేస్తూ ఉపాధ్యాయుల నిబంధనలను సవరిస్తూ చట్టం, అమలకు ముందే నియామకమైన ఉపాధ్యాయులకు టెట్లో మినహాయింపు ఇవ్వాలని కోరారు. కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులకు..010.. పద్దు ద్వారా బేసిక్ పేతో జీతాలు ఇవ్వాలని విన్నవించారు. ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని విన్నవించారు. 317, 190 జీవోల్లో ముఖ్యంగా స్థానికత, ప్రతిపాదకీన తాత్కాలికంగా ఇస్తున్న డిప్యూటేషన్..అందరికీ అవకాశం కల్పించాలని.. ముఖ్యంగా పదోన్నతి పొందిన ఉద్యోగులకు కూడా అవకాశం ఇచ్చి.. వారి తాత్కాలికి ఉపశమనాన్ని కలిగించేలా విన్నవించారు. సివిల్ సర్వీస్ జాయిన్ స్టాఫ్ కౌన్సిల్లో శాసన సభ్యత్వం కలిగిన.. తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్.. గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ మునగాల సతీష్ కుమార్.. గౌరవాధ్యక్షులు కొండారెడ్డి పోచయ్య, మంగులాల్ పాల్గొన్నారు.

# రైలు ఢీకొని పట్టాలపై నడుస్తున్న ఇద్దరు మృతి

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** పట్టాలపై నడుచుకుంటూ వెళ్తున్న ముగ్గురు యువకులను రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషాదకర సంఘటన హైదరాబాద్ సిటిలోని బొల్లారం రైల్వే స్టేషన్ సమిపంలో చోటు-చేసుకుంది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిని కార్ఖానా, మచ్చ బొల్లారం వాసులుగా గుర్తించారు. గాయపడిన మరో యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# చెంచు రైతులకు పట్టాలు మంజూరు చేయండి: సీతక్క

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** భూ పంపిణీలో భాగంగా గత ప్రభుత్వాలు పేద చెంచు రైతులకు పంచిన భూములపై పట్టాలు మంజూరు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ కు చెందిన చెంచు రైతులు శనివారం ప్రజా భవన్ భవన్‌లో మంత్రి సీతక్కను కలిసి తమ ఆవేదన తెలియజేశారు. 27 మంది రైతులకు 1988లో కడ్తాల్ మండలంలోని అనుమాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో 54 ఎకరాలను అప్పటి ప్రభుత్వం కేటాయించిందని మంత్రి దృష్టికి తెచ్చారు. అయితే ధరణి వల్ల ఆ భూములపై తాము పట్టాలు కోల్పోయామని ఆవేదన వెలిబుచ్చిన చెంచు రైతులు 30 ఏళ్లుగా సేద్యం చేసుకుంటు-న్న భూములపై తమకు పట్టాలు ఇప్పించాలని మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన మంత్రి వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఫోన్ చేసి వీరందరికి న్యాయం చేయాలని ఆదేశించారు.

# దాడుల్లో అక్రమ మద్యం పట్టివేత

- దాదాపు 22లక్షల విలువైన 449 మద్యం బాటిళ్ల స్వాధీనం

**హైదరాబాద్, సెప్టెంబర్20 (జనంసాక్షి) :** దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా మద్యం అక్రమ రవాణాపై ఎక్సైజ్ అధికారులు దాడులు ముమ్మరం చేశారు. దాడుల్లో దాదాపు 22లక్షల విలువ చేసే మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేక తనిఖీల్లో రంగారెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో పెద్దఎత్తున నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 585 బాటిళ్లు స్వాధీనం చేసుకోగా, వాటి విలువ సుమారు రూ.21.80 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆధ్వర్యంలో పహాడీషరీఫ్ వద్ద వాహనాల తనిఖీల్లో గోవా, ఢిల్లీ, హరియాణా నుంచి మద్యం తీసుకువస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒక్కొక్కరు 10 నుంచి 15 బాటిళ్లను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు- గుర్తించారు. ఈ తనిఖీలో 449 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ డీటీఎఫ్ అధికారులు ధూల్‌పేట్‌లోని ఓ ఇంటిపై దాడి చేసి 72 సీసాలు పట్టు-కున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో తనిఖీలు జరిపి 47 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నాంపల్లి పిస్తా హౌజ్ ప్రాంతంలో దాడి చేసి 136 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.6.80 లక్షలు ఉన్నట్లు- అధికారులు తెలిపారు. అక్రమ రవాణా వల్ల తెలంగాణ ఎక్సైజ్ ఆదాయానికి నష్టం వాటిల్లుతుందని, దసరా వరకు ప్రత్యేక దాడులు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

# ట్రంప్‌తో దోస్తీ చేసి సాధించిందేమిటి?

- వీసా రుసుములు పిడుగుపై ఓవైసీ విమర్శలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** హెచ్-1బి వీసాలకు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయడం హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ శనివారంనాడు స్పందించారు. ట్రంప్ ప్రభుత్వ హెచ్-1బి వీసా సిస్టమ్ దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోందని, ముఖ్యంగా లబ్ధిదారులు గణనీయంగా ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రభావం ఉంటుందని సామాజిక మాధ్యమం ట్రంప్‌కు వ్యతిరేకంగా నేను ఫిర్యాదు చేయడం లేదు. ఆయన ఏం చేయాలనుకున్నారో అది చేశారు. నేను ప్రభుత్వాన్నే ప్రశ్నించదలచుకున్నాను. హౌడీ మోడీ, నమస్తే ట్రంప్‌తో మీరు సాధించినదేమిటి? మాడిసన్ స్క్వేర్ గార్డెన్ వద్ద ఎన్ఐఆర్‌లందరినీ రప్పించి మీరు సాధించినదేమిటని ప్రశ్నించారు.

# కూతురున్నా లేనట్లు ధ్రువపత్రాల సృష్టీకరణ

- ఉమ్మడి ఆస్తి పంచుకున్న అన్నదమ్ములు
- అందుకు సహకరించిన అధికారులను సస్పెండ్ చేయాలని బాధితుల ఆందోళన
- ఖానాపూర్ లో వివాదాస్పదమవుతున్న ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ వివాదం



**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** ఖానాపూర్ మండలంలోగోసంపల్లె గ్రామానికి చెందిన పెండం జనార్ధన్ మృతి చెందడంతో ఆయన పై ఆధారపడిన కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం జారీలో అధికారులు తప్పిదం చేశారు. తన తండ్రి పేరిట ఉన్న ఆస్తిని ఆ కూతురికే తెలియకుండా ముగ్గురు అన్నదమ్ములకు గుట్టు చప్పుడు కాకుండా పట్టా చేసి ఇచ్చారు. దీంతో అసలు విషయం తెలుసుకున్న బాధితురాలు అధికారులను ఆశ్రయిస్తే అన్నదమ్ములతో రాజీ కుదుర్చుకోవాలని ఉచిత సలహాలు ఇస్తున్నట్లు బాధితురాలు గంగుల వరలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం ఖానాపూర్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట బాధిత కుటుంబం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా బాధితురాలు గంగుల వరలక్ష్మి మాట్లాడుతూ... తాను బ్రతికి ఉండగానే లేనట్లుగా తప్పుడు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ను సృష్టించి తన తండ్రి పేరిట ఉన్న ఆస్తిని తన ముగ్గురు అన్నదమ్ములు పంచుకున్నారన్నారు. తన తండ్రి ఆస్తిపై ఆరుగురము ఆధారపడి ఉంటే కేవలము అయిదుగురి పేరిటనే ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ను సృష్టించారన్నారు. ఇదేమని ఖానాపూర్ తహసిల్దార్ ను ప్రశ్నిస్తే తప్పు జరిగిపోయిందని ఇప్పుడు తమ చేతిలో ఏమీ లేదని చెబుతున్నారన్నారు. పై పెచ్చు ఎవరైతే ఈ అక్రమ సర్టిఫికెట్లను సృష్టించి భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారో వారితో ఒప్పందం కుదుర్చుకోవాలని సలహా ఇస్తున్నారన్నారు. గత 80 రోజులుగా తాను తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి అలసిపోయానని తనకు న్యాయం చేయాలని బాధితురాలు వేడుకుంటున్నారు. రాజీ కుదుర్చుకోవాలని ఇటు అధికారులతో పాటు అటు రాజకీయ నాయకులను పంపించి తనను బెదిరిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తప్పుడు ధ్రువీకరణ పత్రాలను సృష్టించిన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని అక్రమ పట్టాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు కారకులైన దరఖాస్తుదారులతోపాటు సాక్షులు సంబంధిత అధికారులు ఆర్ఐ సత్యనారాయణ తహసిల్దార్ సుజాతను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.


### ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

**తహసీల్దార్ సుజాత**

పెండెం శ్రావణ్ కుమార్ అనే వ్యక్తి తన తండ్రి పెండెం జనార్ధన్ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేశారు. ఆ దరఖాస్తులో ఆరు పేర్లను నమోదు చేశారు. ఆర్ఐ సత్యనారాయణ విచారణ అనంతరం ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ను జారీ చేశాము. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ చేసే సమయంలో నోటీసు బోర్డుపై అతికించిన నిర్ణీత సమయంలో ఎవరు అభ్యంతరం తెలపలేదు. దీంతో ఆ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఆధారంగా 22 సర్వే నెంబర్లు 1.08 ఎకరాల భూమిని ముగ్గురు అన్నదమ్ములకు 16 గుంటల చొప్పున రిజిస్ట్రేషన్ చేశాము. ఆ తర్వాత వరలక్ష్మి ఫిర్యాదు చేయడంతో శ్రావణ్ కుమార్ తమను తప్పుదోవ పట్టించినట్టు గ్రహించి జరిగిన విషయాన్ని జిల్లా కలెక్టర్కు నివేదించాము. కలెక్టర్ తీసుకునే తదుపరి చర్యల కోసం వేచి చూస్తున్నాం.

# మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమ్మె విరమణ

- వేతనాలతో పాటు ఈఎస్ఐ, పిఎఫ్ బకాయిలు ఇప్పించేందుకు కృషి
- ఎమ్మెల్సీ దండే విటల్




**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 20( జనం సాక్షి) :** కాగజ్ నగర్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు సమ్మె ను శనివారం విరమించారు. ఈ మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్ ఆధ్వర్యంలో వారు చేస్తున్న సమ్మె ను విరమిస్తున్నట్టు ప్రకటించారు. గత 4 నెలలుగా వారికి వేతనాలు రాకపోవడంతో గత 6 రోజులుగా సమ్మె చేస్తున్నారు. దీంతో మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులు నిలిచిపోయాయి. వీధులన్నీ చెత్తాచెదారంతో కంపు కొడుతూ ఉన్నాయి. ఎమ్మెల్సీ గత 4 రోజుల క్రితం ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న జీతాల సమస్య, వాడికి రావాల్సిన పెండింగ్ లో ఉన్న ఈఎస్ఐ, పిఎఫ్ బకాయిల గురించి ఇంచార్జ్ మంత్రి దృష్టికి ఎమ్మెల్సీ దండెవిటల్ తీసుకెళ్లారు. దీంతో వెంటనే ఇంచార్జ్ మంత్రి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లినట్లు ఎమ్మెల్సీ వివరించారు. ఈనెల 22వ తేదీన 2 నెలల వేతనాలు సుమారు రు.90 లక్షలు చెల్లించేందుకు మున్సిపల్ కమిషనర్ రాజేందర్ తో చర్చించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ వెంకటేష్ తో మాట్లాడి తక్షణమే వీరికి రెండు నెలల వేతనాలు ఇప్పించేందుకు కృషి చేశారు. అలాగే 2022 నుండి మున్సిపాలిలో విధులు నిర్వహిస్తున్న సుమారు 145 నంది పారిశుద్ధ కార్మికుల ఈఎస్ఐ,పిఎఫ్ ఇప్పించేందుకు ప్రభుత్వంతో మాట్లాడతామని కార్మికులకు విటల్ హామీ ఇచ్చారు. మొత్తం 4 నెలల వేతనం రావాల్సి ఉండగా మరో నెల వేతనాలను ఈనెల 30 వ తేదీలలో చెల్లించేందుకు ఎమ్మెల్సీ కమిషనర్ తో కార్మికులకు హామీ ఇచ్చినట్లు సిపిఎం నాయకులు మంజం ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విటల్ వెంట మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడం గణపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ షబ్బీర్ హుస్సేన్, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు సంజీవ్, శంకర్ ,శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
21 సెప్టెంబర్ 2025

# 13 గంటల బానిసత్వానికి

## వ్యతిరేకంగా పోరాడుదాం!





తెలుగుదేశం, జనసేన, బీజేపీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డబుల్ ఇంజన్ ప్రభుత్వ కార్పొరేట్ సేవకు వ్యతిరేకంగా నిలుద్దాం!

కొల్లిపర వెంకటేశ్వరరావులి, కార్యదర్శి,
– సీపీఐ(ఎంఎల్) రెడ్ స్టార్, ఆంధ్రప్రదేశ్ కమిటీ.,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో శుక్రవారం నాలుగు కార్మిక వ్యతిరేక బిల్లులను ఆమోదించింది. వాటికి చట్ట రూపం ఆమోదించింది. పరిశ్రమల్లో కార్యాలయాల్లో 13 గంటల పని విధానాన్ని చట్టబద్ధం చేసింది. రాత్రిపూట కూడా మహిళలు పనిచేయటానికి అనుకూలంగా చట్టాలను సవరించింది. తెలుగుదేశం, జనసేన, భాజాపా, డబుల్ ఇంజన్ ప్రభుత్వం అని చెప్పుకునేటువంటి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ లేబర్ కోడ్లను నిస్సిగ్గుగా బలపరచడమే కాకుండా దానికి అనుకూలంగా రాష్ట్రంలో చట్ట సవరణలకు పూనుకున్నది. దీనికి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ యావత్ శ్రామిక వర్గం ప్రజానీకం పోరాడవలసిన కర్తవ్యం మన మీద ఉన్నది.

శ్రామికవర్గానికి వ్యతిరేకంగా, పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరించే బీజేపీ ప్రభుత్వం, తన అసలు రూపాన్ని మరోసారి బయటపెట్టింది. కార్మికుల హక్కులను అణచివేస్తూ, కార్పొరేట్ల లాభాపేక్షలకు సేవలు చేస్తూ ఈ ప్రభుత్వం మనుగడ సాగిస్తోంది. 13 గంటల పనిదినాన్ని చట్టబద్ధం చేయాలన్న దాని తాజా నిర్ణయం అనేది కార్మిక ఉద్యమం సాధించిన చారిత్రక విజయాలపై ఒక క్రూరమైన దాడి. ఇది కార్మికులు, రైతులు, శ్రమజీవుల మీద బహిరంగ యుద్ధ ప్రకటన.

శతాబ్దానికి పైగా, ప్రపంచవ్యాప్తంగా కార్మికులు "పనికి ఎనిమిది గంటలు, విశ్రాంతికి ఎనిమిది గంటలు, వినోదానికి ఎనిమిది గంటలు" అనే నినాదంతో పోరాడారు. ప్రాణాలు అర్పించడం, అందుకొరకు రక్తత్యాగాల ద్వారా సాధించుకున్న ఈ డిమాండ్ కేవలం సమయానికి సంబంధించినది కాదు. అది గౌరవం, ఆరోగ్యం, బానిసలుగా కాకుండా మనుషులుగా జీవించే హక్కు కోసం, శ్రామిక వర్గం చేసిన పోరాటం అది. 13 గంటల పనిదినాన్ని విధించడం ద్వారా, భారత కార్మికులను మళ్లీ వలసవాద దోపిడీ కాలంలోకి నెట్టాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. ఆ రోజుల్లో కార్మికులను కేవలం లాభం కోసం ఉపయోగపడే పనిముట్లుగా మాత్రమే చూసేవారు. సర్వసంపదలకు మూలమైనటువంటి కార్మిక వర్గాన్ని వేతన బానిసలుగా చూశారు.

ఎక్కువ పని గంటలు "ఉత్పాదకతను పెంచుతాయి", "అవకాశాలను సృష్టిస్తాయి" అని ప్రభుత్వం చేసే ప్రచారం పచ్చి మోసం. వాస్తవానికి, ఈ విధానం పెట్టుబడిదారులకు భారీ లాభాలను తెచ్చిపెడుతుంది. అదే సమయంలో నిరుద్యోగులకు ఉద్యోగాలను దూరం చేస్తుంది. ఉద్యోగ కల్పనకు బదులుగా, బీజేపీ ఉద్యోగాల దొంగతనానికి పాల్పడుతోంది – ఒకే కార్మికుడి చేత ఇద్దరి పని చేయిస్తూ, సరైన వేతనాలు ఇవ్వడం లేదు.

ఈ చర్య కార్మికుల రక్షణలను పూర్తిగా రద్దు చేయాలనే బీజేపీ పద్ధతిలో ఒక భాగం. మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక నాలుగు కార్మిక కోడ్‌లను ప్రవేశపెట్టింది. కార్మిక సంఘాల హక్కులను అడ్డుకుంది, కాంట్రాక్ట్ కార్మికులను ప్రోత్సహించింది, జాతీయ వనరులను కార్పొరేట్లకు అప్పగించింది. ఇప్పుడు, పని గంటలను పొడిగించడం ద్వారా, "అభివృద్ధి" అనే ముసుగులో వెట్టిచాకిరీని చట్టబద్ధం చేయాలని చూస్తోంది. పరిపాలన అనేది కార్పొరేట్ నిర్వహణగా మారిపోయింది. అంబానీలు, అదానీలు, బహుళజాతి గుత్తాధిపతులు విధానాలను నిర్దేశిస్తారు. కార్మికులు పెట్టుబడిదారుల యొక్క లాభాల యంత్రంలో కేవలం ఒక పనిముట్టుగా మారిపోయారు.

13 గంటల పనిదినాలు కార్మికుల ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయి. పని చేసే చోట ప్రమాదాలను పెంచుతాయి. మహిళలు, యువతను భరించలేని నిస్సహాయ స్థితిలోకి నెడతాయి. ఇప్పటికే ఇంటి పని భారాన్ని మోస్తున్న మహిళా కార్మికులు తీవ్రంగా నష్టపోతారు. యువత విద్య, విశ్రాంతి, సృజనాత్మకత కోసం అవసరమైన సమయాన్ని కోల్పోతారు. ఇది అభివృద్ధి కాదు – పెట్టుబడిదారీ లాభాల కోసం మానవ జీవితాలను నాశనం చేయడం మాత్రమే.

ఈ నిర్ణయం ఆర్ఎస్ఎస్ ఫాసిస్ట్ బీజేపీ నిజస్వరూపాన్ని బయటపెడుతోంది. అది పెద్ద ఆశ్రిత పెట్టుబడిదారులు, కార్పొరేట్ భూస్వామ్య వర్గాల పక్ష పార్టీ. ప్రైవేటీకరణ, రైతుల పోరాటాలను అణచివేయడం, కార్మిక సంఘాలను అణచివేయడం వంటివాటిలో బీజేపీ ఎప్పుడూ దోపిడీ చేసేవారి పక్షానే నిలబడింది. 13 గంటల పనిదినం కార్మికులపై దాని యుద్ధంలో మరో ఆయుధం.

ఈ దారుణమైన నిర్ణయాన్ని సీపీఐ(ఎంఎల్) రెడ్ స్టార్, ఆంధ్రప్రదేశ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. నిజమైన అభివృద్ధి అంటే తక్కువ పని గంటలు, ఎక్కువ వేతనాలు, సార్వత్రిక సామాజిక భద్రత, కార్మికులచే ఉత్పత్తిపై ప్రజాస్వామిక నియంత్రణ. ఈ దేశ సంపద కార్మికుల శ్రమతో సృష్టించబడింది, కార్పొరేట్ లాభాలకోసం కాదు. కార్మికుల హక్కులు, గౌరవం రాజీపడటానికి వీలు లేనివి.

ఈ శ్రమ దోపిడీ వ్యతిరేకంగా ఐక్యంగా నిలబడి, ప్రతిఘటించాలని కార్మికులు, రైతులు, విద్యార్థులు, అన్ని ప్రజాస్వామిక శక్తులను మేము పిలుపునిస్తున్నాము. ఎంతో కష్టంతో సాధించుకున్న 8 గంటల పనిదినం హక్కును మనం కాపాడుకోవాలి. వలసవాద బానిసత్వ కాలానికి తిరిగి వెళ్ళడానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం చేసే పోరాటంలో మనమంతా భాగస్వామ్యం కావాలి! కార్మిక వర్గం అగ్ర భాగాన నిలబడాలి.

కార్మిక వర్గ పోరాటం వర్ధిల్లాలి!
13 గంటల పని దిన రద్దుకై పోరాడండి.
8 గంటల పని దినాన్ని రక్షించుకుందాం!
లిదుర్మార్గమైన లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడుదాం!

ఇట్లు ,
విప్లవాభివందనలతో,

**కొల్లిపర వెంకటేశ్వరరావు,**
కార్యదర్శి 9392325652
సీపీఐ(ఎంఎల్) రెడ్ స్టార్,
ఆంధ్రప్రదేశ్ కమిటీ.,

# తెలుగు వెలుగు గురజాడ



"దేశమంటే మట్టి కాదోయి, దేశమంటే మనుషులోయ్..." ఈ ఒక్క వాక్యమే తెలుగు సాహిత్య లోకంలో ఓ నూతన అధ్యాయానికి నాంది పలికింది. కేవలం కవిగా మాత్రమే కాదు, తన సమగ్ర రచనల ద్వారా ఆశయాల ద్వారా సమాజాన్ని జాగృతం చేసిన ఓ మహనీయుడు గురజాడ అప్పారావు గారు. సెప్టెంబర్ 21, 1862న వెంకట రామదాసు, కౌసల్యమ్మ దంపతులకు విశాఖపట్నం జిల్లాలోని రాయవరంలో జన్మించిన గురజాడ ఒక కవిగా కంటే ఒక సామాజిక సంస్కర్తగానే ఎక్కువ గుర్తింపు పొందారు. ఆయన తండ్రి విజయనగరం సంస్థానంలో పనిచేయడంతో, చిన్నతనం నుంచే ఆయనకు విద్యావకాశాలు మెరుగ్గా లభించాయి. చదువులో ఆయన చూపించిన ప్రతిభకు, విజయనగర రాజుల ప్రోత్సాహం కూడా తోడైంది.

**విద్య, ఉద్యోగ ప్రస్థానం:**

గురజాడ విద్యాభ్యాసమంతా విజయనగరంలోనే జరిగింది. 1882లో మెట్రిక్యులేషన్ పూర్తి చేసి, 1884లో ఎఫ్.ఎ. పట్టా పొందారు. చదువు తర్వాత కొంతకాలం డిప్యూటీ కలెక్టర్ కార్యాలయంలో హెడ్ క్లర్క్‌గా పనిచేసినప్పటికీ, సాహిత్యం, విద్య పట్ల ఉన్న మక్కువతో ఆయన ఎం.ఆర్. హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా చేరారు. అక్కడ ఆయన విద్యార్థులకు ఆంగ్లం, సంస్కృతం, గ్రీక్, రోమన్ చరిత్రతో పాటు అనేక విషయాలు బోధించారు. విద్యార్థులకు ఆయన కేవలం పాఠాలు మాత్రమే చెప్పలేదు, వారిలో హేతువాదాన్ని, ప్రశ్నించే తత్వాన్ని పెంచారు. 1891లో లెక్చరర్‌గా పదోన్నతి పొందిన తర్వాత, ఆయన బోధనా విధానం మరింత విస్తృతమైంది. ఆయన జీవితంలో అత్యంత ముఖ్యమైన మలుపు 1913లో వచ్చింది. అప్పటికే సాహితీరంగంలో ఆయన కృషికి గుర్తింపు పొందిన ఆయన, ఉద్యోగ విరమణ చేసిన తర్వాత మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి "ఎమిరిటస్ ఫెలో" బిరుదును అందుకున్నారు. ఇది ఆయన ప్రతిభకు, సమాజానికి ఆయన చేసిన సేవకు లభించిన అరుదైన గౌరవం.

**కన్యాశుల్కం: ఒక సామాజిక ప్రయోగం**

గురజాడ రచనలలో కన్యాశుల్కం నాటకం ఒక మైలురాయిగా నిలిచింది. తెలుగు నాటక రంగంలోనే కాదు, భారతీయ భాషలన్నింటిలోనూ ఇది ఒక అభ్యుదయ రచనగా పరిగణించబడింది. 1892లో వచ్చిన ఈ నాటకం, సమాజంలో నెలకొని ఉన్న సామాజిక రుగ్మతలను, ముఖ్యంగా కన్యాశుల్కం అనే దురాచారాన్ని తీవ్రంగా విమర్శించింది. బాల్య వివాహాలు, వేశ్యావృత్తి, స్త్రీల దుర్భర పరిస్థితులు వంటి అనేక సమస్యలను హాస్యం, వ్యంగ్యం కలగలిపి అత్యంత ప్రభావవంతంగా ఈ నాటకంలో చిత్రీకరించారు. ఈ నాటకంలో సృష్టించిన గిరీశం, మధురవాణి, రామప్ప పంతులు వంటి పాత్రలు చిరస్థాయిగా నిలిచిపోయాయి. నేటికీ మనం ఉపయోగించే "డబ్బు అంటే జ్ఞానం" వంటి కొన్ని వ్యక్తీకరణలు ఈ నాటకంలోవే. ఈ నాటకం కేవలం ఒక కళాఖండం మాత్రమే కాదు, అది సమాజానికి ఒక పెద్ద సవాలును విసిరింది. విజయనగరంలోని "జగన్నాధ విలాసినీ సభ" ద్వారా మొదటిసారిగా "కన్యాశుల్కం" ప్రదర్శించబడింది. ఈ నాటకం ఇప్పటికీ విస్తృతంగా చదవబడుతుంది. అనేక ఇతర భాషలలోకి అనువదించబడింది. గంభీరమైన సమస్యల గురించి తేలికగా, వినోదాత్మకంగా మాట్లాడటానికి అతను వ్యంగ్యాన్ని ఉపయోగించిన విధానం ఈ విపరీతమైన విజయానికి కారణం. అతని తర్వాత వచ్చిన ఎందరో రచయితలకు, కళాకారులకు ఈ హాస్య శైలి స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

**ముత్యాల సరాలు: నూతన కవిత్వానికి దారి**

పద్యాలంటే కేవలం పండితులకే అర్థం కావాలనే భావన ఉన్న కాలంలో, ప్రజల భాషలో కవిత్వాన్ని రాసిన ఘనత గురజాడదే. ఆయన రచించిన ముత్యాల సరాలు అనే పద్య సంకలనం తెలుగు కవిత్వంలో కొత్త ఒరవడిని సృష్టించింది. సంస్కృత పదాల భారంతో నిండిన పద్యాలకు భిన్నంగా, సామాన్య పదాలతో, అందమైన భావాలతో కవిత్వం రాశారు. ఈ పద్యాలు స్వాతంత్ర్యం, దేశభక్తి, స్త్రీ విద్య వంటి అంశాలను గురించి మాట్లాడాయి. "దేశభక్తి" కవితలో "దేశమంటే మట్టికాదు, దేశమంటే మనుషుల" అని చెప్పి, దేశభక్తి అంటే కేవలం మట్టిని పూజించడం కాదని, ప్రజల బాగు కోసం కృషి చేయాలని స్పష్టంగా పిలుపునిచ్చారు. ఈ కవితలు భావితరాలకు ప్రేరణగా నిలిచాయి.

**వ్యవహారిక భాషోద్యమంలో పోరాటం:**

గురజాడ జీవితంలో అత్యంత ముఖ్యమైన ఘట్టం వ్యవహారిక భాషోద్యమం. అప్పటివరకు తెలుగు సాహిత్యం పండితులు ఉపయోగించే గ్రాంథిక భాషలో ఉండేది. ఈ భాష సామాన్య ప్రజలకు అర్థం కాకపోవడంతో, సాహిత్యం కేవలం ఒక చిన్న వర్గానికే పరిమితమైపోయింది. ఈ అడ్డుగోడను తొలగించడానికి గురజాడ అప్పారావు, ఆయన చిరకాల మిత్రుడు గిడుగు రామమూర్తి పంతులుతో కలిసి అలుపెరగని పోరాటం చేశారు. పత్రికల్లో వ్యాసాలు రాసి, సభల్లో ప్రసంగించి, మద్రాసు విశ్వవిద్యాలయంలోని గ్రాంథిక భాషావాదులతో వీరు పోరాడారు. ఈ ఉద్యమం కారణంగానే నేడు మనం చూస్తున్న వాడుక భాషా సాహిత్యం వికసించింది. మాట్లాడే మాండలికాలను ప్రోత్సహించడానికి అప్పటి ప్రజలు ప్రతీరోజూ ఉపయోగించే పదాలు , పదబంధాలు , ప్రాంతాల యాసలు, రైతు నుండి పూజారి వరకు, పేద నుండి రాజు వరకు అందరికీ బాగా తెలిసిన వ్యక్తీకరణలు ఆయన రచనలలో కనిపిస్తాయి. రచనా శైలి సరళమైనప్పటికీ అర్థంలో మాత్రం ఉత్కృష్టంగా ఉంటుంది.

గురజాడ తెలుగు సాహిత్య చరిత్రలో ఒక గొప్ప మార్పు తీసుకొచ్చిన యుగకర్త. ఆయన రచనలు కేవలం సాహిత్య ఖండాలు మాత్రమే కావు, అవి సమాజానికి దారిచూపిన వెలుగులు. తన రచనల ద్వారా సామాజిక దురాచారాలను ప్రశ్నించిన ఆయన, ప్రజలకు విజ్ఞానం, వివేకం అందించేందుకు జీవితాన్ని అంకితం చేశారు. నవంబర్ 30, 1915న ఆయన పరమపదించినప్పటికీ, ఆయన ఆశయాలు, రచనలు మాత్రం తెలుగు ప్రజల హృదయాల్లో చిరంజీవిగా నిలిచిపోయాయి. అందుకే గురజాడ అంటే కేవలం ఒక కవి కాదు, ఒక సామాజిక విప్లవకారుడు, ఒక గొప్ప మానవతావాది.



**కింజరాపు అమరావతి**
82472 86357

## నా ఓటు నీకే!



కొత్తపార్టీ పెడితే
దోపిడీ సంగతి?
నాయకత్వంమారి
వ్యవస్థ అదే కదా!
పండించే రైతు!
శ్రమించే కూలి!
వీళ్ళబ్రతుకులకు
గ్యారంటీ ఇస్తావా?
పెట్టుబడిదారులూ
బూర్జువానాయకులు
కూడబలుక్కుని
ఓట్లు కొంటారు!
ప్రజలేమిమారలేదు!
ఎప్పుడూ దరిద్రమే!
'వీళ్ళ'పథకాలన్నీ
దరిద్రం కొనసాగింపే!
జనాలఆర్థిక దరిద్రాన్ని
వాళ్ల భావదరిద్రాన్ని
రూపుమాపగలవా?
రూపు మార్చగలవా?
కులాలు మతాలు
దేవుళ్ళు దెయ్యాలు
బుర్జువాల రక్షకులు!
పూజలు జపాల
రాజ్యం!
సవాలక్ష
దరిద్రలనుంచి
దేశాన్నెల
కాపాడతావో
నీ మ్యానిఫెస్టోలో
రాస్తే
నచ్చితే
నా ఓటునీకే!

**-తమ్మినేని అక్కిరాజు**
**హైదరాబాద్**

# రెండు ప్రపంచ యుద్ధాలు ఏమి మిగిల్చినాయి



ప్రపంచంలో మాన వాళి కలిసిజీవించేం దుకు పరస్పర సహ కారం సోదర భావం పెంపొందించుకోవడానికిప్రతిసంవత్సరం సెప్టెంబర్ 21న ప్రపంచ శాంతిదినోత్సవంజరుపుకుంటారుఈదినోత్సవాన్ని1981లోఐక్యరాజ్యసమితి సాధన సభ తీర్మానాన్ని అధికారికంగాగుర్తించింది.శాంతిలేకుండా మానవ జీవనం సుఖసంతోషాలతో ఉండదు యుద్ధాలు తీవ్రవాదం హింస అసమాన తలు ద్వేషంమనిషిఅభివృద్ధికి ప్రధాన అడ్డం కాదు శాంతి ఉంటే చోట అభ్యాసం సాంకేతికత ఆర్థిక స్థిరత్వంసాంస్కృతికవిలువలుఅభివృద్ధి చెందుతాయి ఈ దినోత్సవం ద్వారా ప్రపంచ ప్రజలకు శాంతి ప్రాముఖ్యత తెలియజేయడం ఘర్షణలనునివారించడంలోప్రభుత్వాలు సంస్థలువ్యక్తులు భాగస్వాములు కావాలనిప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశంఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో శాంతి గడియారం మోగించడం సాంప్రదాయంగా కొనసాగుతుంది శాంతి సాధన మార్గాలు విద్య ద్వారా సహనాన్ని పెంపొందించడం మతజాతి వర్గ వివక్షలను తగ్గించడం పేదరిక నిర్మూలన సమాన అవకాశాలు కల్పించడం హింసకు బదులుగా సంభాషణ చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించడం ప్రపంచ శాంతి దినోత్సవం మనకు ఒక గుర్తు శాంతి అనేది కేవలం యుద్ధం లేకపోవడం మాత్రమే కాదు న్యాయం సమానత్వం గౌరవం మానవ హక్కులు ఉండే స్థితి ప్రతి వ్యక్తి తన కుటుంబం సమాజం దేశంలో శాంతి స్థాపనకు కృషి చేస్తేనే ఏమైనా ప్రపంచశాంతి సాధ్యమవుతుంది. కానీ నేటి ప్రపంచ పరిస్థితులు ఏ ఒక్క దేశం ఇంకో దేశం పట్ల నమ్మకంగా లేవు దాదాపు మూడో ప్రపంచ యుద్ధ పరిస్థితిలే కనిపిస్తున్నాయి అమాస్ పై ఇజ్రాయిల్ దాడులు పాలిస్తాన్ దాడులు, అక్రమంగా ఇండియా పై పాకిస్తాన్ దాడులు ప్రతిగా భారత్ ఆపరేషన్స్ హిందూ పేరుతో తిప్పి కొట్టడం ఇది మరో యుద్ధం దారి తీసే పరిస్థితి ఏర్పడినట్టుగా భావించాం చాలా దేశాలు మానవాళి మనగల కన్నా ముఖ్యం తమ అస్తిత్వ ప్రయోజనాల కోసం ఐక్యరాజ్యసమితి నియమాలను కూడా తుంగలో తొక్కుతున్నాయి అగ్ర రాజ్యాలు వర్తమాన దేశాల అనంతరంగిక పోరును పరోక్షంగా ప్రోత్సహిస్తూ ఆయుధాలను అమ్ముకుంటూ అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నాయి. ఈరోజు పెరిగిన సాంకేతిక ప్రభావం వల్ల మనిషి విశ్వ మానవుడిగా వర్ధిల్లుతున్నాడు పక్క దేశంలో మనకే జరుగుతే మనకేంటి అనే పరిస్థితి పూర్తిగా పోయింది అది ప్రపంచాన్ని ప్రభావం చేస్తుంది దీర్ఘంగా సాగిన ఉక్రెయిన్,రష్యా యుద్ధం వల్ల ఆయిల్ ధరల్లో ప్రపంచవ్యాప్తంగా ఇబ్బందులు కలుగుతున్నాయి. కొన్ని తరాలు కోలుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది అందువల్ల ప్రపంచ ప్రజలంతా శాంతిని కాపాడి అభివృద్ధి ద్వారా పడితే ప్రపంచ ఒక నిజమైన మానవ కుటుంబంగా నిలుస్తుంది

**ఉమాశేషారావు వైద్య**
లెక్చరర్ ఇన్ పాలిటిక్స్
కామారెడ్డి. 9440408080

## పట్టు సీతమ్మ గుత్తులు

గుట్టల్ల తిరిగి తిరిగి ఇర్సక్కచ్చిన
గునుగుపూల మందలు...
పెరట్ల పట్టు పితాంబ్రం
మెర్సినట్లు సీతమ్మ గుత్తులు...
పసడ పొంటి ఇప్పుకున్న గోరంటరెక్కలు...
గుడిసె మీద పారిన గుమ్మడి తీగ...
ఇంటెన్క బండల్ల మొల్సిన రుద్రాక్షలు ...
సీకట్లనే శెరువు కట్టెక్కి కోస్కచ్చిని కట్లపూలు...
పెరట్ల దడి పొంట పూసిన గుమ్మడి పూలు...
ఆకిట్ల పాటకుల కాడ ఇర్గ బూసిన పట్నం
బంతులుండగనే...
మబ్బుల లేసి వాడలన్ని తిరిగి తీరొక్క పూలు
కోస్కోని కొంగుల దోప్కొనచ్చింది మా
అమ్మమ్మ..
అంచెల పూలన్నీ బతుకమ్మ
పండుక్కి అవ్వగారింటికచ్చినట్లు..
అట్క మీదున్న తాంబూలం కిందికి దింపి...
తనబ్బిలున్న శిబ్బిని బైటకు తీసి
సజ్జ మీద పన్న ఈత సాపను నడిండ్ల పర్సి
తాత మొగురానికొర్గి తంగేడుకొమ్మలు
మడ్తపెడ్తాంటే .....
అడుగున గుమ్మడాకులేశి
బతుకమ్మ పేర్సి గౌరమ్మ వెట్టింది పెద్దమ్మ...
పూలన్నీ అల్లిపోకుండా తడిపేసేసి
అర్రల పీట మీద బతుకమ్మలను పుదుచ్చిరి
మాపటించి వాడ వాడల బతుకమ్మలు
బైల్లెల్లగా..
నడిపోరి రాజవ్వ ఊదుబత్తుల ఆసన నడుమ
"రామ రామ రామ ఉయ్యాలో రామనేసి
రామంటూ ఉయ్యాలపాటందుకున్నది...
గాజుల సప్పుల్ల నడుమ
పూలవనంలో తెలంగాణల ఎంగిలి
పూల బతుకమ్మ మొదలైతే...
కట్ట కింది శెరువు బిడ్డల్ని ఉయ్యాలూప
ఎదురుసూస్తంది...

**(తెలంగాణ ఆడబిడ్డలకు ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు)**

**తుమ్మల కల్పన రెడ్డి**
9640462142

# అనిశ్చితి స్థితిలో బీహార్ ఎన్నికలు



బీహార్ రాజకీయాలు ఎప్పుడూ ఒక పజిల్ లాంటివి. దశాబ్దాలుగా సంకీర్ణ కూటములు, అనూహ్య మలుపులు, కుల సమీకరణాలు ఇక్కడి ఎన్నికలను దేశవ్యాప్త ఆసక్తి కేంద్రంగా మారుస్తున్నాయి. 2025 అక్టోబర్ లేదా నవంబర్‌లో జరగనున్న శాసనసభ ఎన్నికలు కూడా అదే మూసలో జరిగే అవకాశం ఉంది. అధికార ఎన్‌డీఏ కూటమి, ప్రతిపక్ష ఇండియా బ్లాక్ (మహాఘట్ బంధన్) మధ్య తీవ్ర పోటీ నెలకొంది.

అయితే, ఇటీవలి సర్వేలు ఈ పోరును మరింత ఉత్కంఠభరితంగా అంచనా వేస్తున్నాయి. ఒకవైపు నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్‌డీఏ స్వల్ప ఆధిక్యంతో కనిపిస్తుండగా, మరోవైపు తేజస్వీ యాదవ్ ఆధ్వర్యంలోని మహాఘట్ బంధన్ దాన్ని ధీటుగా సవాలు చేస్తోంది. అయితే, ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ (జేఎస్పీ) ఈ ఎన్నికల్లో నిర్ణయాత్మక పాత్ర పోషించవచ్చని సూచనలు కనిపిస్తున్నాయి. ఇది కేవలం రెండు కూటముల మధ్య పోరు కాదుబీ కులాలు, స్థానిక సమస్యలు, సంక్షేమ హామీలు కూడా ఇందులో ముడిపడి కీలక పాత్రను పోషిందనున్నాయి.

ప్రస్తుత పరిస్థితుల్లో ఒకరకంగా ,ఎన్‌డీఏ కూటమి బలమైన సమీకరణలతో ముందుకు సాగుతోంది. బీజేపీ, జేడీ(యూ), హెచ్ఏఎమ్, ఎల్జేపీ(ఆర్వీ), ఆర్ఎల్ఎమ్ లాంటి పార్టీలు దీని లోభాగం. ఈ కూటమి అగ్రవర్ణాలు, అత్యంత వెనుకబడిన వర్గాలు (ఈబీసీ), దళితులపై ఆధారపడుతోంది. ఇటీవలి ఒక సర్వే ప్రకారం, ఎన్‌డీఏకు 36.2 శాతం ఓట్లు రావచ్చుననీ, మహాఘట్ బంధన్‌కు 35.8 శాతం రావచ్చుననీ అంచనా వేశాయి. మరో సర్వేలో ఎన్‌డీఏ 136 సీట్లు సాధించి మెజార్టీ దిశగా సాగవచ్చని గట్టిగా చెబుతోంది.

బీజేపీ ఇందులో కీలక పాత్ర పోషించనుంది, 28 నుంచి 29 శాతం ఓట్లతో అది ముందు వరుసలో ఉంది. అయితే, నితీశ్ కుమార్ పాత్ర మాత్రం డోలాయమానంగా విమర్శకు గురవుతోంది. ఆయన ఆరోగ్య సమస్యలు, రాజకీయ ఫిరాయింపులు (2022లో మహాఘట్ బంధన్‌తో, 2024లో మళ్లీ ఎన్‌డీఏతో) కూటమి ఐక్యతను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని ఎల్జేపీ(ఆర్వీ) దళిత ఓట్లను ఆకర్షిస్తున్నా, సీట్ల కేటాయింపులో విభేదాలు ఎదుర్కోవచ్చు.

మరోకవైపు, మహాఘట్ బంధన్‌లో ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) ఉన్నాయి. యాదవులు, ముస్లింలు దీనికి ప్రధాన ఓటు బ్యాంక్. సర్వేల్లో ఆర్జేడీ 30 నుంచి 31 శాతం ఓట్లతో ఆధిపత్యం చూపుతుంది. తేజస్వీ యాదవ్ యువతను ఆకర్షిస్తున్నారు, ముఖ్యమంత్రి అభ్యర్థిగా 33.5 శాతం మద్దతు కనపడుతుంది. అయితే, కాంగ్రెస్ లో సంస్థాగత బలహీనత స్పష్టంగా కనిపిస్తుంది, వామపక్షాల పరిమిత ప్రభావం కూటమిని దెబ్బతీయనున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో అఖిలేశ్ యాదవ్ పీడీఏ వ్యూహం విజయవంతమైంది, కానీ తేజస్వీ ఎమ్–వై వ్యూహం బీహార్‌లో బెడిసికొట్టింది. ఇది మహాఘట్ బంధన్‌కు గుణపాఠం కావాలి. కుల సమీకరణాలను మరింత జాగ్రత్తగా విస్తృతం చేయాల్సిన అవసరం ఉంది.

కుల రాజకీయాలు బీహార్ ఎన్నికలకు మూలకేంద్రం. రాష్ట్రంలో 15.5 శాతం అగ్రవర్ణాలు (బ్రాహ్మణులు, రాజపుత్రులు, భూమిహార్లు) బీజేపీకి మద్దతిస్తున్నాయి. 14.2 శాతం యాదవులు ఆర్జేడీ వైపు మొగ్గు చూపుతున్నారు, కొన్ని ప్రాంతాల్లో బీజేపీకి కూడా మద్దతు కనిపిస్తుంది. ఈబీసీలు (36 శాతం) జేడీ(యూ), బీజేపీలకు అనుకూలంగా కనపడుతుంది, కానీ అందులో చీలికలు కూడా కనిపిస్తున్నాయి. షెడ్యూల్డ్ కులాలు (19.65 శాతం) మహాఘట్ బంధన్‌కు ఎక్కువ మద్దతు ఇస్తున్నాయి. అయితే, పాశ్వాన్‌లు ఎల్జేపీకు వెళ్తున్నారు. ముస్లింలు (17.7 శాతం) మహాఘట్ బంధన్‌కు పటిష్టమైన బలం. కానీ, సీమాంచల్‌లో ఏఐఎంఐఎం ప్రభావం ఉంది. ఈ కుల సమీకరణాలు సీట్ల కేటాయింపులో నిర్ణయాత్మకం. అభ్యర్థుల ఎంపికలో తప్పులు జరిగితే, అసంతృప్తి పెరిగి కూటముల్లో ఐక్యత దెబ్బతినవచ్చు. జాగ్రత్తగా పరిశీలించి చూస్తే, ఈ కుల ఆధారిత రాజకీయాలు బీహార్ అభివృద్ధిని అనాదిగా అడ్డుకుంటున్నాయి. అయినా అక్కడ ఓటర్లకు కనువిప్పు కలగటం లేదు. సమస్యల పరిష్కారం కంటే వర్గాల లెక్కలు, స్వార్థ ప్రయోజనాలే ముందు ఉంటున్నాయి.

స్థానిక సమస్యలు ఈ ఎన్నికల్లో కీలకం కానున్నాయి. నిరుద్యోగం, ధరల పెరుగుదల, వలసలు ఓటర్లను కదిలించివేస్తున్నాయి. ఎలక్టోరల్ రోల్స్ సవరణ (ఎస్ఐఆర్) వివాదం, 'వోట్ చోరీ' ఆరోపణలు కీలకం కానున్నాయి.

రెండు కూటములు కూడా పోటీపడీ సంక్షేమ హామీలు గుప్పిస్తున్నాయి. ఎన్‌డీఏ 125 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు రుణాలు, కోటి ఉద్యోగాలు హామీ ఇస్తోంది. మహాఘట్ బంధన్ 200 యూనిట్ల విద్యుత్, మహిళలకు నెలకు రూ.2500, స్థానికులకు 100 శాతం ఉద్యోగాలు అని చెబుతో ంది. జేఎస్పీ కూడా ఉద్యోగాలు, పింఛన్లు, అవినీతి నిర్మూలన హామీలిస్తోంది. అయితే, ఈ హామీలు ఎంత వాస్తవికమైనవి? గతంలోనూ ఇలాంటివి ఎన్నో హామీలు ఇచ్చాయి,అవి "నీటి మీద రాతలు" గా తేలాయి. కానీ బీహార్ ఇప్పటికీ వెనుకబాటు తనంతో సతమతమవుతూనే ఉంది. మద్యనిషేధం, వితంతు పింఛన్లు నితీశ్‌కు మహిళల మద్దతు తెచ్చిపెట్టాయి. కానీ, యువతలో నిరుద్యోగ అసంతృప్తి రగులుతోంది. 57 శాతం యువ ఓటర్లు ప్రభుత్వ వ్యతిరేకతను చూపుతున్నారు.ప్రశాంత్ కిశోర్ జేఎస్పీ 6 నుంచి 8.7 శాతం ఓట్లతో కింగ్ మేకర్‌గా మారే అవకాశం ఉందని సర్వే రిపోర్టులు చెపుతున్నా యి. ఆయన పాదయాత్రలు, హామీలు యువతను, వామపక్ష బలగాలను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి. సర్వేల్లో జేఎస్పీ 2 సీట్లు గెలవవచ్చు, కానీ దాని ప్రభావం క్లోజ్ కాంటెస్టుల్లో ఎక్కువ కనిపిస్తుంది.

ఏఐఎంఐఎం కూడా 1 నుంచి 3 సీట్లు సాధించవచ్చు. కొంత మేరకు ముస్లిం ఓట్లను చీల్చవచ్చు. రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర' మహాఘట్ బంధన్‌కు కొంత బలం దీనితో చేకూరవచ్చు. కానీ సామాజిక మార్పులు పెద్దగా కనిపించటం లేదు. ఈ ఎన్నికలు జాతీయ రాజకీయాలను తప్పక ప్రభావితం చేస్తాయి. 2024 లోక్‌సభలో బీజేపీ మెజార్టీ సాధించకపోవడంతో, జేడీ(యూ), ఎల్జేపీల మద్దతు మోదీ ప్రభుత్వానికి కీలకం అయింది. ఎన్‌డీఏ గెలిస్తే స్థిరత్వం, లేకుంటే మార్పులు సంభవించ వచ్చు.

బీహార్ రాజకీయాలు అభివృద్ధి కంటే అధికార క్రీడలపై, ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ జూదంలో అంచనాల వలే, దృష్టి పెడుతున్నాయి. అంతే కానీ, చిత్త శుద్ధితో ఓటర్ల స్థానిక సమస్యల పరిష్కారానికి ఆలోచిస్తున్నట్లు కన్పిస్తుంది, ఓటర్లు ఈ సారి మన చుట్టూ ఉన్న, జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు గమనిస్తున్నారు. ఆ చైతన్యంతో అభ్యర్థుల పనితీరు ఆధారంగా ఫలితాలను నిర్ణయించే అవకాశం ఉంది. ఏది ఏమైనా, చివరికి, ఈ పోరు కులాల పరిధులను దాటి,ప్రజా సంక్షేమం, ఉద్యోగాల వైపు మళ్లితే బీహార్‌కు మంచి భవిష్యత్తు ఉంటుంది. అయితే, గత అనుభవాలు మాత్రం అనిశ్చితినే సూచిస్తున్నాయి. బాగా ఆలోచించించు కొవటానికి, ఓటర్లకు కావాల్సినంత సమయం ఉంది. ఓటర్ల నిర్ణయం దేశ భవిష్యత్తును మార్చే అవకాశం లేకపోలేదు.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
9849328496.

# సమాచార చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- సమాచార చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలి
- రాష్ట్ర ప్రధాన సమాచార కమిషన్ చంద్రశేఖర్ రెడ్డి




**వికారాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) 2005 ను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశము హాలు నందు సమాచార హక్కు చట్టం-2005 పై పిఐఓ లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి, సమాచార హక్కు చట్టం కమిషనర్లు దేశాల భూపాల్, పీవీ శ్రీనివాస రావు, అయోధ్య రెడ్డి, మొహసిన పర్వీన్, వైష్ణవి మేర్ల జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కమిషనర్ ఆఫ్ పోలీస్ నారాయణ రెడ్డి,, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సుధీర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లాలో 137 సమాచార హక్కు చట్టం ద్వారా తక్కువ దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని, ఇదే విధంగా కృషి చేసిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 17000 దరఖాస్తులను పరిష్కరించి జీరో గా చేయాలనే ఉద్దేశ్యం తో జిల్లాలో పర్యటిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 1 లక్ష 50 వేల మంది రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అడుగుతున్నారని తెలిపారు. దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని హార్డ్, సాఫ్ట్ కాపీ లేదా నేరుగా చూడడం ద్వారా పొందవచ్చుని, తెల్ల రేషన్ కార్డ్ దారుడు ఉచితంగా సమాచారాన్ని పొందగలరని, ఇతరులు 10 రూపాయల కోర్ట్ ఫీ ద్వారా సమాచారాని చెల్లించి సమాచారం పొందవచ్చుని అన్నారు. 4(1బి) ప్రకారం పౌర సేవలు ఏ సమయంలో అందించాలి, అధికారుల వివరాలను తెలిపే సైన్ బోర్డ్‌లను ఏర్పాటు చేయాలని, జిల్లా సమాచారాన్ని చట్టం ద్వారా పొందే హక్కు కలిగి ఉందని, వెబ్ సైట్ లో చట్టానికి సంబంధించిన సంపూర్ణ సమాచారం అందుబాటులో ఉంటుందని. 6(1) క్రింద దరఖాస్తు దారుడు కోరిన సమాచారం అందించాలని, ప్రతి కార్యాలయంలో పి ఐ ఓ, ఏ పి ఐ ఓ లు దరఖాస్తులు స్వీకరించి సమాచారం అందించాలని, పబ్లిక్ అడిగిన సంచారం అందించాలని, తెల్ల రేషన్ కార్డు గ్రామ సమాచారం అడిగి నప్పుడు సున్నా, మండల సమాచారం అడిగినప్పుడు 5 రూపాయలు చెల్లించ వచ్చని తెలిపారు. ముందుగా కల్లెక్టేట్ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ప్రధాన కమీషనర్లు పోలీస్ గౌరవ వందనము స్వీకరించి, తదనంతరము మొక్కలు నాటి నీళ్ళు పోశారు. ఈ సమావేశంలో పి ఐ ఓ లు , ఏపి ఐ ఓ లు, జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఫస్ట్ అప్పిలేట్ అధికారులు, తహసిల్దార్లు, పోలీస్ అధికారులు సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలి

- అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** వానాకాలం ధాన్యం కొనుగోళ్ళకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ నందు అదనపు కలెక్టర్ నగేష్ వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ, తూనికలు, కొలతల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2025-26 సీజన్ కోసం రైస్ మిల్లర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఈ ఖరీఫ్ లో సుమారు 4.23 లక్షల టన్నుల వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలకు రావటం జరుగుతుందని తెలిపినారు. ఇట్టి ధాన్యం జిల్లాలోని 503 ధాన్యం కొనుగోళ్ళు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయబడుతందని అన్నారు. ధాన్యాన్ని సమయానికి దిగుమతి చేయాలని, ధాన్యం దిగుమతికి అవసరమైన 10% బ్యాంక్ గ్యారంటీని మరియు అగ్రిమెంట్లును వెంటనే సమర్పించాలని సూచించారు. అలాగే, మిల్లుల్లో బ్లెండింగ్ మరియు సార్టెక్స్ యంత్రాలను ఏర్పాటు చేయడం, ధాన్యం దిగుమతులు సజావుగా సాగేందుకు తగినంత హమాలీలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బంది కలుగకుండ ధాన్యంను వెంటనే దిగుమతి చేసుకోవాలని తెలిపినారు. ఖరిఫ్ఫ 2024-25 మరియు రబీ 2024-25 సి యం ఆర్ ను యఫ్ సి ఐ కు ప్రభుత్వం ఇచ్చిన గడువులోపు డెలివరీ చేయాలనీ సూచించారు. మరియు ఖరీఫ్ 2025-26 సీజన్ సాఫీగా సాగేందుకు మిల్లర్లు పూర్తి సహకారం అందించాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారికి, వ్యవసాయ అధికారులకు, సహాయ వ్యవసాయ అధికారులకు మరియు హర్వేస్టర్ యజమానులకు పలు సూచనలు చేశారు. ఆర్ పి ఏం 18-20 లోపు ఉండాలని అలాగే బ్లోవేర్ ఎప్పటికీ ఆన్ లో ఉండాలని తెలిపినారు మరి ముఖ్యముగా పంట పక్వానికి రాక మునుపు కోతలు కోయవద్దని తెలిపినారు అలా చేస్తే రవాణా శాఖా అధికారి గారు లైసెన్స్ కాన్సుల్ చేస్తారని ఆదేశించారు మరియు రైతులకు ఇట్టి విషయంలో అవగాహన కలుగ జేయాలని జిల్లా వ్యవసాయ అధికారి గారికి సూచించారు. ఈ సమావేశంలో పీ. నిత్యానందం జిల్లా సివిల్ సప్లై అధికారి, జగదీష్ జిల్లా మేనేజర్ సివిల్ సప్లై కార్పొరేషన్, జిల్లా వ్యవసాయ అధికారి మరియు రవాణా శాఖా అధికారి, టి. చంద్రపాల్, మెదక్ బాయిల్డ్ మిల్లర్స్ అధ్యక్షుడు వీరేశం రా మిల్లర్స్ అధ్యక్షుడు మరియు మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం

- ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని స్వరూప్ నగర్ కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. శనివారం ఉప్పల్ డివిజన్లోని స్వరూప్ నగర్ కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి. స్వరూప్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి ,మరియు పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు. ఈ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని రజిత పరమేశ్వర్ రెడ్డి ని కోరారు. దీంతోపాటు డ్రైనేజీ సమస్య కూడా తీవ్రంగా ఉందనే విషయాన్ని రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి వివరించారు. స్వరూప్ నగర్ కాలనీలో సిసి రోడ్డు తో పాటు డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ రజిత పరమేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు స్వరూప్ నగర్ కాలనీలో సిసి రోడ్డు తోపాటు, డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ,ఈ హరి లాల్ , అధికారి సత్యనారాయణ ,డిఈ వెన్నెల గౌడ్ ,డిఈ చందన ,ఏఈ రాజ్ కుమార్ ,స్వరూప్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,వెంకటేశ్వర రెడ్డి,సిద్దేశ్వర్ రావు ,పిసటి అంజి రెడ్డి ,మోదుగు మోహన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,అమరేందర్ ,సంతోష్,సత్యనారాయణ,నరేష్,జ్ఞానేశ్వర్ గుప్తా,ఆనంద్ ప్రభు ,భాస్కరెడ్డి,పూజారి హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నల్లా కనెక్షన్ పొందిన 49 మందిపై కేసు నమోదు



**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** జలమండలి సరఫరా చేస్తున్న మంచినీటి పైపులైను నుంచి అక్రమంగా నల్లా కనెక్షన్ పొందిన 49 వ్యక్తుల మీద జలమండలి విజిలెన్స్ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేసారు. వివరాల్లోకి వెళ్తే జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ -4, రెడ్‌హిల్స్ హై లెవెల్ సెక్షన్ పరిధిలోని బజార్ ఘాట్ లో మైరాజ్ ఇరామ్ ఫార్చూన్ అపార్ట్‌మెంట్స్, డోర్.11-5-340, ఈ అపార్ట్‌మెంట్ అఖీల్ 47 మంది పేరుతో నమోదు చేయబడింది. వీరు జలమండలి అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా 20 ఎంఎం నల్లా కనెక్షన్ తీసుకున్నారు. విజిలెన్స్ అధికారుల తనిఖీలో బయటపడ్డ ఈ విషయంపై సంబంధిత యజమానులు 48 మంది మీద నాంపల్లి పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదు చేసారు. ఓ అండ్ ఎం డివిజన్-4, హిందీ నగర్ సెక్షన్ పరిధిలో అఘాపురాలో ఇంటి నెం. 5-6-99 ప్రాంగణంలో రెండు 20ఎంఎం అక్రమ నీటి కనెక్షన్లు గుర్తించారు. ఈ భవనం సలాహుద్దీన్ పై విజిలెన్స్ అధికారులు హబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్, హైదరాబాద్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. అధికారుల అనుమతులు లేకుండా అక్రమ నల్లా కనెక్షన్లు తీసుకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జలమండలి అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎవరైనా అక్రమ నల్లా కనెక్షన్లు గుర్తించినా, డొమెస్టిక్ కనెక్షన్ తీసుకుని కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తున్న వారిని గుర్తించినట్లయితే జలమండలి విజిలెన్స్ బృందంకు లేదా 9989998100 నెంబర్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగలరు.

## రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** రాజకీయులకు అతీతంగా సీఎం సహాయ నిధి పంపిణీ చేయడం జరుగుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం నాడు చేవెళ్ల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని చేవెళ్ల, నవాబ్ పేట్, శంకర్ పల్లి, షాబాద్, మొయినాబాద్, మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ.65,67,000/- విలువ 145 మందికి సీఎం సహాయనిధి పంపిణీ చెక్కులు ఎమ్మెల్యే కాలే యాదయ్య లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్గారి జనార్ధన్ రెడ్డి, సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, చేవెళ్ల, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, ముడిమ్యాల సొసైటీ చైర్మన్ లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ గడ్డమిది పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బెగరి రాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి

- టీజీటీజీఐసీ చైర్మన్ నిర్మల, వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



సంగారెడ్డి టౌన్, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) : సంగారెడ్డిలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీకి సంబంధించి వేయి మంది విద్యార్థినులకు సరిపడా హాస్టల్, కళాశాల భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రభుత్వ డిగ్రీ ఉమెన్స్ కళాశాల, హాస్టల్ ను శనివారం టి జి ఐఐ సి కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జగ్గారెడ్డిలు సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ డిగ్రీ కళాశాలలో ఉన్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకు వెళ్తామని విద్యార్థుల కోసం అదనపు గదులను నిర్మించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపుతామని అన్నారు ఒక్కో హాస్టల్ గదిలో 12మంది అమ్మాయిలు ఉండేలా విశాలంగా నిర్మించాలని ,ఒకేసారి వేయి మంది కూర్చొని భోజనం చేసేలా డైనింగ్ హాల్ డిజైన్ ఉండాలి, క్లాస్ రూమ్స్, స్టాఫ్ రూమ్స్, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, ఆడిటోరియం కోసం ప్రతిపాదనలు రెడీ చేయాలి అక్టోబరు 10వరకు ఎస్టిమేషన్లు, డిజైన్లు సిద్ధం చేస్తే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, వివేక్‌ల దృష్టికి తీసుకెళ్తానన్న అన్నారు ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అనురాధ, టిపిసిసి కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, ఆంజనేయులు, ప్రవీణ్, సందీప్ రెడ్డి, శ్రీరామ్, తులసి రామ్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలపై సమిష్టిగా పోరాడాలి

- 26న జరిగే రంగారెడ్డి జిల్లా మహా సభలను విజయవంతం చేయండి
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



**హయత్‌నగర్, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** జర్నలిస్టులంతా ఐక్యతతో సమస్యలపై సమిష్టి పోరాటం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ధ్వంద వైఖరిని ప్రతిఘటించాలని వారు అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ ఎల్బీనగర్ నియోజకవర్గం కమిటీ నూతన కార్యవర్గం శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మామిడి సోమయ్య సంఘం నియమ నిబంధనలు, కార్యాచరణ తదితర అంశాలపై నూతన కార్యవర్గానికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజల పక్షాన నిలిచి సమస్యలపై దృష్టి పెట్టి, పరిష్కారం కోసం కృషి చేయాలని వారు సూచించారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఏ రాజకీయ పార్టీకి, ఏ ఒక్క పత్రికకు అనుబంధం కాదని, పాలకుల పక్షం అంతకన్నా కాదని, ప్రజల, పాత్రికేయుల పక్షం గా ఉంటుందని వారు పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల వారీగా యూనియన్ బలోపేతం చేయడం ద్వారా జర్నలిస్టుల రక్షణకు, హక్కుల సాధనకై పోరాడతామని వారు తెలియజేశారు. ఈనెల 26న జరిగే ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా తృతీయ మహా సభ లలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రతిపాదిత కార్యవర్గ సభ్యుడు సానెం శ్రీనివాస్ గౌడ్, ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు రుద్రాల శ్రీరాములు, ఉపాధ్యక్షులు రషీద్, సహాయ కార్యదర్శులు శ్రీనివాస్ నేత, వెంకట్ రాములు, కోశాధికారి నంబి పర్వతాలు, అడ్వయిజర్ కిరణ్, సభ్యులు గిలకత్తుల శ్రీనివాస్, వేముల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- మంత్రి వివేక్



**వీపనగండ్ల, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** దళిత జర్నలిస్ట్ ఫోరం డిమాండ్స్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలన్నీ పరిష్కారం అయ్యే విధంగా చూస్తారని, కార్మిక శాఖ మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవార దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభలకు మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా సంస్కృతిక శాఖ సారథి చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మేడి రమణ, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, దళిత జర్నలిస్ట్ ఫోరం గౌరవ సలహాదారులు కృష్ణారెడ్డి, ఏ.జి.పి మునగరి కృష్ణ, ఏఐసీసీ నాయకుడు కేతూరి వెంకటేష్, దరువు ఎల్లన్న, ఉస్మానియా యూనివర్సిటీ నాయకుడు ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కరణ్ సింగ్, దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్, రాష్ట్ర నాయకులతో కలిసి, మంత్రి వివేక్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి కాక వెంకటస్వామి ఎంతో అభివృద్ధి చేశారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా తను కూడా దళిత జాతి అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు తను అండగా ఉంటారని ఏ అవసరం ఉన్న తనను సంప్రదించాలని తెలిపారు. వెన్నెల గద్దర్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, నిష్పక్షపాతంగా వార్తలు రాస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే కలం యోధులందరికీ, దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంలో విలేకరుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జర్నలిస్టులను మెమొంటోస్ తో ఘనంగా సత్కరించారు. మంత్రి వివేక్ జర్నలిస్టులకు బ్యాగులను అందజేశారు. జాతీయ అధ్యక్షుడు కాశపోగు జాన్, కమిటీ సభ్యులతో కలిసి ముఖ్య అతిథులను ఘనంగా శాలువా మమెంటోస్ తో ఘనంగా సన్మానించారు. దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు ప్రతి ఒక్కరిని శాలువతో సన్మానించి, మెమొంటో, సర్టిఫికెట్, బ్యాగ్ లను అందజేశారు. కళాకారుల ఆటపాటలు ఎంతో చైతన్యాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం తెలుగు రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్, తెలంగాణ వర్కింగ్ కార్యదర్శి ధనుష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, జగత్ ప్రకాష్, యాదగిరి, కర్రోళ్ల అన్నమ్మ, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, సీనియర్ జర్నలిస్టు వార్త రాములు, కార్యవర్గ సభ్యులు రఘురాజు, యాదగిరి, శ్రీకాంత్, రాయుడు, వివిధ జిల్లాల దళిత జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వాడలో మౌలిక వసతుల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించడానికి తాను ఎల్లవేళలా కృషి చేస్తామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. శనివారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ ఐలా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాస్బుక్ ఫోటో సార్ అంట ఐలా నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గంలోని పారిశ్రామిక వాడల అభివృద్ధికి తన వంతు కృషి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐలా చైర్మన్ పి స్వామి గౌడ్, కార్యదర్శి వి రవీంద్రరావు, సంయుక్త కార్యదర్శి టి సుధాకర్, సభ్యులు వై జగదీష్, ఎం సురేష్, అఖిల్, శివకుమార్ తయాల్, శివా అర్జున్, బదురుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదు

**● వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో బిఆరెస్,నాయకులకు సాంకేతికపరమైన అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి విమర్శించారు. శనివారం హైదరాబాద్ గాంధీ భవన్లో ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయిందని, 16-9-23 మోటర్లు ప్రారంభించామని, ప్రజలంతా చెంబులు బిందెలు బకెట్లతో ఈ నీటిని తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు చేసుకోవాలని, సూచించిన నాయకుల హెలికాప్టర్ హైదరాబాద్ చేరక ముందే మోటర్ బందు పెట్టారని అన్నారు.పాలమూరు రంగారెడ్డి నిర్మాణ విషయంలో పలుమార్లు చర్చకు రావాలని సవాలు విసిరిన, నేటికి మాజీ మంత్రులు గానీ మాజీ ఎమ్మెల్యేలు గానీ ఎవరు స్పందించడం లేదన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం 27 వేల 360కోట్లు ఖర్చు చేసిన ఏ ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో వారి అవగాహనరాహిత్యం ఎలా ఉందంటే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు మొదటి పంపు నిర్మాణాలు



పూర్తికాకముందే చివరి పంపు నిర్మాణానికి టెండర్లు పిలవడం విడ్డూరమన్నారు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం,బడ్జెట్లో పాలమూరు రంగారెడ్డి నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించి స్టేజి 1 స్టేజి 2 స్టేజి 3ల ప్రకారం స్టేజీల వైజ్‌గా పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు. నార్లపూర్ నుంచి ఎదుల రిజర్వాయర్ వరకు 15 లక్షల క్యూసెక్కుల హార్డ్ రాక్ వచ్చిందని ఇందుకు సంబంధించి రూ. 450 కోట్ల రూపాయలు పెండింగ్లో పెట్టారని తెలిపారు.నార్లాపూర్ ఏదుల, వట్టెం, కర్వేనా నిర్మాణాల పై రూ.6,868 కోట్లు ఖర్చు చేసి కేవలం కమిషన్లు దండుకున్నారే తప్ప రైతులకు ల్యాండ్ ఆక్వేవేషన్ డబ్బులు కూడా ఇవ్వలేదన్నారు. అప్పటికి ఇప్పటికీ ఉన్న రేట్లకు పాలమూరు రంగారెడ్డి ప్రస్తుతం పూర్తి కావాలంటే ప్రస్తుత రేట్ల ప్రకారం దాదాపు రూ.65 వేల కోట్లు ఖర్చవుతుందన్నారు.పాలమూరు రంగారెడ్డి, కాళేశ్వరం నిర్మాణాలపై లక్షల కోట్లు ఖర్చు చేసిన ఒక్క ఎకరానికి నీళ్లు రాలేదన్నారు. నేటికీ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారానే గొలుసుకట్టు నీటి ద్వారానే ఆయకట్టుకు నీరందుతుందన్నారు. రెండు కోట్ల 80 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందని,ప్రాజెక్టులపై ఎలాంటి అవగాహన లేని నాయకులు నేడు ప్రజల మధ్యకు వెళ్లి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారని విమర్శించారు. గ్రూప్ -1 అభ్యర్థుల పట్ల నిందారోపణలు చేసిన కేటీఆర్‌పై వనపర్తిలోనే మొట్టమొదటిగా పోలీసులకు ఫిర్యాదు చేశామని,అహర్నిశలు కష్టపడి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.కుటుంబ సభ్యుల్లోనే దయ్యాల పార్టీ అంటూ చెల్లి ఒకపక్క చెబుతున్న బావా బామ్మర్దుల కు అర్థం కావడంలేదని ముందు మీ కుటుంబ కలహాలు తెంచుకొని ప్రజల ముందుకు రావాలని ఆయన సూచించారు.

## పోషకాహారంపై మహిళలు దృష్టి సారించాలి



**చిలప్‌చేడ్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** పోషణ మాసం సందర్భంగా,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా మహిళ సంక్షేమ అధికారి ఆదేశాల అనుసారం మేరకు పోషణ మాసంలో ప్రతి మహిళకి ఎనీమియా చాలెంజ్ గురించి తెలియజేయాలని చెప్పడం జరిగింది. ఎనీ మియా చాలెంజ్ ముఖ్య ఉద్దేశం, వచ్చే సంవత్సరం మహిళా దినోత్సవం నాటికి ప్రతి మహిళ ఆరోగ్య మహిళగా ఉండాలని, ఎవరు కూడా రక్తహీనతతో బాధపడకూడదని చెప్పడం జరిగింది. అందులో భాగంగానే మండలంలో ని గుజరి తండాలో ఆకు కూరల స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది, ఆకు కూరల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, వచ్చిన తల్లులందరికీ ఎనీమియా చాలెంజ్ గురించి వివరించడం జరిగింది. ప్రీస్కూల్ స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోష్ మాత, అంగన్వాడి టీచర్ శాంతా, గర్భిణీ స్త్రీలకు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేసులను తగ్గించడానికి కృషి చేయాలి

**● తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్**

**తూప్రాన్, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** విచారణలో ఉన్న కేసులను తొందరగా పరిష్కరించడానికి కృషి చేయాలని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు ఆగస్టు నెల క్రైమ్ రివ్యూ సమావేశాన్ని సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు మరియు ఎస్‌హెచ్‌ఓలతో నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ నేరాలపై సమీక్ష జరిపి, భవిష్యత్‌లో తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమైన సూచనలు చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ



విచారణలో ఉన్న కేసులు, న్యాయస్థానాల్లో ట్రయల్ పెండింగ్‌లో ఉన్న కేసుల, నాన్ బైలబుల్ వారెంట్లను తగ్గించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరిగా పూర్తి చేయాలని, ఇవి నేరాలను అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న సీఐలు ఎస్‌హెచ్‌ఓలు తమ తమ పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాల పరిస్థితులను వివరించి, డీఎస్పీ సూచనల మేరకు చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బంది నీ అవార్డులతో సత్కరించారు.

# మహాత్మా గాంధీ కలలుగన్న ఆరోగ్య భారతదేశాన్ని నిర్మించాలి

**● అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య**

**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంచగలిగినపుడే జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛమైన, ఆరోగ్య భారతదేశాన్ని నిర్మించగలమని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పేర్కొన్నారు. స్వచ్ఛత హి సేవా - 2025 లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. శనివారం లీడ్ బ్యాంక్ కార్యాలయం, వనపర్తి జిల్లా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉదయం స్థానిక అమ్మ చెరువు ట్యాంక్ బండ్ పరిసరాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన అధికారులు, ప్రజలు, అగ్ని వీర్ శిక్షణ అభ్యర్థులు తదితరులు ప్లాస్టిక్, చెత్త రహిత సమాజాన్ని నిర్మించేందుకు స్వచ్ఛతను పాటిస్తూ, తోటి వారికి సైతం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ముందుకు వెళ్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ట్యాంక్ బండ్ పరిసరాల్లో ఉన్న చెత్త ను శుభ్రం చేసి ప్లాస్టిక్ కవర్లు, చెత్తను ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డును తరలించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లడుతూ గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంచగలిగినపుడే జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛమైన,ఆరోగ్య భారతదేశాన్ని నిర్మించగలమని అన్నారు. పరిసరాల పరిశుభ్రత వల్ల అనారోగ్యం బారిన పడకుండా కాపాడుకోవచ్చు అని చెప్పారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా తగ్గించుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల భూమిలో ప్లాస్టిక్ జరుగకుండా భూమిలో నీటిని ఇంకనివ్వకుండా పర్యావరణాన్ని నాశనం చేస్తుందన్నారు.ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత, చెత్త రహిత సమాజాన్ని నిర్మించేందుకు భాగస్వాములు కావాలన్నారు. అంతేకాకుండా, ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,చెత్తను రోడ్ల పైన, కాలువల్లో కాకుండా తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపాలిటీ వాహనాల్లోనే వేయాలని సూచించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకంపై దృష్టి సారించాలన్నారు.పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వల్ల దోమలు ఈగలు పెరిగి అనేక అనారోగ్య సమస్యలకు కారణాలు అవుతాయని అన్నారు.అనారోగ్యాల వల్ల సంపాదించిన డబ్బులు ఆసుపత్రికి వెచ్చించాల్సి వస్తుందని, అందువల్ల పరిసరాల శు



భ్రత వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పి డి ఆర్ డి ఓ ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జల్, లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్, సహాయ లీడ్ అధికారి సాయి కుమార్, పురపాలక సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**● వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు**

**సిద్ధిపేట బ్యూరో, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రజ పాలనలో భాగంగ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. సిద్ధిపేట జిల్లాలోని నంగునూర్ మండలం నర్మెట్టలో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సందర్శనకు వెళ్తున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును సిద్ధిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మర్యాదాపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావూ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో సిద్ధిపేటలో కాంగ్రెస్ విజయం కోసం కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తప్పెట శంకర్ మార్గ సతీష్ గౌడ్, బొమ్మల యాదగిరి కలిముద్దీన్ పూజల గోపికృష్ణ గయాజుద్దీన్ వహాబ్ అజ్మత్ మైపాల్ రెడ్డి ఎర్ర మహేందర్ చెంది శ్రీనివాస్ చెంగిరెడ్డి శ్రీనివాస్



రెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## హెూంగార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** వర్షాకాలంలో, చలికాలంలో హెూంగార్డ్స్ అధికారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా విధులు నిర్వర్తించేందుకు ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ అందజేస్తున్నామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం జిల్లా పోలీసుకార్యాలయంలో జిల్లాలో పని చేస్తున్న హెూం గార్డుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనిజిల్లా ఎస్పీ రావుల గిరిధర్ , డిజిపి కార్యాలయం నుండి వచ్చిన ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ ను హెూంగార్డ్స్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్స్ పోలీసుశాఖలో అంతర్గత భాగమని,పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో,చలికాలంలో




హెూంగార్డ్సకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా విదుల నిర్వర్తించేందుకు ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి పోలీస్టేషన్లో పోలీసు సిబ్బందితో పాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. హెూంగార్డ్స్ అధికారులు,సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా, తనని సంప్రదించవచ్చని,రాష్ట్ర పోలీసుశాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, సి సి ఎస్ సీఐ, రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్ , హెూం గార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**● స్టేట్ టీచర్స్ యూనియన్ డిమాండ్**

**జడ్చర్ల, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదులలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సర్వీస్‌లో కొనసాగుతున్న ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని స్పష్టం చేశారు. టెట్ పరీక్షను అమలు చేయడం అనవసరమని, ఉపాధ్యాయుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సర్వీస్ రూల్స్‌లో ఉన్న సమస్యలను తొలగించి, రెగ్యులర్ ఎంఈఓ నులు, డైట్ లెక్చరర్స్ పోస్టులను ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విధంగా చేస్తే సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తాహేర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలు కూడా తక్షణమే పరిష్కారం కావాలని ప్రభుత్వాన్ని కోరారు. పీఆర్సీ, డీఏలను వెంటనే



ప్రకటించి ఉపాధ్యాయులకు ఆర్థిక భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే, ఉద్యమ బాట పెట్టాల్సి వస్తుందని అన్నారు. సంఘ బాధ్యులు శశిధర్, శరణప్ప, మల్లికార్జున్ షహీనా పర్వీన్, ప్రధానోపాధ్యాయులు మల్లయ్య, నార్య నాయక్, శ్రీనివాసులు, ఆంజనేయులు, గోవర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల డిప్యూటేషన్‌ను వెంటనే రద్దు చేయాలి

**చేర్యాల, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** ఆకునూరు ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయుల డిప్యూటేషన్ ను వెంటనే రద్దు చేయాలని ఏఏపీసీ సభ్యుడు అందె అశోక్ విద్యాశాఖ అధికారులను కోరారు. శనివారం స్థానిక ఎంపీపీఎస్ ఆకునూరు పాఠశాలలో హెచ్ఎం మేడిచెల్మి అయోధ్య అధ్యక్షతన జరిగిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో తల్లిదండ్రులు అందరు కలిసి ఇద్దరు ఉపాధ్యాయుల డిప్యూటేషన్ రద్దు చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అత్యధిక విద్యార్థులు కలిగిన మొట్ట మొదటి పాఠశాలగా 141 మంది విద్యార్థులు ఉండగా 7 తరగతులకు గాను ఏడుగురు ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. గత కొన్ని నెలల క్రితం ఇద్దరు ఉపాధ్యాయులను కాశగుడిసెల గ్రామానికి డిప్యూటేషన్ వేశారు. ఇటీవల ఉపాధ్యాయుల పదోన్నతిలో భాగంగా మరో ఇద్దరు ఉపాధ్యాయులు పదోన్నతిపై వెళ్ళారు. నలుగురు ఉపాధ్యాయులు ఒకేసారి వెళ్లడంతో మిగిలిన ఐదుగురు ఉపాధ్యాయులు మాత్రమే ఉండడం వల్ల విద్యార్థులకు సరిగా న్యాయం చేయలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పాఠశాల నుండి కాశగుడిసెల పాఠశాలకు పంపిన ఇద్దరి ఉపాధ్యాయుల డిప్యూటేషన్ ను తక్షణమే రద్దుచేసి తిరిగి ఆకునూరు ఎంపీపీఎస్ పాఠశాలలో



కొనసాగే విధంగా చేయాలని తీర్మాణం చేశారు. ఈ విషయంలో చేర్యాల ఎంఈఓ స్పందించి పాఠశాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగిళ్ల శ్యాంసుందర్ రెడ్డి, ఉప్పల ప్రేమ్ కుమార్, దాసరి సమ్మయ్య, సరోజినీ దేవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాలెం డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**● పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణలోనే ఉంది**

**● కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు**

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాలలో శనివారం జాతీయ సేవా పథకం యూనిట్-1, యూనిట్-2, ఐక్యూఏసి విభాగాలు సంయుక్తంగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మ సంబరాలను జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సంబరాల్లో బతుకమ్మను పూజించి అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు బతుకమ్మలను ఆడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు మాట్లాడుతూ పువ్వులను పూజించే సాంస్కృతి



తెలంగాణలోనే ఉందని దేశంలోని మట్టిని, నీళ్లను, గురువులను పూజించే పురాతనమైన సంస్కారం మనదని దానిని కాపాడుకోవాల్సిన అవసరం చాలా ఉందన్నారు.బతుకును గురించి, జీవన విధానాన్ని తెలియజేసే పండగనే ఈ బతుకమ్మ పండుగ అన్నారు. బతుకమ్మలను తయారు చేసిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా ప్రిన్సిపల్ చేతుల మీదుగా మొదటి ద్వితీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమానంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ సంబరాలలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుష్మ, లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 అధికారి డాక్టర్ నాగరాజు, యూనిట్-2 అధికారి శివ దొడ్ల, అధ్యాపకులు డాక్టర్ రాధాకుమారి, డాక్టర్ స్వప్న, వెంకటేష్, నాగలింగం, ప్రవళిత, మనోజ్ కుమార్, యాదగిరి, మహేశ్వర్ జి, ప్రకాష్ బాబు, రాములు, సీనియర్ అసిస్టెంట్ కవిత, జూనియర్ అసిస్టెంట్లు కురుమయ్య, అక్బర్, రికార్డ్ అసిస్టెంట్ బాలస్వామి, కురుమయ్య, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టేది బతుకమ్మ



**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేసే విధంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించినట్లు మండల విద్యాధికారి పుష్ప వేణి, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వాణికుమారి, దీప్లా రాథోడ్ తెలిపారు. శనివారం ఆయా పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. తొమ్మిది రోజులపాటు నిర్వహించే బతుకమ్మ వేడుకల విషయం విద్యార్థులందరూ తెలుసుకోవాలని బతుకమ్మ సంబరాలు నిర్వహించినట్లు తెలిపారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

# నియోజకవర్గ అభివృద్ధే నా ఎజెండా

- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కొంత మంది కళ్ళకు కనిపించడం
- వ్యక్తి గత విమర్శలతో నీచ స్థాయికి దిగజారుతున్నారు
- సంస్కారహీనంగా మాట్లాడే మాటలను ప్రజలు హర్షించరు



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** నియోజకవర్గ అభివృద్ధే నా ఏజెండ అని రాజకీయాల కు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలందరూ కలసిరావాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రాలలోని రైతు వేదికలలో ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కొంత మంది రాజకీయంగా మాట్లాడకుండా వ్యక్తి గత విమర్శలు చేస్తూ అత్యంత నీచ స్థాయికి దిగజారి మాట్లాడుతు న్నారని విమర్శించారు. అలాంటి వారి వల్ల ప్రస్తుత రాజకీయాలు భ్రష్టు పడుతున్నాయని అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో 100పడకల అస్పత్రి నిర్మాణం జరగడం లేదా,ఇంటిగ్రెటెడ్ రెవెన్యూ డివిజన్ ఆఫీస్ నిర్మాణం జరగడంలేదా,ఘనపూర్ నుండి నవాబ్ పేట ప్రధాన కాలువ సిసి లైనింగ్ పనులు జరగడం లేదా, గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్లనిర్మాణం జరగడం లేదా, గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం జరగడం లేదా, ఇవేవి వారి కళ్ళకు కనిపించడం లేదని ఆరోపించారు. నేను తప్పుడు పనులు చేయనని ఎవరి దగ్గరతల వంచనని స్పష్టం చేశారు. మళ్ళీ ఎమ్మెల్యే గా పోటీ చేసేది లేదని నాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్ర మేనని అన్నారు. రాజకీయాలకు అతీతంగా నియోజ కవర్గ అభివృద్ధికి కలిసిరావాలని కోరారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి, నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని వెల్లడించారు. 21నెలలోనే 1026కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చానని, ఆ అభివృద్ధి పనుల వివరాలను ప్రజల ముందు పెట్టాన ని అందులో ఏ ఒక్కటి తప్పని నిరూపించిన దానికి పూర్తి బాధ్యత నాదేనాని తెలిపారు. ఈ 1026కోట్ల అభివృద్ధినిధులు కేవలం జనవరి2024 నుండి ఇప్పటి వరకు మంజూరు అయినవి మాత్రమేనని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారు లు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో అడుగడుగునా అవినీతి

- కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఇంజనీర్‌లా వ్యవహరించిన నాయకుడెవరో తెలియదా?
- అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్, బిజెపి లు విషం చిమ్ముతున్నాయి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** 10 ఏళ్ల పాలనలో అడుగడుగునా అవినీతికి పాల్పడింది బీఆర్ఎస్ కాదా?, కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఇంజనీర్ తరహాలో వ్యవహరించిన నాయకుడెవరో తెలియదా అంటూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బీఆర్ఎస్ పార్టీ ని ఉద్దేశించి విమర్శలు చేశారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ గ్రామాల బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. అంచెలంచెలుగా అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు నడిపిస్తూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించడంతోపాటు, విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు పాటుపడుతున్నారని తెలియజేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో గతంలో కంటే మెరుగైన సేవలు అందుతున్నాయని, అందుకు నిదర్శనంగా రికార్డులే చెబుతున్నాయని తెలియజేశారు. పేద రోగుల కోసం ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచడంతోపాటు, కడు దయనియ పరిస్థితిలో ఉన్న రోగులకు ముందస్తుగా సీఎం రిలీఫ్ ఫండ్ నుండి డబ్బులు మంజూరు ఇప్పించడం జరుగుతుందని చెప్పారు. కార్యాలయాల్లో ఎలాంటి పైరవీలకు తావు లేకుండా పార్టీలకతీతంగా కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ తో పాటు మరిన్ని పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ఉన్నత వర్గాలు తినే అన్నం నిరుపేదలకు అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. అదేవిధంగా 200 యూనిట్ల లోపు ఉన్న పేదలకు ఉచిత విద్యుత్తు అందించడం, నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పించడం జరుగుతుందన్నారు. మహిళల సౌకర్యార్థం ఉచిత బస్సును ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి పాటుపడడం జరుగుతుందని, వాటితో పాటు అనేక రకాల ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా మహిళలు బలోపేతం కావాలని ప్రభుత్వం యోచిస్తుందన్నారు. పూరి గుడిసెల్లో నివసించే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, వాటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. తొందరలోమరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రైతులకు రుణమాఫీ చేసి ప్రభుత్వం వారికి అండగా నిలిచిందన్నారు. తన వంతుగా ముఖ్యమంత్రి, మంత్రులను కలుస్తూ భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, రానున్న రోజుల్లో రాష్ట్రంలోనే భూపాలపల్లిని ముందువరుసలో ఉంచేందుకు కృషి చేస్తానన్నారు. భూపాలపల్లికి బైపాస్ రోడ్డు మంజూరు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. రేగొండ మండలంలోని కొడవటంచ దేవాలయ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని, రోడ్ల అభివృద్ధికి చెరువుల మరమ్మతులకు కృషి చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో మరిన్ని రోడ్ల కు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. మోరంచవాగు నీటిని వినియోగంలోకి తెచ్చి రైతులకు ఉపయోగపడేలా కృషి చేస్తానన్నారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనపరచుకొని ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుతోపాటు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అంచెలంచెలుగా అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం తాను కృషి చేస్తుంటే బీఆర్ఎస్, బిజెపి పార్టీలు ఓర్వలేక విషం చిమ్ముతున్నారని విమర్శించారు. నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి, శాయంపేట మండలాలకు గత పాలకులు అంబులెన్స్ మంజూరు చేయకపోతే తాను రెండు మండలాలకు అంబులెన్సులు మంజూరు చేయించి, ఆయా మండలాలకు సేవలు అందేలా కృషి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గోరి కొత్తపల్లి, టేకుమట్ల కొత్త మండలాల్లో వివిధ కార్యాలయాల ఏర్పాటుకు కృషి చేసి, మెరుగైన పాలన అందించేలా పాటుపడుతున్నట్లు చెప్పారు. గత పాలకులు కాళేశ్వరంలో ప్రాజెక్టులు నిర్మించినా, భూపాలపల్లి జిల్లాలో ఒక్క ఎకరానికి కూడా సాగునీరు అందించిన దాఖలాలు లేవన్నారు. అనేక వాగ్దానాలు చేసి విస్మరించి పాలన సాగించిన బీఆర్ఎస్ నేతలు, అడుగడుగునా అవినీతికి పాల్పడ్డారని, కాళేశ్వరం ప్రాజెక్టులో ఇంజనీర్ లా వ్యవహరించి అవకతవకలకు పాల్పడడం జరిగిందని ఆయన బీఆర్ఎస్ ను ఉద్దేశించి విమర్శనాస్త్రాలు సంధించాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లూరి మధు, ముంజాల రవీందర్, సుంకర రామచంద్రరావు, తోట రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలు అమర్చి వ్యక్తి ప్రాణాలను బలిగొన్న నిందితుల అరెస్ట్

**కాళేశ్వరం, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) :** భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు గత సంవత్సరం మే 31న బల్లాపూర్ అడవి శివారులో విద్యుత్ తీగలు అమర్చగా మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలానికి చెందిన ప్రవీణ్ అనే వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటనలో నిందితులను శనివారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు కాటారం డిఎస్పి సూర్యనారాయణ, మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు కాళేశ్వరం పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. మద్దులపల్లి గ్రామానికి చెందిన చకినారపు సంతోష్, వేల్పుల నాగరాజు, కోరల శేఖర్, చకినారపు బాపు, వేల్పుల సురేష్, చకినారపు శ్రీనివాస్ అనే ఆరుగురు వ్యక్తులు గత కొన్ని సంవత్సరాలుగా అడవిలో విద్యుత్ తీగలు అమర్చి జంతువులను చంపి వాటి మాంసం అమ్ముతున్నట్లు గుర్తించారు. వీరు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి గత సంవత్సరం ఒక వ్యక్తి మృతి చెందాడు. దీంతో స్థానిక పోలీసులు ఎస్ఐ తమాషా రెడ్డి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి విచారణ చేపట్టి సదరు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు.

# పూల వ్యర్థాలతో కంపోస్ట్ తయారీ చేసేలా చర్యలు

- పెట్ పార్క్,బాల సముద్రం మార్కెట్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి సందర్శన



**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 20(జనంసాక్షి):** పూల వ్యర్థాలతో కంపోస్ట్ తయారీ చేసేలా చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.శనివారం హన్మకొండ పరిధి బాలసముద్రం లోని పెట్ పార్క్ తో పాటు మార్కెట్ ప్రాంతం లో కమిషనర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్థవంతం చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ కమర్షియల్ చెత్త సేకరణ వాహనాలకు టైం షెడ్యూల్ ను ఏర్పాటు చేసి సూచించిన సమయానికి వాహనాలు వచ్చి చెత్తను సేకరించే విధంగా స్ట్రీమ్ లైన్ చేయాలని వీధి వ్యాపారులు వ్యాపారాలు చేసుకొని వెళ్లి పోయే క్రమంలో పొగైన చెత్త వ్యర్థాలను అలాగే వదిలి వెళ్ళిపోకుండా గార్బేజ్ లో వేసే వెళ్ళే విధంగా చర్యలు చేపట్టాలని డ్రైన్ ల నుండి తొలగించిన వ్యర్థాలను 24 గం.లోగా తొలగించాలని బతుకమ్మ పండుగ సందర్భంగా పెద్ద మొత్తంలో పూలను వినియోగిస్తారని మిగిలి పోయిన పూల వ్యర్థాలను సేకరించడం కోసం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి సేకరించి అట్టి ఉత్పత్తులతో కంపోస్టు ఎరువు తయారు చేసేలా చూడాలని బాలసముద్రం మార్కెట్ లో ఉత్పతి అయ్యే కూరగాయల వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని మార్కెట్ పక్కన గల రోడ్డు సమస్య గురించి టౌన్ ప్లానింగ్ అధికారులు రిపోర్ట్ అందజేయాలని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా. రాజారెడ్డి, వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో బతుకమ్మ ఏర్పాట్లు చేయాలి

- బతుకమ్మ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** హనుమకొండ చారిత్రక వేయి స్తంభాల ఆలయం వద్ద రాష్ట్రస్థాయి బతుకమ్మ వేడుకల ప్రారంభోత్సవ ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద చేస్తున్న ఏర్పాట్లను మున్సిపల్, పోలీస్, విద్యుత్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డిసిపి షేక్ సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి వివిధ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేసి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుద్దీపాలను అమర్చాలని, తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. బతుకమ్మ ఉత్సవంలో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొంటారు కాబట్టి మహిళా పోలీసులు ఎక్కువ సంఖ్యలో బందోబస్తులో ఉండాపాల్గొన్నారఈ సందర్భంగా హనుమకొండ ఏసీపీ నరసింహారావు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రామప్పను సందర్శించిన 30 దేశాల మీడియా ప్రతినిధులు

**ములుగు/వెంకటాపూర్,సెప్టెంబర్ 20(జనం సాక్షి):** రామప్ప సందర్శించిన విదేశీయులు ఎంసిహెచ్ఆర్డి లో శిక్షణ కోసం వచ్చిన 30 మంది విదేశీయులు రామప్ప సందర్శన మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప ఆలయాన్ని శనివారం హైదరాబాద్ లోని మానవ వనరుల అభివృద్ధి సంస్థ లో శిక్షణ పోందుతున్న మీడియా ప్రతినిధులు, అధికారులు శిక్షణలో భాగంగా ఇరాక్, పాలస్తీనా, అర్మేనియా, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్, శ్రీలంక, వియత్నాం, థాయిలాండ్, ఈజిప్ట్, దక్షిణ సూడాన్, జిబౌటి, ఉగాండా, టాంజానియా, కెన్యా, కోట్ డి'ఐవోయిర్, గాంబియా, లైబీరియా, ఘనా, మొజాంబిక్, జాంబియా, నమీబియా, మారిషస్, క్యూబా, డొమినికన్ రిపబ్లిక్, సురినామ్ నుండి 25 దేశాల నుండి 30 మంది మీడియా ప్రతినిధులు, అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీశ్ శర్మ,ఉమా శంకర్ లు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయ చరిత్ర శిల్పకళ ప్రాశస్త్యం, విశిష్టత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. అనంతరం రామప్ప చెరువు ను సందర్శించారు. వారి వెంట ఎంసీహెచ్ ఆర్డీ అధికారులు సురేష్,రాకేష్,ట్రైనీ ఎస్సై, ఏఎస్సై సాంబరావు, పోలీస్, రెవెన్యూ, దేవాదాయ, టూరిజం, పురావస్తు శాఖల సిబ్బంది ఉన్నారు.

# శ్రీ భద్రకాళి శరన్నవరాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు

- ఈనెల 22 నుండి వచ్చే నెల 3 వరకు ఉత్సవాలు
- విలేకరుల సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు, ఈవో వెల్లడి




**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళి దేవాలయంలో ఈనెల 22 నుండి వచ్చేనెల 3 వరకు శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఈవో రామల సునీత వెల్లడించారు .ఈ మేరకు శనివారం ఆలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22న భేరి పూజ వచారోహణము కలశ స్థాపన నవరాత్ర వ్రతారంభం ఉంటుందని, 23న అన్నపూర్ణ అలంకారము 24న గాయత్రి అలంకారము 25న మహాలక్ష్మి అలంకారము 25న శ్రీ రాజరాజేశ్వరి దేవి లలిత మహా త్రిపుర త్రిపుర సుందరి దేవి అలంకారం 27న భువనేశ్వరి అలంకారము 28న భవాని అలంకారం రథోత్సవం ఉంటాయని తెలిపారు.అలాగే 29న సోమవారం మూలా నక్షత్రం పుస్తక రూపిని సరస్వతి పూజ 30వ తేదీన మహాష్టమి దుర్గాష్టమి శ్రీ భద్రకాళి అమ్మవారి బ్రహ్మోత్సవము సద్దుల బతుకమ్మ పండుగ మహా రాత్రి హవనము జాగరణ కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. అదేవిధంగా అక్టోబర్ 1న మహానవమి ఊస్మాండబలి పూర్ణాహుతి కార్యక్రమాలతో పాటు 2 తేదీన గురువారం విజయదశమి దసరా పండుగ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.అదేవిధంగా 3తేదీ శుక్రవారం శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు, ఈవో పేర్కొన్నారు.. లక్షలాదిగా వచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో ఆలయంలో అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు తోనోపునురి రి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి,ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోత్కూరి మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ ,ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసరావు, ఎస్ శ్రీధర్ రావు ,భోగా శ్రీనివాసరావు ,పార్నంది నరసింహామూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన భవ్య శ్రీకి ఘన సన్మానం

**గణపురం, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** ప్రొబెల్ మోడల్ హై స్కూల్ లో విద్యనుఅభ్యసించి ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన బొల్లి భవ్య శ్రీని శనివారం పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. గణపురం మండల కేంద్రానికి చెందిన బొల్లి బాబు ప్రేమలతల కుమార్తె బొల్లి భవ్య శ్రీ మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ హైస్కూల్లో 10వ తరగతి వరకు చదివి అనంతరం విద్వాన్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తిచేసుకుని ఎంబిబిఎస్ ఆసిఫాబాద్ లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు పేరెంట్స్ పాల్గొని విద్యార్థినికి ఘనంగా శాలువాతో సన్మానించి మేమెంటో అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ పాఠశాల కరెస్పాండెంట్ పబ్బ శంకర్ గౌడ్, డైరెక్టర్లు ల్యాదల్ల యాదగిరి గౌడ్, సుంకరి జగన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం భవ్యశ్రీని అభినందించారు.

# లంబాడీలు ఈ దేశానికి మూలవాసులు

- 28న చలో మానుకోట
- లంబాడిల జెఏసీ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ అజ్మీరా వెంకట్ నాయక్



**గూడూరు,సెప్టెంబర్ 20(జనంసాక్షి):** లంబాడీలు వలస వాదులు కాదు, ఈ దేశానికి ములవాసులని, చలో మానుకోట లంబాడీల ఆత్మగౌరవ సభ ర్యాలీ సభను విజయవంతం చేయాలని లంబాడీ బంజారాలకు లంబాడీల జేఏసీ జిల్లా కో-కన్వీనర్ అజ్మీరా వెంకట్ నాయక్ పిలుపునిచ్చారు.శనివారం గూడూరు మండల కేంద్రంలో లంబాడీల ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైనారు.ఈసందర్భంగా అజ్మీరా వెంకట్ నాయక్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందే లంబాడీలకు ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉన్నదని, అప్పటి బ్రిటిష్,నిజాం పాలన కాలంలోనే లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడి ఉన్నారని, లంబాడీల చరిత్ర తెలియని కొంతమంది లంబాడీల వ్యతిరేక శక్తులు వారి వ్యక్తిగత స్వార్థం కోసం వారి యొక్క రాజకీయ లబ్ది కోసం ఉద్దేశపూర్వకంగానే లంబాడీలపై దుశ్రప్రచారం చేస్తు లంబాడీల ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్నారు. అన్నదమ్ములు లాగా కలిసిమెలిసి ఉన్న లంబాడి, ఆదివాసి గిరిజన సోదరుల మధ్యలో చిచ్చుపెట్టి,లేని పోనీ వైరం సృష్టిస్తున్నారని అన్నారు.వారి కుట్రలను తిప్పి కొట్టడానికి, లంబాడీల జీవన విధానాని,లంబాడీల చరిత్రను గిరిజన ఆదివాసి సోదరులతో పాటు యావత్ సమాజానికి, కేంద్ర,రాష్ట్ర,ప్రభుత్వాలకు తెలియజేసే విధంగా పోరాటాల గడ్డ అయిన మానుకోటలో ఈనెల 28వ తేదీన వేల మందితో శాంతియుత ర్యాలీ,మరియు సభను ఏర్పాటు చేయబోతున్నామని, ఈ సభకు గూడూరు మండలంలో ఉన్న ప్రతి తండా నుండి లంబాడీలు రాజకీయ పార్టీలకు అతీతంగా,వివిధ సంఘాలకు అతీతంగా,స్వచ్ఛందంగా కదం తొక్కుతూ తండోపతండాలుగా మానుకోటకు తరలివచ్చి,ఈ సభను విజయవంతం చేసి లంబాడీల ఐక్యతను చాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్,జేఏసీ నాయకులు భానోతు భాస్కర్ నాయక్,తేజావత్ మంగు నాయక్,భూక్యా సమ్ములల్ నాయక్, బాధవత్ ప్రదీప్ నాయక్,పంతుల్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం మహిళల రాస్తారోకో!

- ఎంపీడీవో, ఎంబి అధికారులకు వినతి



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** తమకు మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీరును రోజు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ మహిళలు రోడ్ ఎక్కారు. శనివారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని కాగజ్ నగర్‌ఆసిఫాబాద్ ప్రధాన రహదారిపై మహిళలు బిందెలతో నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో పెంచారు. దీంతో కొద్దిసేపు వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎంపీడీవో కోట ప్రసాద్, కాగజ్ నగర్ రూరల్ సీఐ కుమారస్వామి, మిషన్ భగీరథ డి.ఈ పృథ్వీరాజ్ అక్కడికి చేరుకొని మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కోట ప్రసాద్ గారికి స్పష్టమైన హామీ ఇచ్చారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరిపడా చేస్తామని తెలిపారు. అదేవిధంగా మిషన్ భగీరథ పథకం ద్వారా కూడా వెంటనే మంచినీరు సరఫరా చేస్తా మని వారికి హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు. అనంతరం ఎంపీడీవో కోట ప్రసాద్ , ఇతర అధికారులకు మహిళలు వినతి పత్రం వేశారు

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
21 సెప్టెంబర్ 2025

# ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు

**చింతకాని, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** చింతకాని మండల పరిధిలోని చిన్నమండవ ఇసుక రాంప్ నుండి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై అధికారులు దృష్టి సారించారు. పోలీసులు, రెవిన్యూ విభాగం సంయుక్తంగా చర్యలు ప్రారంభించడంతో, ఇంతకాలం ఇసుక దందా నిర్వహించి కోట్ల రూపాయలు సంపాదించిన 15 మందితో గల ముఠా కంటిమీద కునుకు లేకుండా పోయింది.



### జనం సాక్షి వరస కథనాలతో అధికారుల కదలిక

'జనం సాక్షి' పత్రికలో వరుస కథనాలు వెలువడడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటివరకు నిర్లక్ష్యంగా సాగిన ఇసుక రవాణాపై కంటి మీద కునుకు లేకుండా పర్యవేక్షణ మొదలుపెట్టారు. ప్రతి రోజూ 'జనం సాక్షి' పత్రికలో ఏయే కొత్త కథనం వస్తుందేమోనన్న ఆసక్తితో అధికారులు నెలకొంది.

### రికార్డులు పరిశీలనలో..

గత మూడు నెలలుగా మండలంలోని అనేక గ్రామాల్లోని ఇందిరమ్మ ఇళ్లకు ఎంత ఇసుక రవాణా జరిగిందన్న లెక్కలను అధికారులు సేకరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నమండవ రాంప్ నుండి ఇతర ప్రాంతాలకు పెద్ద మొత్తంలో ఇసుక తరలింపులు జరిగినట్లు పోలీసులు, రెవిన్యూ అధికారులు నిర్వహించిన ప్రాథమిక విచారణలో తేలినట్లు సమాచారం.

### కూపన్లతోనే సరఫరా

ఇకపై చిన్నమండవ రాంప్ వద్ద భద్రతను కట్టుదిట్టం చేస్తున్నట్లు చింతకాని తహసీల్దార్ బాబ్జి ప్రసాద్ వెల్లడించారు. అదనపు పోలీసులు, రెవిన్యూ సిబ్బందిని మోహరించి అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కూపన్లు కలిగిన లబ్ధిదారులకే ఇసుక సరఫరా చేస్తామని, ఎటువంటి అదనపు వసూళ్లకు తావు ఇవ్వబోమని ఆయన స్పష్టం చేశారు. ఇంత జరిగిన తీరు మారలేదు.

చిన్నమండవ ఇసుక రాంప్ వద్ద అధికారులు నిఘా ఉంచినప్పటికీ అక్రమాలు ఆగడం లేదు. ట్రాక్టర్లలో ఇసుక నింపే సమయంలో కూలీలు ప్రతి ట్రాక్టర్‌పై1000/- రూపాయల చొప్పున వసూలు చేసినట్లు సమాచారం.

అధికారుల పర్యవేక్షణ ఉన్నప్పటికీ ఇలాంటి వసూళ్లు కొనసాగుతుండడం స్థానికుల్లో ఆగ్రహం రేపుతోంది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ "ఇప్పటికైనా అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలి అని, కూలీలు ప్రతి ట్రాక్టర్‌పై1000/- రూపాయల చొప్పున వసూలు అరికట్టి కూలి రేటును తగ్గించాలని లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇసుక సరఫరా చేయాలి" అని కోరుతున్నారు.

### కేసులు నమోదు

ఇప్పటికే అక్రమ వసూళ్లకు పాల్పడిన వ్యక్తులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు నమోదయ్యాయని, సంబంధితులపై కేసులు కూడా నమోదు చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. అక్రమ రవాణా, అనధికార వసూళ్లపై ఇకపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

## ప్రకృతిని దైవంగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ

- శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్గొండ బ్యూరో, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** ప్రకృతిని దైవంగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన తెలంగాణ రాష్ట్ర అడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని, ప్రకృతినే దైవంగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను ఆటపాటలతో, ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని, ప్రజల జీవితాల్లో బతుకమ్మ పండుగ వెలుగులు నింపాలని గుత్తా ఆకాంక్షించారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

- మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.ఆదివారం పితృ అమావాస్యతో ప్రారంభమయ్యే బతుకమ్మ ఉత్సవాలతో పాటు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఐక్యతతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ తెలంగాణ ఉద్యమంతో ఖండాంతరాలకు విస్తరించిందని తెలిపారు.పోరాడి సాధించిన తెలంగాణలో బతుకమ్మను అధికారికంగా నిర్వహించుకునేలా చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.ఆనాటి నుంచే బతుకమ్మ పర్వదినాన్ని అధికారికంగా జరుపుకుంటున్నామని అన్నారు.అందులో భాగంగానే ప్రతి బతుకమ్మ పండుగకు రాష్ట్రవ్యాప్తంగా ఆడపడుచులకు పెద్దన్నగా బతుకమ్మ కానుకగా చీరలు పంపిణీ చేసి తెలంగాణ మహిళల పట్ల కేసీఆర్ కు ఉన్న ఆదరాభిమానాలను చాటుకున్నారన్న విషయాన్ని గుర్తు చేశారు.కేసీఆర్ హయాంలో ప్రతీ ఏడాది ఆడపడుచులందరికీ బతుకమ్మ చీరలు అందించామన్నారు. ఆడపడుచులకు ఇచ్చే చీరల్లో కూడా నిర్లక్ష్యం సరికాదన్నారు.పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ బతుకమ్మ, దేవీ శరన్నవరాత్రోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి



**మాడ్గులపల్లి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు శుచి శుభ్రతతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలోని వేములపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థులతో మాట్లాడి వసతులు తగల విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఆదివారం నుండి పాఠశాలలకు దసరా సెలవులు ఇచ్చినందున విద్యార్థులను తీసుకువెళ్లేందుకు తల్లిదండ్రులు పాఠశాలకు రావడంతో జిల్లా కలెక్టర్ విద్యార్థినుల తల్లిదండ్రు లతో మాట్లాడారు. పాఠశాలలో భోజనం, చదువు ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు .మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి వసంత కుమారి కి సూచించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల తహశీల్దార్ హేమలత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి దండ జితేందర్ రెడ్డి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కుక్కడ ప్రత్యేక అధికారి వసంతకుమారి తో పాటు కేజీబీవీ సిబ్బంది విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మోడర్న్ మెడిసిన్ కేంద్రాలపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తనిఖీలు

- నకిలీ డాక్టర్ల గుర్తింపు



**హాలియా, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ లలయ్య కుమార్, ఛైర్మన్ డా. కె. మహేష్ కుమార్ ల ఆదేశాల మేరకు కౌన్సిల్ వైస్ ఛైర్మన్ డా. శ్రీనివాస్ గుండగాని, డా. శ్రీకాంత్ వర్మ కలిసి నల్గొండ జిల్లా హాలియా, నిడమనూరు మండలాలలో నకిలీ డాక్టర్లు, ఆర్ ఎం పీ, పీ ఎం పీ లు అక్రమంగా ఆధునిక వైద్య పద్ధతులు (మోడర్న్ మెడిసిన్) ప్రాక్టీస్ చేస్తున్న కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్, పెయిన్ కిల్లర్ ఇంజెక్షన్లు రోగులకు అవివేకంగా వాడుతున్నట్లు గుర్తించారు. ఇది ఎన్ ఎం సీ చట్టం, తెలంగాణ మెడికల్ ప్రాక్టిషనర్స్ రిజిస్ట్రేషన్ చట్టాలకు విరుద్ధం అని అధికారులు తెలిపారు. స్టార్ క్లినిక్ సయ్యద్ బాబు (పిల్లల రోగులకు చికిత్స), బహదూర్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ బహదూర్, దాసు ఫస్ట్ ఎయిడ్ సెంటర్ దాసు (ల్యాబ్ టెక్నీషియన్), శ్రీదేవి (జీఎన్ఎం నర్సు), వెంకట్ పద్మ క్లినిక్ పాండురంగ నాయక్‌లు, నిడమనూరు మండలంలో శ్రీలక్ష్మి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ యెలిజల కశయ్య, సాంధ్య డయగ్నస్టిక్ సెంటర్ స్వాతి ( జీ ఎన్ ఎం నర్సు, వైద్యం, శివ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ బాలకృష్ణలు పట్టుబడినట్లు తెలిపారు. వారిపై ఎన్ ఎం సీ చట్టం, టీ ఎం పీ ఆర్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయబడుతున్నాయని, కోర్టు వీరిని 1 సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.5 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. ఎన్ఎంసీ చట్టం ప్రకారం మాత్రమే ఎం బీ బీ ఎస్ లేదా అంతకంటే ఉన్నతమైన డిగ్రీ కలిగి తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ పొందిన వైద్యులు మాత్రమే ఆధునిక వైద్యం/అల్లోపతి చికిత్స చేయడానికి అర్హులని, ఆర్ ఎం పీ, పీ ఎం పీ లులు డాక్టర్లు కాదని, వారు ఎలాంటి ఇంజెక్షన్లు, సలైన్‌లు ఇవ్వడం లేదా మందులు వ్రాయడం చట్టవిరుద్ధమని కౌన్సిల్ హెచ్చరిస్తోందని గుర్తు చేశారు. నకిలీ డాక్టర్ల చేత (ఆర్ ఎం పి /పీఎంపి )చికిత్స తీసుకోవడం వల్ల తీవ్రమైన ప్రాణాపాయం, ఆరోగ్య సంక్లిష్టతలు కలుగుతాయని, యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్, పెయిన్ కిల్లర్లను శాస్త్రీయ పరంగా క్వాలిఫైడ్ డాక్టర్ల సలహా లేకుండా వాడటం వలన తీవ్రమైన దుష్ప్రభావాలు తలెత్తే ప్రమాదం ఉంది అని ఎక్కడైనా నకిలీ వైద్యులు అక్రమంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిసిన వెంటనే 91543 82727 అనే నంబర్ కు సమాచారం అందించాలని డా. జి. శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అంగన్వాడీలు, ప్రాథమిక పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించాలి

- నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**వేములపల్లి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యులు తప్పనిసరితమపరిధిలోనిఅంగన్వాడీలు,ప్రాథమిక పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆదేశించారు. శనివారం ఆమె వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యులు ఆర్ బి ఎస్ కే బృందాలతో కలిసి అంగన్వాడీలు, పాఠశాలల విద్యార్థుల ఆరోగ్య పరీక్షలకు వెళ్లిన సందర్భంగా మెరుగైన చికిత్స కోసం విద్యార్థులను పై ఆసుపత్రులకు రెఫరల్ చేయవలసి వస్తే ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులకు పంపించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలన్నింటిని రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు.ఆర్ బి ఎస్ కే బృందాలు విద్యార్థులకు నిర్వహించే ఆరోగ్య పరీక్షలలో భాగంగా ప్రభుత్వం ద్వారా జారీ చేసిన ప్రొఫార్మాలు, నివేదికలలో అన్ని విషయాలు పొందుపరచాలని ఆమె అన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వైరల్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన విద్యార్థులను నిరంతరం పరీక్షిస్తూ విద్యార్థులు పూర్తిగా కోలుకునే కోలుకునే విధంగా చికిత్స అందించా. లన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ హేమలత , మండల పరిషత్ అభివృద్ధి అధికారి దండ జితేందర్ రెడ్డి, డాక్టర్ కేస రవి, ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుచరిత, తదితరులు పాల్గొన్నారు.

## నివాస గృహాల మధ్య ప్రమాదకరంగా నేలభావి

- విష జ్వరాలు పలు రకాల రుగ్మతలతో అల్లాడుతున్న ప్రజలు



**కల్లూరు, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లంకి ఎస్టేట్ ఏరియా లో నివాస గృహాలకు సమీపాన రైస్ మిల్లుల వెనుక ప్రాంతంలో నేల బావి ప్రమాదకరంగా మారింది. చెత్తాచెదారం ప్లాస్టిక్ వ్యర్థాలతో వర్షపు మురుగునీటి నిల్వలతో అస్తవ్యస్తంగా ఉన్న నేల భావి కలుషితమై గాలి ద్వారా విపరీతమైన దుర్వాసన వస్తుండటంతో సమీపంలో నివాసం ఉంటున్న ప్రజలు దుర్వాసన భరించలేక పలు రకాల రుగ్మతలతో, విష జ్వరాల బారినపడి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రమాదకరంగా ఉన్న నేల బావిలో ఇటీవల కాలంలో అనేకసార్లు పందులు పశువులు పడటం వంటి సంఘటనలు జరిగాయి. ప్రమాదకరంగా మారిన నేలబావిని మట్టితో పూడ్చివేయాలని గతంలో మేజర్ పంచాయతీ అధికారుల దృష్టికి ప్రస్తుతం మున్సిపాలిటీ అధికారుల దృష్టికి ప్రజలు తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ నేటి వరకు సమస్య పరిష్కారం కాలేదు. ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు తరచూ వైరల్ ఫీవర్, టైఫాయిడ్ జ్వరాలు సీజనల్ వ్యాధుల బారినపడి వేలాది రూపాయలు వైద్య చికిత్సల కోసం ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. గత ఆగస్టు నెలలో కాలనీ సమీపంలో నివాసం ఉంటున్న ప్రజలు టైఫాయిడ్ ,వైరల్ ఫీవర్, శ్వాసకోస సంబంధిత వ్యాధులు వివిధ రకాల రుగ్మతలకు గురై తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుర్వాసన వెదజల్లుతూ ప్రమాదకరంగా ఉన్న నేలబావిని మట్టితో పూడ్చివేయాలని స్థానికంగా నివాసం ఉంటున్న మాజీ వార్డు సభ్యులు బొల్లం రామారావు ఆధ్వర్యంలో ప్రజలు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. అదేవిధంగా మున్సిపాలిటీ అధికారులు స్పందించి నేలబావిని మట్టితో పూడ్చివేయాలని కోరినప్పటికి నేటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే ప్రమాదకరంగా మారిన నేలబావిని పూడ్చివేయడంతోపాటు డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం మురుగునీటి నిల్వలను, రహదారుల వెంట అస్తవ్యస్తంగా ఉన్న పిచ్చి చెట్లు కంప మొక్కలను తొలగించి దోమల మందు స్ప్రే చేయడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించి, స్వచ్ఛమైన త్రాగు నీటిని సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని అధికారులను వేడుకుంటున్నారు.

## మెనూ పాటించని మర్రిగూడ కస్తూర్బా..

- తూతూ మంత్రంగా విచారణ
- ప్రత్యేక అధికారికే వత్తాసు పలికిన మండల విద్యాధికారి...
- ఆగస్టులో 2 సార్లు సెప్టెంబర్ 1 ఒకసారి చికెన్, మటన్‌కు బ్రేక్...
- పాఠశాల విషయాలు ఎలా లీక్ అవుతున్నాయని ఉపాధ్యాయులను తిట్టిన మండల విద్యాధికారి




**మర్రిగూడ, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** మర్రిగూడ కస్తూరి బాపాఠశాలలో పెరిగిన మెనూ ప్రకారం కాకుండా ప్రత్యేక అధికారి ఇష్టారాజ్యంగా వివరిస్తూ పేద విద్యార్థులకు అందవలసిన నాణ్యమైన భోజనాన్ని అందకుండా చేస్తుందని అనేక ఆరోపణలు వస్తున్నాయి. మర్రిగూడ కస్తూరిబా పాఠశాలలో 274 మంది పేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. పెరిగిన మెనూ ప్రకారం కాకుండా ప్రత్యేక అధికారి తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పేద విద్యార్థుల కడుపు కొడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందకుండా చేస్తుందని కాసుల కక్కుర్తి కోసం ఆగస్టునుండి సెప్టెంబర్ నెలలో మూడుసార్లు చికెన్ మటన్ బ్రేక్ చేసిన విషయ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, ఇది అంశం జనంసాక్షి దినపత్రికలో సెప్టెంబర్ 16న ప్రచురితం కాక మర్రిగూడ మండల విద్యాధికారి విచారణ చేపట్టి పాఠశాల విషయాలు బయటకు ఎలా తెలుస్తున్నాయని ఉపాధ్యాయులను తిట్టిన విషయం మండలవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. అసలు దోషులను వదిలి ప్రత్యేక అధికారికి వత్తాసు పలుకుతూ ఉపాధ్యాయులను తిట్టడం ఏమిటని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. పూర్తి విచారణ చేయకుండా ఉపాధ్యాయులను తిట్టడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కస్తూరిబా పాఠశాలలో రాకేష్‌కు ఏం పని.. ఆయన ఉద్యోగ లేక వర్కర్ పాఠశాల విషయంలో జోక్యం చేసుకొనిపెత్తనం చెలాయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

## అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** ఆకాశమే హద్దుగా అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు.శనివారం సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే 2025 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు.నేటి సాంకేతిక,కృత్రిమ మేధస్సు యుగంలో స్వతంత్రంగా ఆలోచనలతో భవిష్యత్తులో ఏమి అవ్వాలో ఆలోచిస్తూ దాని చేరెందుకు పట్టుదలతో ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.పదో తరగతి నుండి డిగ్రీ వరకు చాలా క్లిష్టమైన పరిస్థితులు విద్యార్థులకు ఉంటాయని, ఇక్కడ మనం ఎంత మంచిగా సబ్జెక్టులు నేర్చుకుంటామో దాని మీదనే జీవితం మొత్తం ఆధారపడి ఉంటుందని అన్నారు. సమాజంలో మనం చేసే పని ద్వారానే గుర్తింపు దక్కుతుందని తెలిపారు.పాలిటెక్నిక్ కాలేజీలో 95శాతం ఉత్తీర్ణత రావటం అలాగే గ్రాడ్యుయేట్ పూర్తి అయినా అందరికి మంచి ఇంజనీరింగ్ కాలేజీలో ద్వితీయ సంవత్సరంలో అడ్మిషన్ రావటం చాలా సంతోషకర విషయమన్నారు. ఇలాగే మంచిగా చదువుతూ ఉన్నత స్థానాలకు చేకూరాలని ఆకాంక్షించారు.అనంతరం 108 మంది విద్యార్థినిలకు గ్రాడ్యుయేట్ పట్టాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి పరిశ్రమల శాఖ జిఎం సీతారాం, ప్రిన్సిపల్ సుజాత, హెచ్ఓడిలు బివి రావు, రాజేశ్వరరావు, అంజయ్య, అధ్యాపకులు సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# ప్రచార బోర్డులు..యమపురికి రహదారులు

- కాసుల కక్కుర్తి కోసం గ్రామపంచాయతీల నిర్వాకం...
- గతంలో ఈ బోర్డుల కారణంగా ఇద్దరి యువకులు మృతి
- తొలగించి ఆవేదన వ్యక్తం చేసిన మృతుల బంధువులు, స్నేహితులు?
- అర్ధ రాత్రుల్లు బోర్డులు పెడుతున్న వ్యక్తులు




**నల్లగొండ, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని గోడుకొండ్ల గ్రామపంచాయతీ (మాల్) పరిధిలో నాగార్జునసాగర్ హైవేపై డివైడర్ మధ్యలో రెయిన్బో యాడ్స్ కంపెనీకి గ్రామపంచాయతీ అనుమతినిచ్చింది. దీంతో రెయిన్బో కంపెనీ రోడ్డుకు అడ్డంగా ఈ బోర్డులను ఏర్పాటు చేయడంతో రోడ్డు ఇరుక్కుగా మారి ఏమాత్రం వేమరపాటుగా ఉన్న ప్రాణాలు గాలిలో కలవాల్సిందే..

రోడ్డు పక్కన పెట్టిన ప్రచార బోర్డులను డీ కొట్టి రెండు నిండు ప్రాణాలు బలిఅయిన సంఘటన గతకొన్ని రోజుల క్రితం మాల్ పట్టణం నందు చోటు చేసుకుంది.ఇప్పటికే మాల్, గోడుకొండ్ల రోడ్లు ఇరుకుగా ఉండి, ప్రజలు వాహనదారులు ఇబ్బంది పడుతున్న క్రమంలో, అప్పటికప్పుడే రోడ్డు మధ్యలో రెయిన్బో బోర్డులు వెలిసాయి.. గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం, అనుమతి ఇచ్చామని అధికారులు చెబుతున్నప్పటికీ వాహనదారులకు, ప్రజలకు ప్రమాదం ఉందని పంచాయతీ అధికారులు గమనించలేక పోయారు. ఆదాయం ఎవరికి వచ్చిందో తెలియదు కానీ.ఈ నిర్లక్ష్యం వల్ల ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు..బైక్ పై వెళ్తున్న ఇద్దరు యువకులు, ఆ బోర్డుల అంచులను బలంగా తాకి, అక్కడికక్కడే మృతి చెందారు.. యువకుల మృతితో ఆగ్రహం వ్యక్తం చేసిన స్నేహితులు, కుటుంబ సభ్యులు నాటిన ప్రచార బోర్డులను పూర్తిగా తొలగించి, వారి ఆవేదనను బాధను వెల్లగక్కారు.. ప్రాణాలకు విలువ ఇవ్వని అధికారులు, వ్యాపారులు కలిసి మళ్లీ ఈ దందాను మొదలు పెట్టారని, అర్ధరాత్రుల్లు కలిపిన సిమెంట్ మిశ్రమాన్ని ముందే తయారు చేసుకొని వాహనాలలో వచ్చి, బోర్డులను పాతున్నారని, ప్రజల ప్రాణాల కంటే డబ్బే ఎక్కువైందా అంటూ, ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తున్నారు స్థానిక ప్రజలు ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకోని, ఆ అభివృద్ధి నిధి ఎవ్వరి కోసమని, ఆ అనుమతి వెనుక ఉన్న అసలు మతలబు ఏంటని నిలదీస్తున్నారు.కడుపు కాలి ఉన్న వారిని వదిలేసి, దందాకు సహకరిస్తున్న ఆ అధికారులకు మనసు లేదా అని అడుగుతున్నారు.అర్ధ రాత్రుల్లు బోర్డులు నాటుతున్నారంటే.. వ్యాపారుల వెనుక ఉండి చేస్తున్న కొంతమంది కుట్రలపై అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. కాసింత పని సారూ.... అని చెప్పులు అరిగినా తీర్చలేని అధికారులకు ఈ యాడింగ్ బోర్డ్స్ పై మక్కువ దేనికని అడుగుతున్నారు..ఈ ఇరుకు రోడ్లను చూసి, ప్రజల ప్రాణాలను ద్రుష్టిలో పెట్టుకొని, ఇచ్చిన అనుమతులను వెన్నక్కి తీసుకోవాలని, మాల్, గోడుకొండ్ల పంచాయతీ అధికారులను ప్రజలు కోరుతున్నారు.






## ప్రీమియం హోటల్స్ కోసం ఇక ఓయో ‘చెకిన్’

**ముంబై:**ప్రీమియం హోటళ్లు, హోమ్‌స్టే బ్రాండ్లను ఒకే గొడుగు కిందకు తెస్తూ ఓయో మాతృ సంస్థ ప్రిజం ప్రత్యేకంగా ‘చెకిన్’ పేరిట కొత్త విభాగాన్ని ప్రారంభించింది.ఇందులో ప్రీమియం హోటళ్లు, సండే హోటల్స్, క్లబ్‌హౌస్, పాలెట్, చెక్‌మైగెస్ట్, డ్యాన్సెంటర్, బెల్‌విల్లా తదితర బ్రాండ్స్ ఉంటాయి.ఓయో ఏ విధంగానైతే బడ్జెట్ ట్రావెల్‌కి పర్యాయపదంగా మారిందో చెకిన్ కూడా అదే విధంగా ప్రీమియం హోటళ్లు, హోమ్స్‌కి గ్లోబల్ బ్రాండ్‌గా ఉంటుందని ప్రిజం వ్యవస్థాపకుడు రితేష్ అగర్వాల్ తెలిపారు. ప్రాథమికంగా చెకిన్ భారత్‌లో అందుబాటులో ఉంటుందని, దశలవారీగా రాబోయే నెలల్లో అంతర్జాతీయంగా కూడా ప్రవేశపెడతామని పేర్కొన్నారు.తమ అధ్యయనం ప్రకారం 55 శాతం మంది మరింత నాణ్యమైన, లగ్జరీ అనుభూతిని అందించే హోటళ్లకు ప్రాధాన్యమిస్తున్నట్లు వెల్లడైందని ప్రిజం తెలిపింది.

### కంపెనీలు పెట్టుబడులతో ముందుకు రావాలి

**న్యూఢిల్లీ:**ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థిక వ్యవస్థకు తాజా పెట్టుబడుల క్రమం ఎంతో అవసరమని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం.నాగరాజు అన్నారు. కనుక తాజా పెట్టుబడులతో కంపెనీలు ముందుకు రావాలని కోరారు.చాలా కాలంగా ప్రైవేటు మూలధన వ్యయాలు నీరసంగా ఉన్న నేపథ్యంలో ఆయన ఈ విధంగా పిలుపునివ్వడం గమనార్హం. పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా కంపెనీలు బలమైన బ్యాలన్స్ షీట్లతో మెరుగైన స్థితిలో ఉన్నట్టు చెప్పారు. ఇందుకు ఆర్థిక శాఖ మద్దతు కూడా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ఇప్పుడు ఇల్లు కొనేవాళ్ల ఇష్టాలివే..

**గడువులోగా ప్రాజెక్టలను పూర్తి చేయడం, నిర్మా ణంలో నాణ్యత, ఇంట్లోకి సహజ కాంతి వచ్చేలా ఏర్పాట్లు.. గృహ కొనుగోలుదారుల ప్రధాన డిమాండ్లు ఇవే. పెట్టుబడులకు అత్యంత సురక్షి తమైన సాధనం స్థిరాస్తి రంగమేనని అనరాక్ గ్రూప్ కన్స్యూమర్ సెంటిమెంట్ సర్వే వెల్లడించింది.**



**న్యూఢిల్లీ:**63 శాతం మంది ప్రాపర్టీలో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. గతేడాదితో పోలిస్తే ఇది 4 శాతం పెరిగింది. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులకు 22 శాతం మంది ఆసక్తి చూపిస్తున్నారు. బంగారం ధరలు పెరుగుతున్నప్పటికీ.. ఈ విభాగంలో పెట్టుబడులకు 7 శాతం మంది మాత్రమే ఆసక్తి చూపిస్తున్నారు. అమెరికా టారిఫ్‌లు, ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక ఒడిదుడుకులు తదితర కారణాలతో స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులకు వెనుకాడుతున్నారని వెల్లడైంది. ఈ ఏడాది తొలి అర్ధభాగంలో దేశంలోని ఏడు ప్రధాన నగరాలలో ప్రముఖ నిర్మాణ సంస్థలు సుమారు 2 లక్షల యూనిట్లను లాంచ్ చేశాయి. గతేడాది ఇదే కాలంలో 2.28 లక్షల కొత్త ఇళ్లను ప్రారంభించాయి. గడువులోగా నిర్మాణాల పూర్తి, డెలివరీ, నాణ్యత కారణంగా డిమాండ్, సప్లయి సమానంగా ఉంటున్నాయి. పెట్టుబడి కోసం, భవిష్యత్తు అవసరాల కోసం కంటే సొంతంగా తాము నివాసం ఉండేందుకే ఇళ్లు కొంటున్నారు. నాణ్యమైన నిర్మాణాలు, మంచి లొకేషన్, వినూత్న డిజైన్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. 65 శాతం మంది సొంత వినియోగానికే గృహాలను కొనుగోలు చేస్తుంటే.. 35 శాతం మంది పెట్టుబడుల రీత్యా కొంటున్నారు.ప్రీమియం, లగ్జరీ హౌసింగ్ తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది. రూ.45 లక్షలలోపు ధర ఉన్న అందుబాటు గృహాల విభాగంపై కొనుగోలుదారుల ఆసక్తి క్షీణించింది. 2020 హెచ్1లో ఈ విభాగం వాటా 36 శాతంగా ఉండగా.. 2025 హెచ్1 నాటికి 17 శాతానికి తగ్గింది. ప్రాంతం, డిజైన్, యూనిట్ సైజ్ చిన్నగా ఉండటమే ఆఫర్డబుల్ గృహాలకు డిమాండ్ తగ్గటానికి ప్రధాన కారణం. 36 శాతం మంది రూ.90 లక్షల నుంచి రూ.కోటిన్నర ధర ఉన్న ఇళ్ల కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారు. 25 శాతం మంది రూ.45 లక్షల నుంచి రూ.90 లక్షలు, 17 శాతం మంది రూ.45 లక్షలలోపు, 12 శాతం మంది రూ.1.50- రూ.2.50 కోట్ల మధ్య, 10 శాతం మంది రూ.2.50 కోట్లకంటే ఎక్కువ ధర ఉన్న ఇళ్ల కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారు.సిద్ధంగా ఉన్న ఇళ్లకంటే లాంచింగ్ యూనిట్లకే కస్టమర్లు ఆసక్తి చూపిస్తున్నారు. పెద్ద, లిస్టెడ్ డెవలపర్లు భారీ ఎత్తున లాంచింగ్స్ చేస్తుండటమే ఈ ఆసక్తికి ప్రధాన కారణం. పేరున్న డెవలపర్లయితే గడువులోగా ప్రాజెక్టలను పూర్తి చేయడం, నిర్మాణంలో నాణ్యత పాటిస్తారని కస్టమర్లు భావిస్తున్నారు. గతేడాది హెచ్1లో రెడీ టు హోమ్స్, న్యూ లాంచింగ్స్ నిష్పత్తి 20:25గా ఉండగా.. 2025 హెచ్1 నాటికి 16:29గా ఉంది. టాప్-7 నగరాల్లో కస్టమర్లు పెద్ద సైజు గృహాలకు ఆసక్తి చూపిస్తున్నారు. 45 శాతం మంది త్రీ బీహెచ్‌కేలకు మొగ్గు చూపిస్తుండగా.. 40 శాతం మంది టూ బీహెచ్‌కేకు జై కొడుతున్నారు. మూడేళ్ల క్రితం ఫోర్ బీహెచ్‌కేలకు 4 శాతం మంది ఆసక్తి చూపించగా.. 2025 హెచ్1 నాటికిది 7 శాతానికి పెరిగింది. 8 శాతం మంది వన్ బీహెచ్‌కేలకు ఇంట్రెస్ట్ ఉన్నారు. హైదరాబాద్‌లో చూస్తే.. 55 శాతం మంది త్రీ బీహెచ్‌కేలకు, 38 శాతం మంది టూ బీహెచ్‌కే, 5 శాతం వన్ బీహెచ్‌కే, 2 శాతం మంది ఫోర్ బీహెచ్‌కే, ఆపైన విస్తీర్ణమైన ఇళ్లకు మొగ్గు చూపిస్తున్నారు.

### రియల్ ఎస్టేట్‌లో ఫస్ట్ టైమ్.. ‘త్రీడీ రిసార్ట్’

నిర్మాణ రంగంలో త్రీడీ ప్రింటింగ్ విప్లవాత్మక మార్పులను తీసుకొస్తుంది. హైదరాబాద్‌కు చెందిన రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ సంస్థ రిధిర గ్రూప్ త్రీడీ ముద్రణ సాంకేతికతను వినియోగించింది.ప్రపంచంలోనే తొలిసారిగా కమ్యూనిటీ లివింగ్ ‘రిధిర జెన్’ రిసార్ట్‌ను త్రీడీలో ముద్రించినట్లు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది.రీసైకిల్ చేసిన, స్థానిక వనరులతో అవసరమైన మెటీరియల్స్ మాత్రమే త్రీడీలో ముద్రించే వీలు కలుగుతుందని, దీంతో వ్యర్థాల విడుదల గణనీయంగా తగ్గుతుందని సంస్థ ఎండీ రితేష్ మస్తిపురం తెలిపారు. భారీ యంత్రాలు, కార్మికుల వినియోగంతో పాటు కర్బన ఉద్ఘారాల విడుదల 50 శాతం వరకు తగ్గుతుందని పేర్కొన్నారు.



## ‘రియల్‌ఎస్టేట్’ పెట్టుబడుల్లో రాబడి ఎక్కువే..

**హైదరాబాద్:**రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్(రీట్స్) పెట్టుబడులు 6-7 శాతం రాబడిని అందిస్తున్నాయని అనరాక్-క్రెడాయ్ సంయుక్త నివేదిక వెల్లడించింది దేశంలో 2019లో మొదలైన తొలి రీట్ లిస్టింగ్ నుంచి ఈ రంగం ఊపందుకుంది. ఈ ఏడాది ఆగస్టు నాటికి దేశంలో రీట్స్ 18 బిలియన్ డాలర్లకు చేరింది. 2030 నాటికి 25 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. దేశీయ సంస్థాగత రియల్ ఎస్టేట్ పెట్టుబడుల్లో రీట్స్ వాటా కేవలం 20 శాతం మాత్రమే. అమెరికాలో 96 శాతం, సింగపూర్‌లో 55 శాతం, జపాన్‌లో 51 శాతం వంటి ఇతర దేశాలతో పోలిస్తే ఇండియాలో రీట్స్ పెట్టుబడులు తక్కువే. డేటా సెంటర్లు, రిటైల్, పారిశ్రామిక వంటి వైవిధ్యభరితమైనడేటా సెంటర్లు, రిటైల్, పారిశ్రామిక వంటి వైవిధ్యభరితమైన స్థిరాస్తి విభాగాలలో రీట్స్ పెట్టుబడులు పెడుతుంటారు.గతేడాది ప్రపంచవ్యాప్తంగా 250 బిలియన్ డాలర్ల విలువైన డేటా సెంటర్ల రీట్స్ పెట్టుబడులు రాగా.. వచ్చే ఏడేళ్లలో ఇవి రెట్టింపు అవతాయని అంచనా. దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో 520 మిలియన్ చ.అ. ఆఫీసు స్థలంలో.. కేవలం 32 శాతం 166 మిలియన్ చ.అ. రీట్స్‌లో లిస్టయ్యాయి. యూఎస్, సింగపూర్, జపాన్ వంటి దేశాలతో పోలిస్తే ఇది తక్కువైనప్పటికీ ఇండియాలో రీట్స్ రాబడులు ఆకర్షణీయంగా ఉంటుంది.

## టీసీఎస్‌వే ఎక్కువ..

### 2025లో ఎన్ని వీసాలంటే..

**న్యూఢిల్లీ:**అమెరికాలో అత్యధిక నైపుణ్యమున్న విదేశీ నిపుణులకు ఇచ్చే హెచ్ -1బీ వీసాలకు సంబంధించి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్2025లో రెండవ అతిపెద్ద గ్రహీతగా అవతరించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 5,500కి పైగా ఆమోదాలతో అమెజాన్ (10,044) తర్వాత స్థానంలో నిలిచింది.2025 ఆర్థిక సంవత్సరంలో టీసీఎస్ తర్వాత అత్యధిక హెచ్ 1బీ వీసా అప్రూవల్స్ పొందిన కంపెనీల్లో మైక్రోసాఫ్ట్ (5,189), మెటా (5,123), ఆపిల్ (4,202), గూగుల్ (4,181), డెలాయిట్ (2,353), ఇన్ఫోసిస్ (2,004), విప్రో (1,523), టెక్ మహీంద్రా అమెరికాస్ (951) ఉన్నాయి.అమెరికాలోని భారతీయ ఐటీ నిపుణులను గణనీయంగా ప్రభావితం చేసే చర్యను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీసుకున్నారు. వార్షిక హెచ్ -1 బి వీసా ఫీజు 100,000 డాలర్లకు పెంచుతూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. 2025 సెప్టెంబర్ 21 తర్వాత దాఖలు చేసిన పిటిషన్లకు ఈ పరిమితి వర్తిస్తుంది. పొడిగించకపోతే 12 నెలల తర్వాత ముగుస్తుంది. “ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థలు హెచ్-1బీ వ్యవస్థను దుర్వినియోగం చేశాయి. కంప్యూటర్ సంబంధిత రంగాలలో అమెరికన్ ఉద్యోగులకు గణనీయంగా హాని కలిగిస్తున్నాయి” అని పేర్కొంటూ ఐటీ అవుట్ సోర్సింగ్ కంపెనీలు హెచ్-1బీ ఆమోదాలపై ఎంతలా ఆధిపత్యం చెలాయించాయో ప్రభుత్వ ప్రకటన హైలైట్ చేసింది.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.40 | ₹ 5.47 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 1,02,800 (22 క్యారెట్లు) | ₹ 1,12,150 (24 క్యారెట్లు) |
|---|---|

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,45,000




# హెచ్-1బీ వీసాల రుసుం రూ.లక్ష పెంచుతూ నిర్ణయం

అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను నియమించుకునే వీలు కల్పిస్తూ 1990లో హెచ్1బీ వీసాను తీసుకొచ్చారు. ఈ వీసాను ఉపయోగించుకుని ఎంతోమంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించారు. హెచ్1బీ వీసాదారులకు లాటరీ విధానం ఉంది. ఈ వీసా కోసం దరఖాస్తు చేసేందుకు ముందుగా సాధారణ ఛార్జీలు చెల్లించాలి. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. ఏడాదికి 85 వేల వీసాలను అమెరికా లాటరీ విధానం ద్వారా జారీ చేస్తుంది. సాధారణంగా కంపెనీలే ఉద్యోగుల హెచ్1బీ వీసా ఛార్జీలను చెల్లిస్తుంటాయి. అయితే ప్రస్తుతం ఆ ఫీజును భారీగా పెంచేయడంతో కంపెనీలు పెను భారాన్ని ఎదుర్కోక తప్పదు. అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయులకు నిజంగానే ఇది పిడుగులాంటి వార్త. దీంతో కొత్త హెచ్1బీ వీసా విధానం భారత్‌తో పాటు-, చైనాపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రతి హెచ్-1బీ వీసాపై ఏటా లక్ష డాలర్లు రుసుం విధించినట్లు- యూఎస్ కామర్స్ సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని పెద్ద కంపెనీలకు వివరించినట్లు- తెలిపారు. మీరు ఎవరికైనా శిక్షణ ఇవ్వదలుచుకుంటే ఇటీవల మన దేశంలోని గొప్ప యూనివర్సిటీల నుంచి పట్టభద్రులైన మన వారికి ఇవ్వండి. అమెరికన్లకు ట్రైనింగ్ ఇవ్వండి. మన ఉద్యోగాలను కొల్లగొడుతున్న వారిని ఇతర దేశాల నుంచి తీసుకురావడం ఆపండని లుట్నిక్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి టెక్నాలజీ రంగం మద్దతు ఇస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో వారు చాలా సంతోషిస్తారని తెలిపారు. ట్రంప్ నిర్ణయంపై దిగ్గజ టెక్ కంపెనీలు అయిన యాపిల్, గూగుల్, మెటా ఇంతవరకు స్పందించలేదు.



1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్-1బీ వీసా తీసుకొచ్చారు. హెచ్-1 బి వీసాలను మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. దీంతో ఈ వీసాను ఉపయోగించుకొని ఎంతో మంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించి ఉన్నతోద్యోగాల్లో స్థిరపడ్డారు. మరోవైపు గోల్డ్‌కార్డును సైతం ట్రంప్ ప్రకటించారు. దీనికి 10 లక్షల డాలర్లుగా నిర్ణయించారు. దీని ద్వారా అమెరికాకు 100 బిలియన్ డాలర్లు సమకూరే అవకాశం ఉంది. పన్నుల తగ్గింపు, అభివృద్ధి ప్రాజెక్టులకు, రుణాల చెల్లింపులకు గోల్డ్‌కార్డు నిధులు వినియోగించనున్నట్లు ట్రంప్ తెలిపారు.ఈ సందర్భంగా అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పనికిరాని వ్యక్తులు అమెరికా రావొద్దని, హెచ్1బి అప్లికేషన్ ఫీజు పెంచే సమయంలో ఘాటు- విమర్శలు చేశారు. ఐటి కంపెనీలు అమెరికన్లనే నియమించుకోవాలని, పనికి రాని వ్యక్తులను అమెరికాలోకి రావడాన్ని ఆపేయాల్సిందేనని హోవర్డ్ స్పష్టం చేశారు. హెచ్1బి వీసాలతో అమెరికా వెళ్లేది ఎక్కువగా భారతీయులే ఉండడంతో హోవర్డ్ వ్యాఖ్యలు వారినే అవమానించే విధంగా ఉన్నాయని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఎక్కడున్నా 24 గంటల్లో అమెరికా వచ్చేయండి

**వాషింగ్టన్(జనంసాక్షి):** హెచ్-1బీ వీసాదారుల వార్షిక రుసుము లక్ష డాలర్లు విధిస్తూ అధ్యక్షుడు ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేసిన నేపథ్యంలో టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. నూతన నిబంధనల నేపథ్యంలో అమెరికా వెలుపల ఉన్న హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులు సెప్టెంబరు 21లోపు తిరిగిరావాలని కోరుతూ మైక్రోసాఫ్ట్ తమ ఉద్యోగులకు అడ్వైజరీ జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అంతర్గత ఈమెయిల్ పంపించినట్లు రాయిటర్స్ కథనం వెల్లడించింది. అమెరికాలోనే విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు మంచి భవిష్యత్తు కోసం కొంతకాలం పాటు- అక్కడే పనిని కొనసాగించాలని సంస్థ సూచించినట్లు సమాచారం. హెచ్-1బీ వీసాపై ట్రంప్ ప్రకటన నేపథ్యంలో జుకర్‌బర్గ్ నేతృత్వంలోని టెక్ సంస్థ మెటా సైతం తమ ఉద్యోగులకు అడ్వైజరీ జారీ చేసింది. ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై పూర్తి స్పష్టత వచ్చేవరకు కనీసం రెండు వారాల పాటు అమెరికాలోని ఉద్యోగులు ఎక్కడికీ వెళ్లొద్దని సూచించింది. ఇతర దేశాల్లో ఉన్న హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులు 24 గంటల్లోపు తిరిగి యూఎస్‌కు వచ్చేలా ఏర్పాట్లు- చేసుకోవాలని కోరింది. అమెజాన్, జేపీ మోర్గాన్ వంటి సంస్థలు కూడా ఇదే విధమైన అడ్వైజరీలు జారీ చేశాయి. ట్రంప్ తీసుకొచ్చిన ఈ నూతన నిబంధన సెప్టెంబరు 21 నుంచి వర్తించనుంది. ఈ నిబంధన అమల్లోకి వచ్చిన తర్వాత నుంచి హెచ్-1బీ వీసాదారులు ఎవరైనా అమెరికాలోకి ప్రవేశించాలన్నా.. లేదా ప్రవేశించే ప్రయత్నాల్లో భాగంగా ఈ వీసాకు దరఖాస్తు చేసుకున్నా లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను అప్రమత్తం చేస్తున్నాయి. ప్రఖ్యాత టెక్ కంపెనీలైన ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వంటి సంస్థలు నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను అమెరికా ప్రాజెక్టులలో ఉంచడానికి చాలాకాలంగా హెచ్-1బీ వీసాలను వినియోగిస్తున్నాయి. ప్రస్తుతం హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులకు లాటరీ విధానం ఉంది. తొలుత లాటరీ దరఖాస్తుకు సాధారణ ఛార్జీలు కట్టాల్సి ఉంటుంది. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. చాలా సందర్భాల్లో కంపెనీలే వీసా ఛార్జీలను భరిస్తాయి. తాజాగా తీసుకున్న నిర్ణయం కంపెనీలకు పెను భారంగా మారనుంది. ఇకపై అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుంది.

## అమెరికా దౌత్యచర్చల్లో కేంద్రం విఫలం

ట్రంప్ నిర్ణయంతో చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు మూసుకొని వెళ్లిపోవాల్సిందే. విదేశాల నుంచి వచ్చే రెమి-టె-న్స్ తగ్గితే భారత్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుంది. హెచ్1బీ వీసా పొందుతున్న వారిలో టెక్ సంబంధిత ఉద్యోగులే అధికం అని శ్రీధర్‌బాబు అన్నారు.ఇప్పటికే 50 శాతం టారిఫ్‌లతో ట్రంప్ సర్కారు భారత్‌కు తీవ్ర నష్టం చేస్తోంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందన్నారు. దౌత్యపరంగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అన్ని టెక్ కంపెనీలకు నష్టం వాటిల్లేలా, మెరుగైన ఉద్యోగాలు పొందాలనుకునే వారి ఆశలపై నీళ్లు చల్లేలా ట్రంప్ ఉత్తర్వులు ఉన్నాయి. అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరపడంలో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. . దేశంలోని రాష్ట్రాలతో సంబంధాల్లోనూ మోదీ సర్కారు పూర్తిగా విఫలమైంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల విషయంలో ప్రధాని మోదీ వైఖరి సరిగా లేదు.అమెరికాలోని టెక్ కంపెనీలు కూడా ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ట్రంప్ నిర్ణయంపై కేంద్రం నుంచి దౌత్య చర్యలు లేవన్నారు.

## మాకు కావలసింది నిపుణులైన ఉద్యోగులే..

### అందుకే ఈ నిర్ణయం తీసుకున్నా..

### వీసా ఛార్జీల పెంపును సమర్థించుకున్న ట్రంప్

**వాషింగ్టన్(జనంసాక్షి):**అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయుల నెత్తిన డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం మరో పిడుగు వేసింది. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును లక్ష డాలర్లకు పెంచిన సంగతి తెలిసిందే. దీనిపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. అత్యంత నైపుణ్యం కలిగిన వ్యక్తులే తమ దేశానికి రావాలని కోరుకుంటున్నట్లు- వ్యాఖ్యానించారు. దేశ భద్రతను దృష్టిలోపెట్టుకొనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ చర్యను టెక్ పరిశ్రమ వ్యతిరేకించబోదని చెప్పారు. హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై ట్రంప్ సంతకం చేశారు. ఇకపై అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించు కునేందుకు జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుంది. దీంతో కొత్త హెచ్-1బీ వీసా విధానం భారత్‌తో పాటు-, చైనా పైనా తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ నిర్ణయం సెప్టెంబర్ 21 నుంచి అమల్లోకి వస్తుంది. దీనిని ట్రంప్‌తో సమర్థించారు. 1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్-1బీ వీసాను తీసుకొచ్చారు. యూఎస్‌లోని -టె-క్నాలజీ కంపెనీలు విదేశీ నిపుణుల కోసం ఇవి జారీ చేస్తాయి. హెచ్-1బీ వీసాదారుల్లో ఇండియా 71 శాతం వాటా కలిగిఉండగా, చైనా 11.7 శాతం వాటా కలిగిఉంది. వీటిని మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. తాజాగా విధించిన ఫీజుతో తీవ్ర స్థాయిలో ఆర్థికభారం పడనుంది. తక్షణమే దీని ప్రభావం 60వేల మంది భారతీయులపై పడనుంది. దాంతో వార్షిక భారం ఆరు బిలియన్ల డాలర్లు (రూ.53వేల కోట్లు-)గా ఉండనుంది. అది పూర్తిస్థాయిలో చూసుకుంటే ఆ మొత్తం రూ.1.8 లక్షల కోట్లకు చేరనుంది. ఇక వ్యక్తిగతంగా చూసుకుంటే.. ఆ భారం మోయలేనంతగా ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికాలో ఒక మధ్యస్థాయి ఇంజినీర్ సంవత్సరానికి అమెరికాలో ఒక మధ్యస్థాయి ఇంజినీర్ సంవత్సరానికి1,20,000 డాలర్లు సంపాదిస్తే.. అందులో లక్ష డాలర్లు వీసా ఫీజు అంటే.. 80 శాతం జీతం అక్కడే పోతుంది. దీనివల్ల అత్యధిక స్థాయిలో వేతనం పొందేవారు మినహా మిగిలినవారు యూఎస్ వలస వెళ్లడం పెనుభారమే అవుతుంది. ఈ పరిస్థితుల్లో కంపెనీలు విదేశీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకొనేందుకు మొగ్గుచూపకపోవచ్చు. ఇక, అమెరికాలో మాస్టర్స్, పీహెచ్‌డీ పూర్తి చేసిన తర్వాత హెచ్-1బీ వీసాలకు మారే కమ్యూనిటీ-లో కూడా భారతీయులదే ఆధిపత్యం. ఇప్పుడు ఈ పిడుగు లాంటి వార్త వారి కెరీర్ అవకాశాలకు భారీగా గండి కొట్టనుంది.

# విదేశాలపై ఆధారపడొద్దు

విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ’మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలం అవుతుంది. మనమంతా కలిసి భారత్‌ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు- ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. నేడు భారత్ విశ్వబంధు స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం’ అని మోదీ పేర్కొన్నారు. ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశం లో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నా మన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

## వీసా ధరల పెంపు పాపం మోడీదే

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**హెచ్ 1బీ వీసాలకు సంబంధించి లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ సంతకం చేయడం, ఆ ఉత్తర్వులు ఈనెల 21వ తేదీ నుంచి అమల్లోకి రానుండటంపై విపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శల దాడి చేసింది. ఈ పరిణామంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ట్రంప్ తొలిసారి దేశధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఈ అంశాన్ని ట్రంప్ దృష్టికి తీసుకురాకపోవడంపై మోదీని తాను 2017లోనే ప్రశ్నించానని రాహుల్ గుర్తుచేశారు. హెచ్ -1 బి వీసా దరఖాస్తుల వార్షిక రుసుము లక్ష డాలర్లకు విధించాలనే అమెరికా నిర్ణయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఇది మోడీ ఇటీవల జరుపుకున్న పుట్టినరోజు సందర్భంగా ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ అని ఖర్గే అభివర్ణించారు. ’మీరందుకున్న రిటర్న్ గిఫ్టలతో భారతీయులు బాధపడుతున్నారు. మీా అబ్కి బార్ ట్రంప్ సర్కార్ ప్రభుత్వం నుండి ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్. హెచ్ 1- బి వీసా లక్ష డాలర్ల పెంపు వల్ల భారతీయ టెక్ కార్మికులను తీవ్రంగా దెబ్బతీసింది. అమెరికాలో హెచ్ -1బి వీసా హోల్డర్లలో 70 శాతం మంది భారతీయులే’ అని ఖర్గే శనివారం తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారత జాతీయ ప్రయోజనాలే అత్యున్నతమైనవి. బేర్ హగ్స్, హలో నినాదాలు, మోడీ.. మోడీ అని జపించేలా చేయడం విదేశాంగ విధానం కాదు. విదేశాంగ విధానం అంటే.. ప్రయోజనాలను కాపాడడం అని అన్నారు.

### ప్రైవేట్ హస్పిటల్లో ఆరోగ్యశ్రీ సేవలు
# పునః ప్రారంభం

- రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రితో చర్చలు సఫలం
- సెప్టెంబర్ 20 నుండి అమలు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ నుండి మొదలైన సమ్మె రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా తో జరిపిన చర్చలు సఫలం కావడంతో తిరిగి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఆరోగ్యశ్రీ సేవలు తిరిగి అందుబాటులోకి రావడం జరిగింది. తన్నా ప్రతినిధులు శనివారం రోజు హైదరాబాద్‌లోని మంత్రుల క్వార్టర్స్‌లో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహా, సీఈఓ పి. ఉదయ్ కుమార్, ఇతర అధికారులను కలిసి తమ సమస్యలను క్షుణ్ణంగా వివరించారు. ఆర్థిక, ఆర్థికేతర విషయాల లోని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, తక్షణ ప్రభావవంతమైన ఆదేశాలు ఇస్తామని ఆయన వ్యక్తిగతంగా హామీ ఇచ్చారు. మా చర్చల సానుకూల పురోగతి, మంత్రి మాటను గౌరవిస్తూ ఇచ్చిన అన్ని హామీల దృష్ట్యా, మేము తెలంగాణ రాష్ట్రం అంతటా ఉన్న అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ లలో ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, జెహెచ్ఎస్ అన్ని సేవలను తక్షణమే తిరిగి ప్రారంభిస్తు న్నామని ప్రతినిధులు తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేసిన వైద్య శాఖ మంత్రికి, ఆరోగ్యశ్రీ సీఈఓకి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శాంతియుత దీర్ఘకాలిక పరిష్కారం కనుగొనడంలో మాకు సహాయం చేసిన మా రాష్ట్ర ముఖ్య మంత్రి, రేవంత్ రెడ్డికి, ఇతర క్యాబినెట్ మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. మా నిరసన దినాలలో సేవలు నిలిపివేయడం వల్ల రోగులకు కలిగిన అసౌకర్యానికి మేము క్షమాపణలు కోరుతున్నా మని, ఆరోగ్య తెలంగాణా రాష్ట్రం సాధించడంలో అందరం కలిసి కృషి చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్ కరీంనగర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు డా.విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డా.బంగారి స్వామి, కోశాధికారి డా.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు బంగారు బాట పూర్వ ప్రాథమిక విద్య

- జిల్లాలోని 1209 అంగన్వాడీ కేంద్రాలకు ప్రీ స్కూల్ కిట్స్ అందజేత
- పూర్వ ప్రాథమిక విద్య పకడ్బందీగా అమలుకు కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ
- పిల్లలతో మాట్లాడి చైతన్యపరుస్తున్న సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** మొక్కై వంగనిది మానై వంగునా అని పెద్దలు ఊరికే అనలేదు. ఈ నానుడి పూర్వ కాలం నుంచే వస్తుంది. బాల్య దశలోనే చిన్న పిల్లల కు మం చి పద్ధతులు, అలవాట్లు నేర్పిస్తే భవిష్యత్తులో వారు ఒక మంచి పౌరుడిగా ఎదగడానికి దోహదపడుతుందని, మంచి అలవాట్లను పూర్వ ప్రాథమిక విద్యలో జోడించి పిల్లలకు చెప్పడం జరుగుతుంది. ప్రత్యేకించి మన దేశంలో జాతీయ విద్యా విధానంలో భాగంగా మూడు నుండి ఆరు సంవత్స రాల లోపు పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నారు. ఈ కేంద్రాలలో పౌష్టికా హారంతో పాటు, ఐసిడిఎస్ కింద అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలతో పాటు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పూర్వ ప్రాథమిక విద్యతో పాటు అనుబంధ పోషకాహారం, ఇమ్యునైజేషన్, ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, పోషణ ఆరోగ్య విద్య వంటి వాటిని అంది స్తున్నారు. మనిషి జీవితంలో మూడు నుంచి ఆరు సంవత్స రాల వయస్సును పునాది దశగా భావించే ఈ వయసులో నేర్చుకున్న నైపుణ్యాలు పిల్లల్లో శారీరక అభివృద్ధితో పాటు, మెరుగైన ఆరోగ్యానికి కూడా దారితీ స్తాయి. ఇవి పిల్లల సమగ్ర అభివృద్ధికి తోడ్పడతాయి. బాల్యంలో నేర్చుకునే పద్ధతులు, అలవాట్లు భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ఎంతైనా దోహద పడుతుంది. ఈ కారణం తోనే అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు ప్రతినెల మంచి అలవాట్లను పూర్వ ప్రాథమిక విద్యలో నేర్పిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రత్యేక శ్రద్ధతో అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుంది. అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలకు భట్టీ పద్ధతిలో కాకుం డా, ఆసక్తికరంగా ప్రీస్కూల్ అంశాలను బోధించడం చేస్తున్నారు. పిల్లలకు కథలను చదివి వినిపించడం లాంటి పద్ధతి కాకుండా వివిధ రకాల పద్ధతుల ద్వారా వారికి అభినయాల ద్వారా చెప్తున్నారు. దీని ద్వారా పిల్లలు కథలను బాగా అర్థం చేసుకోవడంతో పాటు, పాత్రలకు తగ్గట్టుగా నటించడం లాంటివి చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకించి అంగన్వాడీ కేంద్రాలను సందర్శిస్తూ పిల్లల ఆట పాటల ద్వారా వారి తెలివితేటలను, సామర్థ్యాలను, వారి చలాకితనాన్ని అంచనా వేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు చిన్నప్పుడు పాటల్ని బాగా ఇష్టపడతారు. తల్లి పాడే జోల పాట మొదలుకొని అభినయంతో కూడిన పాటలు పిల్లలకు ఎంతో ఇష్టం. అలాంటి పాటలను అంగ న్వాడీ కేంద్రాల్లో పాటల ద్వారా నేర్పించడం జరుగుతున్నది. దీంతో పాటు చిన్నతనంలో ఆటలనేది సహజ వాతావరణం లో నేర్పుతున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించా లన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంకల్పానికి తేజస్ నందలాల్ పవార్ లాంటి కలెక్టర్ తోడైతే నిజంగా భవిష్యత్తులో వారు మంచి పౌరులుగా తయారవుతారనడం లో ఎలాంటి సందేహం లేదు. పిల్లలు అన్ని అంశాలలో చురుకుగా ఉండేందు కుగాను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లాలోని 1209 అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యకై ప్రీస్కూల్ కిట్స్‌ను అందించడం జరిగింది. ప్రత్యేకించి పిల్లలకు డ్రాయింగ్, ఆర్ట్‌తో పాటు, సింగింగ్ ,ఇంగ్లీష్ లెర్నింగ్ వంటి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ నేర్పించేలా చేస్తున్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాల లో పిల్లలతో మాట్లాడి వారిని ఆట పాటలతో చైతన్యపరుస్తు న్నారు. ఈ నెల 17 నుండి వచ్చే నెల 16 వరకు నిర్వహిస్తు న్న పోషణ మాసం ఉత్సవాలలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలకు పౌష్టికాహార పంపిణీ, అలాగే వారి ఆరోగ్య పరీక్షల నిర్వహణ,అంగన్వాడీ కేంద్రాలలో కిచెన్ గార్డెన్ ల పెంపకం, రకరకాల అంశాల పట్ల ఆట పాటలు వారికి అవగాహన కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ప్రతిరోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. వీటిని ప్రతి పిల్లవాడు సద్వినియోగం చేసుకునే విధంగా ఆరు సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అందించేలా విజయ వంతం అయ్యేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి ఐసిడిఎస్ అధికారులు అంగ న్వాడీ కేంద్రాల టీచర్లకు సూచనలు సలహాలు ఇస్తున్నారు.

## రచ్చపల్లిలో పెద్దంపేట్, మంగళపల్లి వాసులకు కేటాయించిన ఇంటి స్థలాలను రద్దు చేయాలి

**మంథని ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన రచ్చపల్లి మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్**

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పెద్దంపేట్, మంగళపల్లి వాసుల కు తమ రచ్చపల్లి భూములను ఇంటి స్థలాల క్రింద కేటాయించడం జరిగిందని వాటిని వెంటనే రద్దు చేయాలని కోరుతూ.. మంథని ఆర్డీవో సురేష్ కు శనివారం రచ్చపల్లి మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్ వినతి పత్రాన్ని సమర్పించారు. మంథని మండలం రచ్చపల్లి జిపి కి కేటాయించిన భూమిలో పెద్దంపేట్, మంగళ పల్లి గ్రామాలకు చెందిన వారికి కోర్టు నుండి ఆదేశాలు వచ్చినయని మా గ్రామానికి కేటాయించిన భూమిలో వారికి ఇంటి స్థలాలను ఇవ్వడం జరిగినది. తమరు గతంలో మా గ్రామ అభివృద్ధి కోసం మా గ్రామానికి కేటాయించిన 77 ఎకరాల 20 గుంటల భూమి మా గ్రామ పంచాయతీకి సరెండర్ చేసి మా గ్రామంలోని భూ నిర్వాసితులు ఎవరికైనా కోర్టు నుంచి గానీ ప్రభుత్వం నుండి గానీ ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆదేశాలు వస్తే తమ గ్రామానికి చెందిన వారికీ మంజూరు చేపించి వారికి కేటాయించాలని కోరారు. పెద్దంపేట మంగళపల్లి మిగతా గ్రామాల వారికి తమ గ్రామంలో కేటాయించిన ఇంటి స్థలాలను తమ గ్రామ పంచాయతీలో నుండి వారిని తొలగించి బిట్టుపల్లి శివారులో గాని ప్రభుత్వం భూమిలో ఇంకెక్కడైన గానీ వారికి ఇవ్వాలని కోరారు. ఆయన వెంట రచ్చపల్లి మాజీ ఉప సర్పంచ్ గుర్రం సదానందం, సింగనవేన నాగరాజు ఉన్నారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందులో కృషి

- అక్టోబర్ 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్స్ ప్రారంభించాలి
- విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతుల కల్పన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అకాడమిక్ పరంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని మరియు మంచి ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల తనిఖీ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల లో చదివే ప్రాథమిక పిల్లలకు కనీసం చదవడం, రాయడం వచ్చేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 9వ తరగతి వరకు డిజిటల్ తరగతులు ద్వారా బోధన జరగాలని అన్నారు. 10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధన కోసం దసరా తర్వాత అక్టోబర్ 6 నుంచి సాయంత్రం స్టడీ అవర్స్ ప్రారంభించాలని, దీనికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం విద్యుత్తు, అంతర్గత/అప్రోచ్ రోడ్డు, టాయిలెట్స్ మొదల గు కనీస వసతుల ప్రస్తుత స్థితిగతుల పై ఎంపీడీవో, మండల విద్యాశాఖ అధికారి సంబంధిత మండల ఏఈతో కలిసి రిపోర్ట్ తయారుచేసి అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఎంఈఓ లు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

**సమన్వయంతో పనిచేసి అటవీ సంపద సంరక్షించాలి**

జిల్లాలోని రెవెన్యూ, పోలీసు, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ అటవీ సంపదను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు, డీసీపీ కరుణాకర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో అటవీ నరికివేత జరగడానికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడానికి వీలు లేదని, అటవి నరికివేతకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కొత్త అటవీ ఆక్రమణలు అనుమతించవద్దని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి శివయ్య ఆటవి యొక్క స్థితిగతులపై ప్రొజెక్టర్ ద్వారా అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఏసీపి లు కృష్ణ, రమేష్, అటవీ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆక్రమణకు గురవుతున్న చెరువును కాపాడాలని ఎమ్మెల్యేకు మత్స్యకారులు వినతి

**గంగాధర సెప్టెంబరు 20 (జనంసాక్షి):** మండలంలోని గర్శకుర్తి గ్రామంలోని ఊర చెరువును అక్రమంగా కబ్జాచేస్తూ నీటిని అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకొనీ చెరువును కాపాడాలని గ్రామానికి చెందిన మత్స్యకారులు శనివారం మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తా లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే చెరువు మొత్తం సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని గంగాధర తహశీ ల్దారును ఆదేశించారు. సమస్యల్ని పరిష్కరించి మత్స్యకారులకు అండగా ఉంటాననీ ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం గ్రామ అధ్యక్షుడు కోలకాని సంజీవ్ కుమార్. సభ్యులు కోలకాని ఆనంద్, కోలకాని భూమయ్య, కోలకాని కనకయ్య, మత్స్యకారులు పాల్గొన్నారు.

# కాలువను పునరుద్ధరించిన హైడ్రా

**వరద ముప్పు తొలగడంతో స్థానికుల హర్షం**

**కౌకూరుకుంట - నాగిరెడ్డి కుంటల మధ్య అనుసంధానం**




**హైదరాబాద్, సెప్టెంబరు 20 (జనంసాక్షి):** మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అల్వాల్ మండలంలోని కౌకూరు ప్రాంతంలో వరద ముప్పు తప్పడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కౌకూరు కుంట - నాగిరెడ్డి కుంటల మధ్య అనుసంధాన కాలువను హైడ్రా పునరుద్ధరించి ఈ సమస్యకు పరిష్కారం చూపింది. రెండు కుంటలను కలుపుతూ ఉండే కాలువకు అడ్డంగా ప్రహరీ నిర్మించారని ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు సంబంధిత అధికారులతో హైడ్రా క్షేత్ర స్థాయిలో విచారించింది. కాలువకు అడ్డంగా గోడను నిర్మించారని నిర్ధారించుకున్న వెంటనే హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. అంతేకాకుండా దాదాపు 25 మీటర్ల మేర కాలువను హైడ్రా పునరుద్ధరించింది. దీంతో కౌకూరుకుంట నీటితో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చే వరద సాఫీగా నాగిరెడ్డి కుంటకు చేరింది. రెండు కుంట మధ్యన ఉన్న ఫార్చ్యూన్ టవర్స్‌తో పాటు.. కౌకూరు గ్రామంలోని పలు నివాసాలకు వరద ముప్పు తప్పింది. ఇటీవల వర్షాలు కురిసినా నీరు నిలవలేదని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, హైడ్రాకు అనుకూలంగా నినాదాలు చేశారు. హైడ్రా లాంగ్ లివ్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించి మద్దతు తెలిపారు. రెండు కుంటలను కలుపుతూ సాగే వరద నీటి కాలువకు అడ్డంగా నిర్మించిన ప్రహరీని హైడ్రా తొలగించడంతో ఈ ముప్పు తప్పిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రతి మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** స్వస్థ్ నారి,సాశక్త్ పరివార్ అభియాన్ కింద రాజన్న సిరిసిల్ల జిల్లా లోని ప్రతి మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు కొనసాగనున్న స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా వేములవాడ అర్బన్ మండలంలోని చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం మహిళలకు వైద్య శిబిరం నిర్వహించారు. ఆ వైద్య పరీక్షలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహిళలకు వివిధ పరీక్షలు వైద్యులు, సిబ్బంది చేస్తుండగా ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పీహెచ్‌సీలు, అర్బన్ హెల్త్ సెంటర్, ఏరియా హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తీ దవఖానాల్లో కలిపి 82 ఆసుపత్రులలో వైద్య పరీక్షలు చేస్తారన్నారు. ప్రతి రోజూ 10 మంది ప్రత్యేక వైద్య నిపుణులతో ఆసుపత్రుల్లో అన్ని ఆరోగ్య పరీక్షలు చేస్తారని తెలిపారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత దయాబెటిస్, రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబము అనే కార్యక్రమం కింద ప్రత్యేక వైద్య నిపుణులచే కంటి పరీక్షలు, చెవి ముక్కు గొంతు, రక్తపోటు,దయాబెటిస్,దంత పరీక్షలు,నోటి క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్,గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు,టీబీ, సికిల్ సెల్ ఎనీమియా, మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి కొరకు వంట నూనెలను తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించడం, రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం గురించి మహిళలకు అవగాహన కల్పిస్తారన్నారు. మహిళలు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆయన వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా రజిత పాల్గొన్నారు.

### రాజన్న ఆలయానికి రావాలని శృంగేరి పీఠాధిపతిని కోరిన
# ప్రభుత్వ విప్, ఆలయ అధికారులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** శృంగేరి జగద్గురు శ్రీ భారతి తీర్థ మహాస్వామి, శృంగేరి పీఠాధిపతి శ్రీ విధుశేఖర భారతి స్వామివార్లను వేములవాడ రాజన్న ఆలయానికి రావలనీ కోరిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజన్న ఆలయ బృందం శృంగేరి వెళ్లి శనివారం వారిని ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాజన్న ఆలయ అభివృద్ధి జరుగుతున్న పనుల,ప్రగతి వివరాలను స్వామి వారికి వివరించి,స్వామి వారికి ఆహ్వాన పత్రిక అందజేసారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా ఉన్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్ర విస్తరణ అభివృద్ధిలో భాగంగా స్వామివారి విజయయాత్ర తెలంగాణ రాష్ట్ర పర్యటన ఉన్నందున స్వామివారులను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశామన్నారు. రాజన్న ఆలయానికి వచ్చే నెలలో తప్పకుండా వస్తానని వారి ఆశీస్సులను అందజేశారన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాజన్న ఆలయ అభివృద్ధి,విస్తరణపై పలుమార్లు శృంగేరి పీఠాధిపతి శ్రీ విధుశేఖర భారతి స్వామీ వారిని కలసి వారి సూచనలు సలహాల మేరకు ఇప్పటికే పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి విస్తరణ పనుల పురోగతిపై స్వామివారికి వివరించడం జరిగిందన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,రాజన్న ఆలయ బృందం శృంగేరి లోని శ్రీ శారద అమ్మవారిని దర్శించుకొని తుంగభద్ర నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆయన వెంట రాజన్న ఆలయ ఈవో రమాదేవి,ఆలయ అర్చకులు నమిలికొండ ఉమేష్ శర్మ, చంద్రగిరి శరత్, శృంగేరి తెలంగాణ రాష్ట్ర బాధ్యులు రాధాకృష్ణ శర్మ పాల్గొన్నారు.



## రూసో బీఎడ్ డీఎడ్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**బోయిన్ పల్లి సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** బోయినపల్లి మండలం వెంకట్రావు పల్లి రూసో బీఎడ్ డీఎడ్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మలను పేర్చి, ఆట పాటలతో ఆడి పాడి సందడి చేసి, అందరినీ అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ దేవేందర్, విద్యార్థులకు బతుకమ్మ పండుగ యొక్క విశిష్టతను వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్న విషయాన్ని గుర్తుచేశారు. విద్యార్థులు కూడా తమ మాటల్లో బతుకమ్మ గొప్పతనాన్ని వివరించి అందరినీ ఆకట్టుకున్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ పండుగలో ప్రతి రోజూ ప్రత్యేకమైన బతుకమ్మలు, ఎంగిలిపూల బతుకమ్మ, అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానబియ్యం బతుకమ్మ,అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయ బతుకమ్మ, చివరగా సద్దుల బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని వివరించారు. ఈ వేడుకలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలను పాఠశాలలో నిర్వహించడం పట్ల అందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంపత్, అధ్యాపకులు రాజ్ కుమార్, సురేష్, మోహన్, బాలయ్య, మౌనిక, సత్యం, ప్రసాద్, శ్రీనివాస్‌లు ఉన్నారు





# కాంగ్రెస్ ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శుద్ధ తీసుకుంటుంది

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** కామారెడ్డి పట్టణంలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఆర్కే గ్రూప్ ఆఫ్ కాలేజెస్ గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గ్రాడ్యుయేషన్ పూర్తయిన వారికి పట్టాలు అందించారు, వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించారు అనంతరం వివిధ గ్రూపులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు పారితోషికం అందించారు.

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్ద ఉంచుకొని పర్యవేక్షిస్తున్నారు. గత పది సంవత్సరాల్లో విద్యావ్యవస్థ భ్రష్టు పట్టిపోయింది స్కాలర్షిప్స్ లేవు ఫీజు రియంబర్స్మెంట్ లేదు బిఆర్ఎస్ హయాంలో 3500 కోట్లు ఫీజు రీయంబర్స్మెంట్ బకాయి పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం విడుతల వారీగా దాన్ని విడుదల చేస్తూ విద్యావ్యవస్థ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతుంది దేశంలోనే ఎక్కడలేని విధంగా తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాం నియోజకవర్గానికి ఒకటి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ విద్యాలయాలు నిర్మిస్తున్నాం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం కామారెడ్డి ఆర్కే కాలేజ్ విద్యార్థులు మన కామారెడ్డి పేరును ప్రపంచవ్యాప్తంగా తెలిసేలా చేయాలి ఐపీఎస్ ఐఏఎస్ లాంటి ఉద్యోగాలు సాధించి కామారెడ్డి పేరును నిలబెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజీ కేటాయించడం జరిగింది కామారెడ్డిని స్టడీ హబ్ గా ఏర్పాటుకు నా వంతు కృషి చేస్తానన్నారు.

## కామారెడ్డి సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సిసిఎస్ కేస్, క్యాచ్, సాల్వ్, క్యాప్షన్ పోస్టర్ ఆవిష్కరణ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** కేసుల చేదన, సొత్తు రికవరీల్లో జిల్లాకు అత్యుత్తమ స్థానం జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ శనివారం జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,కేస్, క్యాచ్, సాల్వ్ అనగా నేరస్తులను వెంబడించి, పట్టుకొని, పరిష్కరించడం అనే స్లోగన్‌తో కూడిన సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సిసిఎస్ క్యాప్షన్ పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ఈ సంవత్సరం ఆస్తి సంబంధిత దొంగతనాలలో 46% నేరాలను ఛేదించి 42% సొత్తు రికవరీ చేసి తిరిగి భాదితులకు అందచేయగలిగాము. ఇలా ఆస్తి సంబంధిత నేరాల ఛేదనలో ప్రతి కేసును వేగంగా పరిష్కారమార్గం చూపే విధంగా మన సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సిసిఎస్ వారు కేస్, క్యాచ్ సాల్వ్ విధానాన్ని అనగా నేరస్తులు ఏమూలన దాగిఉన్న వారిని వెంబడించి, పట్టుకొని, కేసులు పరిష్కరించే విధంగా సిసిఎస్ వారి భాధ్యతయుత విధులు ప్రతిబింబించేలా క్యాప్షన్ తో జిల్లా లోగోతో కూడిన వాటిని ఆవిష్కరించుకోవడం జరిగినది. దొంగతనాల నివారణకు ప్రతిరోజూ నాఖ భంధి, పెట్రో లింగ్, బీట్ డ్యూటీలు తీవ్రతరం చేసి పకడ్బంధి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కామారెడ్డి సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సిసిఎస్ ద్వారా ఈ సంవత్సరములో అంతరాష్ట్ర గ్యాంగ్ నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచి మొత్తం 10 గ్యాంగ్ లను ఇప్పటివరకు పట్టుకోవడం జరిగింది. వీటిలో మహారాష్ట్ర-4, మధ్యప్రదేశ్-3, ఢిల్లీ, రాజస్థాన్ మరియు ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన ఒక్కో గ్యాంగ్ ఉన్నది. ప్రజలకు దొంగలించిన సొత్తును తిరిగి బాధితులకు అందించడములో అత్యుత్తమ స్థానంలో నిలిచింది. బాధ్యతాయుతముగా, చాకచక్యముగా విధులు నిర్వహించి 46% నేరాలను ఛేదించి 42% సొత్తు రికవరీ చేసినందులకు సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, యస్.ఐ ఉస్మాన్ మరియు సిబ్బంది అంధరికి అభినందిస్తూ నగదు రివార్డులను అంధించడం జరిగినది. నేరాల నివారణలో ప్రజల వైపు నుండి సహకారం అవసరమని ఎలాంటి అనుమానాస్పద వ్యక్తుల కదలికలు ఉన్న, అసాంఘిక కార్యకలాపాలు జరుగుచున్న వెంటనే సంభందిత పోలీసులకు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయి అని తెలిపినారు. జిల్లా పోలీస్ వ్యవస్థ క్రమశిక్షణ మరియు నిబద్ధతతో ప్రజలకు సేవలు అంధించదములో ఎల్లప్పుడూ ముందుంటుంది అని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పి బి. చైతన్య రెడ్డి, యెల్లారెడ్డి డిఎస్పి ఎస్. శ్రీనివాస్ రావు, బాన్సువాడ డిఎస్పి విట్టల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి. శ్రీధర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు పోలీసు సిబ్బంది పాలీసులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ సందిప్ కుమార్ ఝూపై చర్యలు తీసుకోవాలి




**రుద్రంగి సెప్టెంబర్ 20 (జనం సాక్షి):** సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ రుద్రంగి మండల బీసీసెల్ అధ్యక్షుడు గండి నారాయణ ఆధ్వర్యంలో శనివారం రుద్రంగి పోలీస్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సెప్టెంబర్ 17 న నిర్వహించిన ప్రజా పాలనా దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ సమయంలో జిల్లా కలెక్టర్ సందిప్ కుమార్ ఝా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను అవమానించడన్నీ తీవ్రంగా ఖండించారు. ప్రోటో కాల్ పాటించకుండా అవమానించిన జిల్లా కలెక్టర్ ను సస్పెండ్ చేసి ఇక్కడి నుండి ట్రాన్స్ఫర్ చేయాలనీ స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జెండా ఆవిష్కరించి జాతీయ గీతం అలాపిస్తున్న సమయంలో జిల్లా కలెక్టర్ సైరాన్ వేసుకొని వచ్చి జాతీయ గీతాన్ని అలాగే ఆది శ్రీనివాస్ ను అవమానించారాని అన్నారు. ఆది శ్రీనివాస్ ఒక బీసీ బిడ్డ అయినందువల్లే జిల్లా కలెక్టర్ అవమానించారాని, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే హెూదాలో ఉన్న వ్యక్తి విషయంలో జిల్లా కలెక్టర్ గా తన బాధ్యతలు సక్రమంగా నిర్వహించక ప్రోటో కాల్ ఉల్లాగించడంపై కాంగ్రెస్ నాయకులు కలెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తు, జిల్లా కలెక్టర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలనీ రాష్ట్ర ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మినయ్య, నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, ఆలయ చైర్మన్ కొమిరె శంకర్, నాయకులు తర్రె మనోహర్, ఇప్ప మహేష్, దువ్వకా గంగాధర్, అట్టపెల్లి మల్లేశం, గండి అశోక్, రత్నం, కుమార్, నర్సయ్య, పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** కామారెడ్డి పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయము లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను దాదాపు 54 లక్షల రూపాయలు లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలోనీ పలు గ్రామాలలోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు. పేదలకు సహాయంగా అండగా. నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందించాం ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నాం రుణమాఫీ చేసి చూపించాం రైతు భరోసా అందిస్తున్నాం మహిళలకు ఉచిత బస్సు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు. భూభారతి ద్వారా రైతుల సమస్యలు శాశ్వతంగా తొలిగిపోతాయి అన్నారు.

# మాజీ కౌన్సిలర్ దారుణ హత్య

- భూ వివాదమే కారణమా?
- నంది కమాన్ సమీపంలో ఘటన
- పోలీసుల దర్యాప్తు ఆరంభం



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 20:** వేములవాడ అర్బన్ మండలం లోని నంది కమాన్ సమీపంలో శనివారం ఉదయం జరిగిన దారుణ హత్య స్థానికంగా కలకలం రేపింది. గుర్తు తెలియని దుండగులు మాజీ కౌన్సిలర్, రియల్ ఎస్టేట్ వ్యాపారి సిరిగిరి రమేష్‌ను కారులో గొంతు కోసి హత్య చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి వివరాలు వెల్లడించారు. సిరిసిల్లకు చెందిన రమేష్, కొన్ని సంవత్సరాల క్రితం నంది కమాన్ వద్ద భూమి కొనుగోలు చేసి వెంచర్‌గా ఏర్పాటు చేశారు. అదే వెంచర్‌లో ఆయనను దుండగులు మేడపై కత్తులతో పొడిచి దారుణంగా హత్య చేశారని ఆమె తెలిపారు. ఈ హత్యకు భూ వివాదాలే కారణమని ప్రాథమిక సమాచారం సూచిస్తున్నప్పటికీ, పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని ఆమె పేర్కొన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. హత్య చేసిన వ్యక్తి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయినట్లు సమాచారం.

# సీఎం రేవంత్‌ను కలిసిన గుర్తింపు సంఘ నేతలు



**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సీపీఐ ఫ్లోర్ లీడర్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరి కొరిమి రాజ్‌కుమార్ శనివారం కలిశారు. సింగరేణి కార్మికులకు వచ్చే లాభాలను 35శాతం ఇవ్వాల్సిందిగా కోరారు. సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి (గుర్తింపు సంఘం) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే, యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావుతో కలిసి శనివారం హైదరాబాద్ లో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి సింగరేణిలోని కార్మికుల సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, మడ్డి ఎల్లాగౌడ్ పేర్కొన్నారు. గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ గత వారం రోజులుగా సింగరేణి వ్యాప్తంగా ఏఐటియుసి నాయకత్వం గనుల మీద చేసిన విస్తృత ప్రచారం 19 వ తేదిన సంస్థ లోని అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద జరిగిన ఆందోళనలు ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో, సంస్థ వ్యాప్తంగా కార్మికుల్లో నెలకొన్న అసంతృప్తి దావానలంలా బయటపడడం వల్ల సమ్మె జరిగే అవకాశం ఉందని దీనివల్ల సంస్థ కు నష్టంతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్ర మైన అప్రతిష్ట కలిగే అవకాశం ఉందని, ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రభుత్వ పెద్దలకు సమాచారం ఇవ్వడం తో వెంటనే గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకి మీ యూనియన్ నాయకులతో కలిసి రండి, సింగరేణి పై చర్చిద్దామని చెప్పగానే గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ శుక్రవారం రాత్రి హైదరాబాద్ కు వెళ్లి ముఖ్యమంత్రిని కలవడం జరిగిందని వారు పేర్కొన్నారు. సింగరేణిలో 2024-2025 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలను ప్రకటించి వాస్తవ లాభాల్లో 35 శాతం వాటా ఇవ్వాలని, అదేవిధంగా స్వంత ఇంటి పథకం అమలు చేయాలన్నారు.

మెడికల్ బోర్డు ఏర్పాటుచేసి అనారోగ్యంతో బాధపడుతున్న అందరిని ఆన్ ఫిట్ చేసి వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, కార్మికుల మారుపేర్ల సమస్య విషయంలో అడ్వకేట్ జనరల్ తో న్యాయ సలహ త్వరగా వచ్చేట్లు ఆదేశాలివ్వాలని, ఇన్కమ్ టాక్స్ విషయంలో అలవెన్సుల పై రికవరీ చేసిన వాటిని కార్మికులకు రిఫండ్ చేయాలనీ, నూతన బొగ్గుగనులు వచ్చేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలిచ్చి, కోయగూడెం-3, సత్తు పల్లి -3, తాడిచర్ల -2 బ్లాకులను సింగరేణికే వచ్చేవిదంగా తగు నిర్ణయం తీసుకోవాలని తదితర సమస్యలను పరిష్కరించాలని మెమోరాండం ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇట్టి సమస్యలపై ముఖ్యమంత్రి స్పందిస్తూ యాజమాన్యానికి మీ ఉత్తరాలను పంపించి దసరా తరువాత సంబంధిత మంత్రులు , యాజమాన్యం మరియు యూనియన్ నాయకులను కూర్చండపెట్టి తగు నిర్ణయం తీసుకుంటాను అని చెప్పడం జరిగిందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా లాభాల్లో వాటా విషయంలో శనివారం సాయంత్రం యాజమాన్యం మీరు చర్చించుకొని సంబంధిత మంత్రి గారిని కలిసి తగు నిర్ణయం తీసుకోమని ఆదేశాలు ఇస్తానని ముఖ్యమంత్రి తెలియచేయడం జరిగిందని వారన్నారు. స్పందించిన ముఖ్యమంత్రికి ఏఐటియుసి యూనియన్ తరుపున కృతజ్ఞతలు తెలుపుచున్నామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్. ప్రకాష్, జూపాక రాంచందర్, జీగురు రవిందర్, మందల రాంచంద్రారెడ్డి, మాదన మహేష్, రంగు శ్రీను, గండి ప్రసాద్, సిర్ర మల్లికార్జున్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, చెప్యాల భాస్కర్, నాయిని శంకర్, బలుసు రవి, దాసరి శ్రీనివాస్, గొడిశల నరేశ్, కే.శ్రీనివాస రావు, డి.టి.రావు, క్రాంతి, గంగాధర్, అజీం పాషా, పెద్దెల్లి శంకర్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సాధించిన లాభాలను ప్రకటించాలి



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి సంస్థ సాధించిన లాభాలను ప్రకటించాలని.. కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటాలో 20శాతం చెల్లించాలని ఎస్‌సీసీడబ్ల్యుయూ-ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు కే.విశ్వనాథ్ డిమాండ్ చేశారు. ఓసీపీలలో బెల్ట్ జాయింటింగ్ చేస్తున్న కార్మికుల సమావేశంలో కె.విశ్వనాథ్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ 2024-2025 వార్షిక లాభాలు గడించి దాదాపు 4 నెలలు గడుస్తుందని యజమాన్యం లాభాలను ప్రకటించ టంలో అలసత్వాన్ని ఆలస్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడితీసుకొచ్చి లాభాలను వెంటనే ప్రకటించేటట్లు చేయాలన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కార్మిక లాభాలను ప్రకటించి కాంట్రాక్ట్ కార్మికులకు 20శాతం చెల్లించాలన్నారు. సింగరేణి కంపెనీ లాభాలను ప్రకటించక పోవడంపై కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారనీ, సింగరేణి లోని అన్ని కార్మిక సంఘాలు సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి లాభాలను ప్రకటించే విధంగా కృషిచేయాలని సింగరేణిలో పనిచేస్తున్న అన్ని కార్మిక సంఘాలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంపత్‌రావు, శంకర్, రమేష్, రాజన్న, మనోజ్, శ్రీకాంత్, గోలివాడ రాజు, మల్లేష్, సురేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుతో బాలుడు మృతి



**నిజంసాగర్ సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పాము కాటు వేయడంతో మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో బాలుడు మృతి చెందాడు. నిజంసాగర్ ఎస్ఐ శివ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా మాచారెడ్డి గ్రామానికి చెందిన గంగుల రాజమణి తన కొడుకు భాస్కర్(3) ను తీసుకొని తల్లిగారి ఇంటికి ఈ నెల 12 న మహమ్మద్ నగర్ కి వచ్చింది. రాత్రి నిద్రిస్తున్న సమయంలో భాస్కర్ ను పాముకాటు వేసింది హుటాహుటిన బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం నిజామాబాదు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. బాలుడు తండ్రి గంగుల నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు అయితే తెలిపారు.

## ఉద్యోగం రాలేదని మనస్థాపంతో బీటెక్ విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్య



**గంభీరావుపేట సెప్టెంబర్ 20(జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావుపేట మండలం రాజపేటకు చెందిన అల్లె ప్రియంక అనే యువతి ఉద్యోగం రావడం లేదని జీవితం పై విరక్తి చెంది ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.

శనివారం రాత్రి 8:30 సమయంలో పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం ప్రియాంక బీటెక్ పూర్తి చేసి ఉద్యోగ అవకాశం కోసం అన్వేషిస్తుంది. ఆమెకు ఉద్యోగం రాకపోవడంతో బతుకమ్మ పండు కోసం హైదరాబాదు నుండి స్వగ్రామం రాజపేటకు తిరిగివచ్చింది. శనివారం మధ్యాహ్నం సుమారు ఒంటిగంట ప్రాంతంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కొన ఊపిరితో ఉన్న ప్రియాంకను ఆమె తండ్రి చూసి దుబ్బాక ఆసుపత్రికి తీసుకువెళ్లాడు. వైద్యుల పరీక్షించి అప్పటికే ఆమె మృతి చెందిందని తెలిపారు. మృతురాలు తండ్రి అల్లే రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

# ఎస్టీపి పనులు నిలిపివేయాలని కలెక్టర్‌కు వినతి పత్రం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం కూడాలో మురుగునీటి శుద్ధి కేంద్ర నిర్మాణాన్ని పూర్తిగా నిలిపివేయాలని కేకే నగర్ ఫేస్ 2, విగ్నేశ్వర కాలనీ దత్తాత్రేయ కాలనీ, బృందావన్ నగర్ కాలనీ, గణేష్ నగర్ కాలనీ వాసులతో కలిసి బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్కు నారాయణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ తో మెజార్టీ గా 3000 మంది కాలనీవాసులను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా చర్యలు తీసుకోవద్దని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెఎంసి బిజెపి అధ్యక్షుడు కొండ మహేష్ యాదవ్, సీనియర్ బిజెపి నాయకులు మల్లారెడ్డి, లక్ష్మీబాయి, వివిధ కాలనీ కమిటీ అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.

# నేరస్తులకు శిక్షపడేలా కృషిచేయాలి

## కన్విక్షన్ శాతాన్ని పెంచాలి..సీపీ అంబర్ కిషోర్



**గోదావరిఖని, జనంసాక్షి :** నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సీపీ సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా మానవత్వంతో మెదలాలన్నారు. దోషులకు శిక్షపడటంలో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు.

బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. ఏదైనా నేరం చేసిన వారికీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలని సిపి పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ఐటి సెల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసి ఆర్‌బి ఎస్ఐ చంద్రకుమార్, సిసి హరీష్, పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో

# ముందస్తు బతుకమ్మ సంబురాలు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** స్థానిక మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇట్టి ఉత్సవాలను పారమిత పాఠశాలల డైరెక్టర్ ఇ. ప్రసూన ప్రసాదరావు ప్రారంభించారు. ఇట్టి ఉత్సవాలలో పారమిత విద్యార్థుల తల్లులు స్వయంగా వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి వివిధ రకాల పాటలతో నృత్యాలు చేస్తూ అమ్మవారిని కొలిచిన వైనం అందరిని ఆకట్టుకున్నది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టి పండుగ ఇది. ఈ సందర్భంగా పాఠశాలల డైరెక్టర్ ప్రసూన ప్రసాద రావు మాట్లాడుతూ... భగవంతునికి పుష్పాలతో పూజ చేయడం సహజం క్రాని మన తెలంగాణలో భగవంతుని పూజకు సమర్పించే పుష్పాలకు పూజ చేయడం గొప్పనైన ఆచారమని వివిధ రకాల పూలను ఒక దగ్గర చేర్చి అందులో గౌరమ్మను పసుపుతో ఉంచి పూజించే విధానం చాలా గొప్పది. ఇట్టి ఉత్సవాలలో పాల్గొన్న తల్లులకు బతుకమ్మ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.


ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ డా.ఇ. ప్రసాద రావు తెలంగాణా ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత పాఠశాలల అధినేత డా. ఇ. ప్రసాద రావు, పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, ప్రాచీ, వి.యు. ఎం.ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజి, ప్రశాంత్, కవితప్రసాద్, సమన్వయకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.




# పారడైజ్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

## ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ డా.టి.ఫాతిమా రెడ్డి

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** రేకుర్తిలోని స్థానిక పారడైజ్ పాఠశాలలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ డా. టి. ఫాతిమా రెడ్డి విచ్చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... పూలతో దేవుడిని పూజిస్తాం కానీ పూలనే దేవుడిగా కొలిచే పండుగ బతుకమ్మ పండుగ అని, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని పండుగ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి, ప్రిన్సిపాల్ టి.వసంత, వైస్ ప్రిన్సిపాల్ మధు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.







# మానాలలో వేల ఎకరాల అటవీ భూముల అన్యాక్రాంతంపై గ్రామస్తుల ఆందోళన

## ఫారెస్ట్ అధికారులను నిర్బంధించిన గ్రామస్తులు

**రుద్రంగి సెప్టెంబర్ 20 (జనం సాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని మానాల గ్రామస్తులు అటవీశాఖ అధికారులను, పోలీస్ సిబ్బందిని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్బంధించారు. నిర్బంధించిన అధికారులలో ఎఫ్.ఆర్వో మహమ్మద్ ఖలిలోద్దీన్, ఎస్సై శ్రీనివాస్, ఫారెస్ట్ మరియు పోలీస్ సిబ్బందిని బంధించారు. వివరాల్లోకి వెళ్తే గతంలో అటవీశాఖ అధికారులు నాటిన నీలగిరి చెట్లను శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేయడంతో గ్రామస్తులంతా గ్రామపంచాయతీ వద్ద ఆందోళనకు దిగడంతో విచారణ నిమిత్తం అక్కడికి చేరుకున్న పోలీసు మరియు అటవీశాఖ సిబ్బందిని గ్రామస్తులు అడ్డుకొని గ్రామపంచాయతీ కార్యాలయం లో నిర్బంధించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. అటవీ ప్రాంతమైన ఉమ్మడి మానాల గ్రామ చుట్టుపక్కల అడవులను కొందరు స్వలాభం కోసం నరికి వేస్తున్న అటు అటవీశాఖ అధికారులు ఇటు పోలీసులు చోద్యం చూస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దాంతో మానాల శివారులో గల వేల ఎకరాల భూములు అన్యాక్రాంతమై ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళన ఉధృతం కావడంతో స్థానిక సీఐ మానాల గ్రామానికి చేరుకొని గ్రామస్తుల ప్రధాన డిమాండ్ లను తెలుసుకొని గ్రామస్తులను సంధాయించారు. అనంతరం వారు అన్యాక్రాంతమైన అటవీ భూములను పరిశీలించి, జిల్లా అటవీ శాఖ అధికారి తో మాట్లాడి వాస్తవ పరిస్థితిని వివరించారు. గ్రామస్తుల చేస్తున్న ప్రధాన డిమాండ్లలో చెట్లను నరికిన వారిపై కేసు నమోదు చేసి వెంటనే నాన్ బేలేబుల్ కింద జైలుకు పంపాలని, అటవీ భూమిలో అక్రమంగా వినియోగిస్తున్న విద్యుత్ ను తొలగించాలని, కబ్జాకు గురైన అటవీ భూములను వెంటనే తిరిగి ప్లాంటేషన్ చేసి అటవీ భూములను రక్షించాలని వారి డిమాండ్లపై చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు ఫోన్‌లో జిల్లా అటవీ శాఖ అధికారి తో మాట్లాడడంతో వారు వెంటనే స్పందించి సంబంధిత బీట్ ఆఫీసర్ ను వెంటనే సస్పెండ్ చేస్తున్నామని, అన్యాక్రాంతం గురైన అటవీ భూమిని పరిరక్షించి గ్రామస్తులకు తగు న్యాయం చేస్తామన్నారు. దాంతో గ్రామస్తులు ఆందోళనను విరమించారు.

# జీవనశైలి వల్లే వ్యాధుల విలయతాండవం

- వైద్య వ్యవస్థలో మార్పులు రావాలి
- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఒకప్పుడు అంటువ్యాధుల సమస్య ఎక్కువగా ఉండేదని, ఇప్పుడు జీవనశైలి వ్యాధుల సమస్య ఎక్కువైందని, ఇందుకు అనుగుణంగా వైద్య వ్యవస్థలో కూడా మార్పులు రావాల్సిన అవసరం ఉందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్రంలో కొత్త డయాలసిస్ సెంటర్ల ఏర్పాటుపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో శనివారం ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీస్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ ఫణీంద్ర రెడ్డి, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో కిడ్నీ జబ్బులు, డయాలసిస్ పేషెంట్ల సంఖ్య పెరుగుతున్న తీరును అధికారులు మంత్రికి వివరించారు. 2009లో డయాలసిస్ సేవలు ప్రారంభించినప్పుడు 1230 మంది డయాలసిస్ పేషెంట్లు, ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 12 వేలు దాటిందని తెలిపారు. ఈ సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఈ అంశంపై మంత్రి మాట్లాడుతూ.. కిడ్నీ, కేన్సర్ జబ్బులు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో, రాష్ట్రంలో ఒకప్పుడు అంటువ్యాధుల సమస్య ఉండేదని, ఆ వ్యాధుల నియంత్రణకు అనుగుణంగానే మన వైద్య రంగం తయారు చేయబడిందన్నారు. కానీ, ఇప్పుడు పరిస్థితి తారుమారైందని, అంటువ్యాధులు తగ్గిపోయి, నాన్ కమ్యునికేబుల్ డిసీజ్‌లు పెరిగిపోయాయన్నారు. ఆహారపు అలవాట్లు, ఒత్తిడితో కూడిన సెడెంటరీ లైఫ్ స్టైల్ వంటి అనేక కారణాల వల్ల కుగ్రామంలో కూడా బీపీ, షుగర్, కిడ్నీ, గుండె జబ్బులు, కేన్సర్లు పెరుగుతున్నాయన్నారు. ఇప్పుడు మారిన పరిస్థితులకు అనుగుణంగా వైద్య వ్యవస్థ మారాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై స్టడీ చేయాలని, ఇతర దేశాల్లో అవలంభిస్తున్న పద్ధతులను పరిశీలించాలని అధికారులకు సూచించారు. నాన్ కమ్యునికెబుల్ డిసీజ్‌ల నివారణ, నియంత్రణ, చికిత్స అంశాలపై ఎక్కువగా ఫోకస్ చేయాలన్నారు. నాన్ కమ్యునికెబుల్ డిసీజ్‌లు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ఆరోగ్యకరమైన జీవన విధానంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. బీపీ, షుగర్లు వస్తే పోయేవి కాదు అని, కిడ్నీ జబ్బులు, కేన్సర్ల చికిత్స ఒక్కరోజుతోనేది ఒక నెలతోనే పూర్తవ్వదన్నారు. ఆయా జబ్బుల బారిన పడిన ప్రజలకు చికిత్స అందించేందుకు అనుగుణంగా మన హాస్పిటల్స్ తయారు కావాలన్నారు. అందులో భాగంగానే ఎన్‌సీడీ క్లినిక్‌లు, కేన్సర్ డే కేర్ సెంటర్లు పెట్టుకున్నామని గుర్తు చేశారు. డయాలసిస్ పేషెంట్లు మానసికంగా, శారీరకంగా ఎంతో ఇబ్బంది పడుతుంటారని, వారికి పెన్షన్ అందించి కొంత వరకూ ఆర్థికంగా బాసటగా నిలుస్తున్నామన్నారు. కానీ, అది మాత్రమే సరిపోదన్నారు. ప్రతి గ్రామం, ప్రతి పట్టణానికి సమీపంలోనే అవసరమైన అన్నిరకాల వైద్య సేవలు ఉచితంగా డయాలసిస్ పేషెంట్లకు అందాలన్నారు. డయాలసిస్ కోసం పదుల కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి, గంటల తరబడి ఎదురు చూడాల్సిన దుస్థితి ఉండకూడదన్నారు. పేషెంట్లతో పాటు ప్రయాణించి, పేషెంట్ల కుటుంబ సభ్యులు ఇబ్బంది పడే పరిస్థితి ఉండొద్దన్నారు. పేషెంట్ ఒక్కరే వెళ్లి గంటల వ్యవధిలోనే తిరిగి ఇంటికి చేరుకునేలా, ప్రతి 20 లేదా 25 కిలోమీటర్లకు ఓ డయాలసిస్ సెంటర్ ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని హెల్త్ సెక్రటరీని మంత్రి ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో డిస్టెన్స్‌తో పాటు, పేషెంట్ల సంఖ్య, జనాభాను కూడా పరిగణలోకి తీసుకుని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే, ఇప్పటికే ఉన్న సెంటర్లలో అవసరమైనచోట మిషన్ల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్తగా 16 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. వీటితో కలిపి ప్రస్తుతం102 డయాలసిస్ సెంటర్లు ఉన్నాయని, ఈ సెంటర్లలో సుమారు 7550 మంది పేషెంట్లు డయాలసిస్ చేయించుకుంటున్నారని, ఆరోగ్యశ్రీ కింద ప్రైవేట్ హాస్పిటళ్లలో సుమారు మరో 5060 మందికి ఉచితంగా డయాలసిస్ సేవలు అందిస్తున్నామని అధికారులు మంత్రికి తెలిపారు.



# అమెరికా వీసాలతో టెక్ కంపెనీలపై భారం

- నాస్కామ్ సర్వీసెస్ కంపెనీ ఆందోళన

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** హెచ్‌-1బీ వీసా రుసుంను లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా తీసుకున్న నిర్ణయం భారత టెక్ కంపెనీలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ ఆందోళన వ్యక్తంచేసింది. ఈ పరిణామాలతో ఆఫ్‌షోర్ ప్రాజెక్టులకు అంతరాయం కలిగిస్తుందని తెలిపింది. అంతేకాకుండా 24గంటల్లోనే దీనిని అమలు చేస్తున్నట్లు- చెప్పడం కూడా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపార సంస్థలు, నిపుణుల్లో మరింత అనిశ్చితికి కారణమైందని ఆందోళన వ్యక్తం చేసింది. హెచ్‌-1బీ వీసా రుసుము ఆదేశాలకు సంబంధించిన వివరాలను విశ్లేషిస్తున్నాం. ఇటువంటి ధోరణి అమెరికా ఆవిష్కరణల వ్యవస్థతోపాటు- ఉద్యోగాలపైనా తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఈ వీసాలపై అంతర్జాతీయ, భారత కంపెనీల కోసం అమెరికాలో పనిచేస్తున్న భారతీయులపైనా ప్రభావం చూపుతుందని నాస్కామ్ వెల్లడించింది. అయితే, తాజా ప్రకటన నేపథ్యంలో మార్పులకు సంబంధించి క్లైంట్లతో ఆయా కంపెనీలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపింది. మరోవైపు హెచ్‌-1బీ వీసా రుసుము సాధారణంగా 2వేల నుంచి 5వేల డాలర్లుగా ఉంటుంది. ప్రస్తుతం దీన్ని లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా నిర్ణయం తీసుకుంది. ఈ వీసా కార్యక్రమం కింద భారత్‌కు చెందిన అనేక కంపెనీలు ప్రయోజనం పొందుతున్నాయి. వేలాది మంది నిపుణులను అమెరికాకు పంపిస్తున్నాయి.

# ఉద్యోగాల ఆశతో ఇరాన్ తీసుకెళ్లి కిడ్నాప్

- డబ్బుల కోసం బెదిరించి..లూటీ
- ఇలాంటి వారి ట్రాప్‌లో పడొద్దన్న విదేశాంగశాఖ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశపెట్టి.. భారతీయ పౌరులను ఇరాన్ తీసుకెళ్లి కిడ్నాప్ చేసిన ఘటనలు ఇటీవల వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా వీటిపై భారత విదేశాంగశాఖ స్పందించింది. అలాంటి ట్రాప్‌లలో పడొద్దని హెచ్చరికలు జారీ చేసింది. 'భారతీయ పౌరులకు ఉద్యోగం ఇప్పిస్తామని, ఇరాన్ వెళ్లమని.. ప్రలోభాలకు గురిచేసిన కేసులు ఇటీవల కొన్ని వెలుగు చూశాయి. ఇరాన్‌కు చేరుకున్నాక వారిని క్రిమినల్ ముఠాలు కిడ్నాప్ చేశాయి. వారిని విడుదల చేయాలంటే డబ్బులు ఇవ్వాలని బాధిత కుటుంబాలను డిమాండ్ చేస్తున్నాయి. ఇలాంటి ఉద్యోగ ఆఫర్ల విషయంలో కచ్చితమైన అప్రమత్తత పాటించాలని భారతీయులను కోరుతున్నాం. పర్యాటక ప్రయోజనాల కోసం మాత్రమే ఇరాన్ ప్రభుత్వం భారతీయులకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తోందనే విషయాన్ని గమనించాలి. ఉపాధి లేదా ఇతర ప్రయోజనాల కోసం ఇరాన్ వెళ్లాలని సూచించే ఏజెంట్‌లు క్రిమినల్ ముఠాలతో కుమ్మక్కై ఉండవచ్చు. కాబట్టి వారి ట్రాప్‌లో పడకుండా.. అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాం' అని విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ హెచ్చరించారు. ఆస్ట్రేలియాలో ఉద్యోగం వస్తుందనే ఆశతో వెళ్లిన కేరళకు చెందిన ఓ వ్యక్తిని ఇరాన్‌లో ఓ ముఠా కిడ్నాప్ చేసిన సంగతి తెలిసిందే. హరియాణాలో ఇమిగ్రేషన్ సేవలు అందిస్తున్నట్లు- అమన్ అనే వ్యక్తి కేరళకు చెందిన హిమాన్షు మాథుర్‌కు పరిచయమయ్యాడు. ఆస్ట్రేలియాలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి.. కొంత డబ్బు తీసుకొని ఇరాన్ తీసుకెళ్లాడు. అక్కడ ఓ గ్యాంగ్ వీరిని కిడ్నాప్ చేసింది. అమన్ కూడా ఆ గ్యాంగ్‌లో భాగమేనని పోలీసులు తెలిపారు. ఆ తర్వాత మాథుర్ కుటుంబానికి కిడ్నాపర్‌లు ఫోన్ చేసి రూ.కోటి డిమాండ్ చేయగా.. చివరకు రూ.20 లక్షలు తీసుకొని విడుదల చేశారు. అంతకుముందు కూడా ముగ్గురు భారతీయ యువకులు టెహ్రాన్‌లో ఇలానే కిడ్నాప్‌కు గురయ్యారు. ఉద్యోగం కోసం ఏజెంట్ల సాయంతో దిల్లీ మీదుగా ఆస్ట్రేలియాకు బయలుదేరిన యువకులను ఇరాన్‌లో ఓ ముఠా వారిని కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేసింది. ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి పోలీసుల సాయంతో బందీలుగా ఉన్న యువకులను విడిపించారు.

# యూరోపియన్ విమానాశ్రయాలపై సైబర్‌దాడి

- పలు విమానాలు రద్దు.. మరికొన్ని ఆలస్యం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** లండన్‌లోని హీత్రో, బెల్జియంలోని బ్రసెల్స్, జర్మనీలోని బెర్లిన్ సహా పలు యూరోపియన్ విమానాశ్రయాలు సైబర్‌దాడికి గురయ్యాయి. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలిగింది. సైబర్ నేరగాళ్లు సర్వీస్ ప్రొవైడర్లను లక్ష్యంగా చేసుకోవడంతో చెక్‌ఇన్, బోర్డింగ్ వ్యవస్థలు వంటి సేవలు నిలిచిపోయినట్లు విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. విమానాశ్రయ సేవల్లో అంతరాయం నెలకొనడంతో అనేక విమానాలు ఆలస్యం కాగా.. పలు విమానాలు రద్దయినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. దీంతో వివిధ దేశాలకు వెళ్లాల్సిన వేలాదిమంది ప్రయాణికులపై ప్రభావం పడింది. విమానాల స్థితిని తెలుసుకోవడానికి సంబంధిత వెబ్‌సైట్లను పరిశీలిస్తూ ఉండాలని విమానాశ్రయ అధికారులు ప్రయాణికులకు సూచించారు. సైబర్ దాడి కారణంగా బ్రసెల్స్ విమానాశ్రయంలోని ఆటోమేటెడ్ చెక్‌ఇన్, బోర్డింగ్ సేవలు పనిచేయడం లేదని అక్కడి అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం సిస్టమ్‌ను సరిచేసేందుకు తమ సాంకేతిక బృందం శ్రమిస్తోందని..త్వరలో సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పటికే విమానాశ్రయానికి చేరుకున్న ప్రయాణికుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు- చేసినట్లు తెలిపారు. యూరప్‌లోని దాదాపు అన్ని ప్రఖ్యాత విమానాశ్రయాలు సైబర్ దాడికి గురైనట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. సిస్టమ్ ప్రొవైడర్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య వల్ల విమానాలు ఆలస్యమవ్వడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నట్లు- తెలిపాయి.

# షెల్ కంపెనీల ద్వారా విదేశాలకు సొమ్ము

- మద్యం ముడుపుల కుంభకోణం కేసులో చెన్నై,హైదరాబాద్‌లో ముగిసిన సిట్ సోదాలు


**అమరావతి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :** మద్యం ముడుపుల కుంభకోణంలో చెన్నై, హైదరాబాద్‌లో సిట్ అధికారుల సోదాలు ముగిశాయి. చెన్నైలో మూడు కంపెనీల్లో శనివారం మధ్యాహ్నం వరకూ సోదాలు జరిగాయి. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సోదరుడు వైఎస్ అనిల్ రెడ్డికి చెందిన మొత్తం 8 కంపెనీలు, ఆయన నివాసాలు రెండిం టిపై సిట్ దాడులు చేసింది. ఇందులో భాగంగా కీలక డేటాను సిట్ బృందం స్వాధీనం చేసుకుంది. చెన్నైలో ఆయా కంపెనీలకు చెందిన బ్యాంక్ లావాదేవీలు చూసే అకౌంటెంట్లు-, ఆడిటర్లను విచారణకు రావాల్సిందిగా నోటీసులు ఇవ్వాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నంలో సునీల్ రెడ్డి కంపెనీలపై నిర్వహించిన సోదాల్లో వైఎస్ అనిల్ రెడ్డి కంపెనీలకు నగదు బదిలీ అయినట్లు- అధికారులు గుర్తించారు. ఈ సమాచారం ఆధారంగానే సిట్ బృందాలు చెన్నై, హైదరాబాద్‌లో అనిల్ రెడ్డి నివాసాలు, కంపెనీలపై సోదాలు చేపట్టింది. చెన్నైలోని ఆల్వార్ పేట, విజిపి లేఅవుట్‌లోని అనిల్ రెడ్డి నివాసాలపైనా దాడులు నిర్వహించాయి సిట్ బృందాలు. మద్యం ముడుపులను బ్లాక్‌ను వైట్‌గా మార్చుకునేందుకు ఈ కంపెనీల ద్వారా విదేశాల్లోని షెల్ కంపెనీలకు పంపారని సిట్ భావిస్తోంది. 2019 నుంచి 2024 వరకు ఈ కంపెనీల్లోకి వచ్చిన పెట్టు-బడులు, అనిల్ రెడ్డి కొనుగోలు చేసిన ఆస్తులు, నిధులు ఎక్కడ నుంచి వచ్చాయనే అంశాలపై ఆరా తీశారు. చెన్నై, హైదరాబాద్‌లో ఉన్న ఏడు బృందాలు ఈరోజు రాత్రికి విజయవాడ చేరుకునే అవకాశం ఉంది. ఆది, సోమవారాల్లో డేటాను విశ్లేషించి తదనంతర దర్యాప్తును చేపట్టాలని సిట్ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. సన్నిహితులు, సమీప బంధువులను సిట్ సరౌండ్ చేయడంతో వైసీపీ, తాడేపల్లి ప్యాలెస్‌లో ఉక్కపోత నెలకొంది.

# అమెరికా పోలీస్ కాల్పుల్లో తెలంగాణ వాసి మృతి

**కాలిఫోర్నియా, సెప్టెంబర్20 (జనంసాక్షి) :** తెలంగాణకు మహ్మద్ నిజాముద్దీన్ (29) అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన పోలీసులు కాల్పుల్లో మృతి చెందాడు. సెప్టెంబర్ 3న తన రూమ్‌మేట్‌తో జరిగిన గొడవ తర్వాత శాంటాక్లారా పోలీసులు అతడిని కాల్చి చంపారు. ఆ కాల్పుల ఘటనకు ముందు నిజాముద్దీన్ సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాను జాతి విద్వేషం, వివక్షకు గురైనట్టు నిజాముద్దీన్ ఆరోపించాడు.


# అమెరికన్లనే నియంచుకోండి

- ఐటి కంపెనీలకు హోవర్డ్ సూచన
- మండిపడుతున్న నెటిజన్లు



**వాషింగ్టన్ (జనంసాక్షి) :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్‌-1 బి వీసాల నియమాలను మార్చారు. ఈ సందర్భంగా యూఎస్ కామర్స్ సెక్రెటరీ హోవర్డ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఐటీ కంపెనీలు అమెరిక్లనే నియమించుకోవాలని సూచించారు. పనికి రాని వ్యక్తులను అమెరికాలోకి రావడాన్ని ఆపేయాల్సిందే అని పేర్కొన్నారు. కేవలం అత్యుత్తమ విలువైన వ్యక్తులు మాత్రమే యూఎస్ లో అడుగు పెట్టాలని తెలిపారు. హెచ్1-బి వీసాలతో అమెరికా వెళ్లేది ఎక్కువగా భారతీయులేనని, హోవర్డ్ వ్యాఖ్యలు తమ దేశాన్ని అవమానించే విధంగా ఉన్నాయని సోషల్ మీడియాలో నెటిజన్స్ తీవ్రంగా మండిపడుతున్నారు. అయితే, అమెరికా వీసా నిబంధనల్లో డొనాల్ట్ ట్రంప్ మళ్లీ మార్పులు చేశాడు. వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశాడు. వీసా లాటరీ సిస్టమ్‌ను అమెరికా తొలగించడంతో.. భారత్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ చర్య అమెరికాలోని వర్క్ వీసాలపై భారతీయ కార్మికులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది.

# బోనస్ కోసం ఎదురుచూపులు



- ధాన్యం అమ్మి 5 నెలలు దాటినా రాని బోనస్‌లు
- బోనస్ ప్రకటనతో సన్న ధాన్యం సాగు చేసిన రైతులు

**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 20(జనంసాక్షి) :** ములుగు జిల్లా లో యాసంగిలో సన్న ధాన్యాన్ని సాగు చేసిన రైతులు సర్కార్ నుంచి రావాల్సిన బోనస్ కోసం ఎదురుచూస్తున్నారు. ఏప్రిల్ నెలాఖరు నుంచే యాసంగి ధాన్యం కొనుగోలు ప్రారంభం కాగా జూన్ పూర్తి అయ్యే సరికి కొనుగోళ్ళు పూర్తి అయ్యాయి. ప్రభుత్వం క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తుండటంతో రైతులు ఈసారి పెద్దయెత్తున సన్నాలు సాగు చేశారు. ఈ నేపథ్యంలో ములుగు జిల్లాలో అత్యధికంగా రబీ సీజన్లో 33,776 టన్నులు సన్న ధాన్యాన్ని సేకరించారు.కానీ ఇప్పటివరకు ప్రభుత్వం బోనస్ ఇవ్వకపోవడంతో రైతుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ములుగు జిల్లాలోని ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, వెంకటాపురం, కన్నాయిగూడెం, మల్లంపల్లి మండలాల్లో కలుపుకొని రబీ సీజన్లో 33,776 టన్నులు సన్న ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. సన్న వడ్ల బోనస్ డబ్బుల కోసం రైతులు ఎదురు చూడాల్సి వస్తున్నది. ములుగు జిల్లాలోని 11,379 మంది రైతులకు రూ.30 కోట్ల బోనస్ డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది.ధాన్యం కొనుగోళ్లు పూర్తయినా బోనస్ డబ్బులను రైతులకు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది.సన్న వడ్లకు కొనుగోలు చేసిన తర్వాత వడ్ల నగదుతో పాటు రూ. 500 బోనస్ అందిస్తామని ప్రభుత్వం ప్రకటించిన అది యాసంగి సీజన్లో అమలుకు నోచుకోవడం లేదు. ఇప్పటివరకు రైతులకు పడని బోనస్, బోనస్ డబ్బుల కోసం ఎదురుచూస్తున్న రైతులు ఈ దసరా పండుగకైనా వస్తాయని రైతులు ఎదురుచూస్తున్నారు.

## తక్షణమే బోనస్ చెల్లించాలి : రైతులు

బోనస్ డబ్బులను తక్షణమే చెల్లించే చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని రైతులు పేర్కొంటున్నారు. బోనస్ డబ్బులుపై అధికారుల చుట్టూ తిరిగిన వారు తమకు బోనస్ డబ్బులపై ఎలాంటి సమాచారం లేదని రైతులను తిప్పి పంపుతున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఏఐటీయూసీ నాయకులు

- ఆరు ప్రధాన అంశాలపై ముఖ్యమంత్రికి మెమోరాండం



**భూపాలపల్లి, సెప్టెంబర్ 20 (జనం సాక్షి):** సింగరేణి వ్యాప్తంగా నెలకొన్న అపరిష్కృత సమస్యలపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు ఆరు ప్రధాన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి శనివారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెమోరండాన్ని అందజేశారు. గత వారం రోజులుగా ఏఐటీయూసీ చేస్తున్న నిరసనల అసంతృప్తి దావానలంలో బయటపడింది. మరోసారి దీర్ఘకాలం పాటు సమ్మె జరిగే అవకాశం ఉందని దానివల్ల సంస్థ నష్టపోవడమే కాక ప్రభుత్వానికి తీవ్రమైన అప్రతిష్ట కలిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు సమాచారం అందటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూనంనేని సాంబశివరావు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఎఐటియుసి)అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య కొరిమి రాజ్ కుమార్ లను హైదరాబాద్ పిలిచారు. ఈ క్రమంలో గత ట్రక్చర్ మీటింగ్ లో జరిగిన పరిష్కారం గాని పలు అంశాలను రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.నూతన బొగ్గుగనులు వచ్చేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలిచ్చి, కోయగూడెం -3,సత్తుపల్లి -3,తాడిచర్ల -2 బ్లాకులను సింగరేణికే వచ్చేవిదంగా తగు చొరవ తీసుకోవాలని, పై అంశాలు పరిష్కరించాలని వారు కోరారు. పై సమస్యలపై యాజమాన్యానికి ఉత్తర్వులు పంపించి దసరా తరువాత సంబంధిత మంత్రులు , యాజమాన్యం గుర్తింపు సంఘాన్ని కూర్చండపెట్టి తగు నిర్ణయం తీసుకుంటానని చెప్పడం జరిగింది.లాభాల వాటా విష యంలో యాజమాన్యం మీరు చర్చించుకొని సంబంధిత మంత్రిని కలిసి తగు నిర్ణయం తీసుకోమని ఆదేశాలు ఇస్తానని తెలియచేయడం జరిగిందన్నారు. సింగరేణి సమస్యలపై స్పందించిన ముఖ్యమంత్రి రికి యూనియన్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# కాళేశ్వరం కేసీఆర్‌కు ఏటీఎం అన్నారు

- అలా అన్నవారే విచారణ చేటపట్టం లేదు
- సిబిఐకి అప్పగించినా పట్టింపు లేని కేంద్రం
- మరోమారు విమర్శలు గుప్పించిన మధుయాష్కీ

**హైదరాబాద్, సెప్టెంబర్20 (జనంసాక్షి) :** కాళేశ్వరంపై కాంగ్రెస్ సీనియర్ నేత మధు యాష్కీ మరోమారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కుటుంబానికి 'ఏటీఎం'గా ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అభివర్ణించారని గుర్తుచేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించినా ఇప్పటికీ విచారణ ప్రారంభం కాలేదని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు ఉన్న చోట సీబీఐ, ఈడీలు వచ్చేవి. కానీ ఇక్కడ కేసీఆర్‌పై అసెంబ్లీలో విచారణకు ఆదేశించినా కేంద్రం ఎందుకు ముందుకు రావడం లేదని మధు యాష్కీ ప్రశ్నించారు. దీంతో బీజేపీ-బీఆర్ఎస్ మైత్రి బయటపడిందని ఆయన వ్యాఖ్యానించారు. తొమ్మిదేళ్ల తర్వాత కవితకు కాళేశ్వరం గుర్తుకు వచ్చిందని, జైలుకు పోయి వచ్చిన ఆమె నీతులు చెప్పడం, అవినీతిపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పదేళ్లు బడుగులను దోచిన కవిత... ఇప్పుడు బీసీల గురించి మాట్లాడటం ఏంటి?' అని యాష్కీ ప్రశ్నించారు. కవిత వ్యవహారం చూస్తుంటే కేసీఆర్ రచించిన నాటకం నుండి బయటకు వస్తున్నట్టు- ఉందని, కేసీఆర్ రచించిన 'కవిత'లో కవిత ఓ భాగమని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓపెన్‌గానే ఉంటారని, తప్పితే వెనకాల ఉండి చేయడం ఆయనకు అలవాటు- లేదని చెప్పారు. కవిత వెనకాల సీఎం ఉన్నాడనేది చవకబారు ప్రచారమేనని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్‌కు అనుకూలంగానే ఉంటాయని యాష్కీ ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతే ఏం చెప్పాలి అనే దానికోసం కేసీఆర్ కుటుంబం డ్రామా చేస్తుందా అని ప్రశ్నించారు. కవితపై నేరుగా ఆరోపణలు చేస్తూ, హిమాయత్‌నగర్‌లో ఉన్న విమలక్క ఆఫీస్‌ను ఖాళీ చేయించిందని, ఎక్కడా రెంట్ ఇవ్వకుండా చేసిందని ఆరోపించారు. కవితకు పోటీ-గా బతుకమ్మ పెట్టిందని కక్ష సాధించిందని,

అలాంటి కవిత ఇప్పుడు బలహీన వర్గాల గురించి మాట్లాడుతుందని విమర్శించారు. ఎంపీగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో డబ్బులు దండుకున్నదని, 10 మందికి శిక్షణ ఇచ్చి 100 మంది డబ్బులు దోచుకుందని యాష్కీ ఆరోపించారు. రైతుల కుటు-ంబాలను ఆదుకుంటాం అని డబ్బులు వసూలు చేసి వెనకేసుకుందని, హీరో నాగార్జున లాంటి వాళ్ల నుండి కూడా డబ్బులు వసూలు చేసి రైతులకు ఇస్తా అన్నదని చెప్పారు. భవిష్యత్ రాజకీయాలపై మాట్లాడుతూ... ఎన్‌డీఏ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాదని యాష్కీ అంచనా వేశారు. కాంగ్రెస్‌ను అడ్డుకోవడం కోసం కేసీఆర్‌ను రక్షించే కుట్రను బీజేపీ చేస్తుందని, అందుకే సీబీఐ విచారణను ఆలస్యం చేస్తుందని ఆరోపించారు. విచారణ చేసి కూడా కేసీఆర్ నిర్దోషి అని చెప్పే ప్రయత్నం కూడా జరగొచ్చని ఆయన హెచ్చరించారు. కేటీ-ఆర్‌పై కూడా విమర్శలు గుప్పించిన యాష్కీ.. కేటీఆర్... సీఎం రమేష్‌ను కలవలేదని చెప్పలేదు. చర్చ చేయలేదని కూడా చెప్పడం లేదని అన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370